తెలంగాణ రాష్ట్ర విద్యామండలి

ఇంటర్మీడియట్

**ద్వితీయ సంవత్సరం**

# చరిత్ర



## ప్రాథమిక అభ్యసన దీపిక

(Basic Learning Material)

విద్యా సంవత్సరం: 2021-2022

తెలంగాణ రాష్ట్ర విద్యామండలి

ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం

# చరిత్ర

## ద్వితీయ సంవత్సరం

(తెలుగు మీడియం)

## ప్రాథమిక అభ్యసన దీపిక
## (BASIC LEARNING MATERIAL)

విద్యా సంవత్సరం

**2021-2022**

## Coordinating Committee

**Sri Syed Omer Jaleel, IAS**
Commissioner, Intermediate Education &
Secretary, Telangana State Board of Intermediate Education
Hyderabad

**Dr. Md. Abdul Khaliq**
Controller of Examinations
Telangana State Board of Intermediate Education

## Educational Research and Training Wing

**Ramana Rao Vudithyala**
Reader

**Mahendar Kumar Taduri**
Assistant Professor

**Vasundhara Devi Kanjarla**
Assistant Professor

## Learning Material Contributors

**Gudipati Lakshmaiah**
M.A., M.Phil., B.Ed., (Ph.D)
JL in History, Govt. Jr. College,
Neruducherla, Suryapet Dist.

**B. Vijaya Nirmala**
M.A., (M.Phil.)
JL in History, Govt. Jr. College,
Hanumakonda, Hanumakonda Dist.

**Maddemadugu Saidulu**
M.A., B.Ed., SLET (Ph.D)
JL in History, Govt. Jr. College,
Suryapet, Suryapet Dist.

**P. Anand Kumar**
M.A., B.Ed., (Ph.D)
JL in History, S.V.G.R. Govt. Jr. College,
Ramachandrapuram, Sangareddy Dist.

# ప్రవేశిక

సమస్త ప్రపంచాన్ని అతలాకుతలం చేస్తూ ఉన్న కరోనా మహమ్మారి మన జీవితంలోని ప్రతి రంగాన్ని ప్రభావితం చేసింది. విద్యారంగం కూడా దానికి అతీతమేమీ కాదు. భౌతికంగా తరగతులను పూర్తిగా నిర్వహించడానికి వీలుకాని పరిస్థితుల్లో, తెలంగాణా ప్రభుత్వ ఇంటర్మీడియట్ విద్యాశాఖ దూరదర్శన్ పాఠాల ద్వారా విద్యను మారుమూల ప్రాంతాలకు సైతం అందించింది. కరోనా మహమ్మారి వల్ల తలెత్తిన ఈ సంక్షోభ పరిస్థితుల నేపథ్యంలో తెలంగాణ ఇంటర్మీడియట్ విద్యాశాఖ బోధనకూ మరియు పరీక్షలకూ కేవలం 70% సిలబస్ ను మాత్రమే పరిగణనలోకి తీసుకోవడం ద్వారా విద్యార్థులపై పాఠ్యప్రణాళికా భారాన్ని తగ్గించింది. విద్యార్థుల సౌకర్యార్థం వార్షిక పరీక్షల ప్రశ్నాపత్రాలలో గణనీయంగా ఛాయిస్‌ను పెంచింది.

విద్యార్థులు పరీక్షల భయాన్ని, ఒత్తిడిని తట్టుకుని ఇంత తక్కువ సమయంలో వార్షిక పరీక్షలకు విజయవంతంగా ఎదుర్కోవడానికి తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ విద్యా శాఖ "ప్రాథమిక అభ్యసన దీపిక" (Basic Learning Material) ను రూపొందించింది. ఇది విద్యార్థులు పరీక్షలను ధైర్యంగా ఎదుర్కొనే ఒక కరదీపికగా పనిచేస్తుంది. ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమిటంటే ఈ అభ్యసన దీపిక సమగ్రమైనది కాదు. అదెంత మాత్రమూ పాఠ్య పుస్తకానికి ప్రత్యామ్నాయం కాదు. నిజం చెప్పాలంటే ఇది విద్యార్థులు తమ వార్షిక పరీక్షలలో రాయాల్సిన సమాధానాలలోని అత్యావశ్యకమైన సోపానాలను అందించి వాటి ఆధారంగా తమ తమ సమాధానాలను మరింత మెరుగ్గా మార్చుకోవడానికి తోడ్పడుతుంది. మీరు మీ పాఠ్య పుస్తకాలను క్షుణ్ణంగా చదివిన తర్వాత ఈ అభ్యసన దీపికను చదివితే అప్పుడది పాఠ్య పుస్తకాల నుండి, ఉపాధ్యాయుల నుండి మీరు నేర్చుకున్న భావనలను, విషయాలను బలోపేతం చేయడంలో తోడ్పడుతుంది. అతి తక్కువ వ్యవధిలో ఈ అభ్యసన దీపికను మీ ముందుంచడంలో అహర్నిశలూ శ్రమించిన ERTW బృందాన్ని, విషయ నిపుణుల బృందాన్ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను.

ఈ అభ్యసన దీపికను మరింత సుసంపన్నం చేయడంలోనూ, ఏ అంశంలోనైనా ఒక్క లోపం కూడా లేకుండా ఈ దీపికను తీర్చిదిద్దడంలోను విద్యావ్యవస్థతో ముడిపడివున్న అందరి నుండీ సూచనలను, సలహాలను కోరుకొంటున్నాను.

ఈ అభ్యసన దీపికల్ని మన వెబ్‌సైట్ www.tsbie.cgg.gov.in ద్వారా పొందవచ్చు.

**కమీషనర్ & సెక్రెటరీ**

ఇంటర్మీడియట్ విద్యాశాఖ, తెలంగాణ

# CONTENTS


| | | |
|---|---|---|
| అధ్యాయం - 1 | **భౌగోళికాంశాలు, ఆధారాలు, పూర్వచరిత్ర** | **1-6** |
| అధ్యాయం - 2 | **శాతవాహన యుగం** | **7-11** |
| అధ్యాయం - 3 | **శాతవాహనానంతర యుగం** | **12-13** |
| అధ్యాయం - 4 | **కాకతీయ యుగం** | **14-20** |
| అధ్యాయం - 5 | **కుతుబ్ షాహీలు** | **21-26** |
| అధ్యాయం - 6 | **అసఫ్ జాహీలు** | **27-33** |
| అధ్యాయం - 7 | **సామాజిక - సాంస్కృతిక, రాజకీయ చైతన్యం** | **34-37** |
| అధ్యాయం - 8 | **గిరిజన, రైతాంగ ఉద్యమాలు** | **38-41** |
| అధ్యాయం - 9 | **హైదరాబాద్ రాష్ట్రంలో స్వాతంత్ర్యోద్యమం (1857-1947)** | **42-45** |
| అధ్యాయం - 10 | **తెలంగాణ ప్రత్యేక రాష్ట్రోద్యమం (తొలిదశ 1952-1970)** | **46-47** |
| అధ్యాయం - 11 | **తెలంగాణ రాష్ట్రోద్యమం (1971-2014)** | **48-53** |
| అధ్యాయం - 12 | **జాతరలు, పండుగలు** | **54-58** |

అధ్యాయం **1**

# భౌగోళికాంశాలు, ఆధారాలు, పూర్వచరిత్ర

## దీర్ఘ సమాధాన ప్రశ్నలు (10 మార్కులు)

**1. తెలంగాణ భౌగోళిక లక్షణాలను వివరించండి.**

జ. దాదాపు 70మిలియన్ సంవత్సరాలల కంటే ఎక్కువ వయస్సు కలిగిన దక్కను పీఠభూమిలో $15^0$46' మరియు $19^0$47' ఉత్తర అక్షాంశాల మధ్య, $77^0$16' మరియు $81^0$43' తూర్పు రేఖాంశాల మధ్య తెలంగాణా రాష్ట్రం విస్తరించి ఉంది. ఈ ప్రాంతం భౌగోళికంగా రూపాంతర శిలయైన నైసిస్ శిలలతో ఏర్పడింది. ఈ ప్రాంతంలో విభిన్న పర్వత శ్రేణులు వ్యాపించి ఉన్నాయి. వీటి సరాసరి ఎత్తు 300 నుంచి 600 మీటర్లుగా ఉంటూ, తూర్పు వైపుగా వాలును కలిగి ఉన్నాయి. ఉత్తర దిశలో గోదావరి లోయ వ్యాపించి ఉంది. రాష్ట్రవ్యాప్తంగా ఖనిజ లవణాలు అధికంగా ఉన్నాయి.

1. **తెలంగాణ సరిహద్దులు :** తెలంగాణ భూపరివేష్ఠిత ప్రాంతం. తెలంగాణకు దక్షిణాన, తూర్పున, ఈశాన్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, ఉత్తరాన, చత్తీస్‌ఘర్, పశ్చిమ ఉత్తరాన మహారాష్ట్ర పశ్చిమాన కర్ణాటక రాష్ట్రం ఉన్నాయి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలను కృష్ణానది వేరు చేస్తుంది. తెలంగాణా భౌగోళిక విస్తీర్ణం 1,12,077 చదరపు కిలో మీటర్లు. ప్రస్తుత తెలంగాణ రాష్ట్రంలో 33 జిల్లాలు ఉన్నాయి. వాటిని 73 రెవిన్యూ డివిజన్లుగా, తిరిగి వాటిని 590 తహశీల్దార్లుగా విభజించడం జరిగింది. భౌగోళిక విస్తీర్ణం ఆధారంగా భద్రాద్రి కొత్తగూడెం 7,483 (2889 చదరపు మైళ్ళు) చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంతో అతి పెద్ద జిల్లా గానూ, 217 చదరపు కిలో మీటర్లు (84 చదరపు మైళ్ళు)తో హైదరాబాద్ అతి చిన్న జిల్లాగానూ ఉన్నాయి. తెలంగాణా రాష్ట్రం భారతదేశంలో జనాభా పరంగా 12వ స్థానంలో, వైశాల్యం పరంగా 11వ స్థానంలో నిలిచి ఉంది. మెట్రో నగరమైన హైదరాబాదు తెలంగాణా రాష్ట్రానికి రాజధానిగా ఉంది. వరంగల్, నిజామాబాద్, మహబూబ్ నగర్, కరీంనగర్, ఖమ్మంలు ఇతర ముఖ్య పట్టణాలుగా ఉన్నాయి.

2. **స్థలాకృతి :** తెలంగాణ కొండ ప్రాంతం. పశ్చిమ కనుమలకు చెందిన సహ్యాద్రి శ్రేణి, అజంతా శ్రేణి నుంచి విడివిడి ఆగ్నేయ దిశగా ఆదిలాబాద్ జిల్లాలోకి విస్తరించాయి. ఈ పర్వత శ్రేణులను ఆదిలాబాద్ జిల్లాలో నిర్మల్ కొండలు, కరీంనగర్ జిల్లాలో రాఖీ హిల్స్, వరంగల్, ఖమ్మం జిల్లాల్లో కందికల్ కొండలు అని పిలుస్తారు. మహబూబ్ నగర్ జిల్లాలో బాలాఘాట్ పరిధి నుంచి వేరు పడిన కొండలు మెదక్, హైదరాబాద్ వరకు విస్తరించి ఉన్నాయి. వీటి తూర్పు అంచున ఉన్న ఈ కొండలలోనే గోల్కొండ కోటను నిర్మించారు. తెలంగాణ ప్రాంతంలో

ఉన్న ఈ పర్వత శ్రేణులపై మెదక్, భువనగిరి, దేవరకొండ, ఖమ్మం , మెట్టు, వరంగల్ కోటలు వంటి సహజ సిద్ధమైన చారిత్రక కోటలు నిర్మించబడి ఉన్నాయి.

3. **శీతోష్ణస్థితి :** తెలంగాణ సమశీతల – ఉష్ణ ప్రాంతం. మార్చిలో ఎండాకాలం ప్రారంభమై 'మే' నెల వచ్చేసరికి ఎండలు తీవ్రస్థాయికి చేరి 42°C నుంచి 48°C వరకు చేరుతుంది. జూన్లో రుతుపవనాల ఆగమనంతో సెప్టెంబర్ వరకు వర్షాకాలం ఉంటుంది. దీంతో తెలంగాణాలో 755 మిలిమీటర్ల సరాసరి వర్షపాతం నమోదు అవుతుంది. అంటే సగటున 35 సెం.మీ.ల వర్షపాతం. నవంబర్ నుంచి ఫిబ్రవరి వరకు శీతాకాలం ఉంటుంది. దీంతో 22°C నుంచి 23°C వరకు ఉష్ణోగ్రతలు పడిపోతాయి.

4. **నదులు :** తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యంగా రెండు పెద్దనదులు గోదావరి, కృష్ణా ఉన్నాయి. గోదావరి మహారాష్ట్రలోని నాసిక్ జిల్లాలోని త్రయంబక్ లో పుట్టి, ఆదిలాబాద్ లోని బాసర వద్ద తెలంగాణలోకి ప్రవేశిస్తుంది. మంజీరా, మానేరు, ప్రాణహిత, ఇంద్రావతి నదులు గోదావరికి ఉప నదులుగా ఉన్నాయి. గోదావరి పరీవాహక ప్రాంతం ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్, వరంగల్, ఖమ్మం జిల్లాల్లో ఉంది. కృష్ణానది పశ్చిమ పర్వతాల్లోని మహాబలేశ్వరం వద్ద జన్మించి నారాయణపేట జిల్లాలో తెలంగాణాలోకి ప్రవేశిస్తుంది. తుంగభద్ర, భీమ, డిండి, పెద్దవాగు, హాలియా, మూసీ, మున్నేరు మొదలగునవి దీనికి ఉపనదులుగా ఉన్నాయి.

5. **భూ వైవిధ్యం :** తెలంగాణ రాష్ట్రంలో నేలలను ప్రధానంగా ఎరుపు, నల్ల రేగడి, లేటరైట్ నేలలుగా వర్గీకరించవచ్చు. తెలంగాణాలో చాలా భాగం అంటే 48% వరకు ఎర్రనేలలు ఉన్నాయి. వాతావరణంలోని మార్పుల కారణంగా పురాతన శిలలు శైథిల్యం చెందడం వల్ల ఇవి ఏర్పడ్డాయి. ఐరన్ ఆక్సైడ్లు ఉండటం వల్ల ఈ నేలలు ఎరుపు రంగులో వుంటాయి. మహబూబ్ నగర్, నల్లగొండ, కరీంనగర్, ఖమ్మం, రంగారెడ్డి జిల్లాలో ఎర్రనేలలు ఎక్కువగా కనిపిస్తాయి. నిజామాబాద్, ఆదిలాబాదు జిల్లాలో ఇవి చాలా తక్కువగా ఉన్నాయి. వేరుశనగ పంటను పండించడానికి ఈ నేలలు అనువైనవి.

6. **ఖనిజ నిక్షేపాలు :** తెలంగాణ అనేక ఖనిజాలు నిక్షిప్తమై ఉన్నాయి. వివిధ ప్రాంతాల్లో వివిధ రకాల ఖనిజాలు పుష్కలంగా లభ్యమవుతున్నాయి. ఆదిలాబాద్, సింగరేణి, కొత్తగూడెం, ఖమ్మం ప్రాంతాల్లో బొగు నిల్వలు అధికంగా ఉన్నాయి. ఇవి తెలంగాణాకు ప్రకృతి ఇచ్చిన బహుమతిగా చెప్పుకోవచ్చు. ఈ బొగ్గు నిల్వలను ప్రధానంగా థర్మల్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలకు, రైల్వేలకు సరఫరా చేస్తారు. ఖమ్మం, ఆదిలాబాద్, , వరంగల్ జిల్లాలలో ముడి ఇనుము లభ్యమవుతోంది. 'ఆస్ బెస్టాస్ (రాతినార), ముగ్గురాయి, బైరైట్స్ నిక్షేపాలు రంగారెడ్డి, ఆదిలాబాద్, నల్లగొండ, ఖమ్మం, మహబూబ్ నగర్ జిల్లాల్లో ఉన్నాయి. అధిక సున్నపురాయి మరియు నీటి లభ్యత కారణంగా పూర్వపు నల్లగొండ జిల్లాలో సిమెంట్ పరిశ్రమలు బాగా అభివృద్ధి చెందాయి. భవన నిర్మాణంలో విరివిగా వినియోగించే నాపరాయి తెలంగాణ ప్రాంతంలో అధికంగా లభ్యమవుతోంది.

**2. తెలంగాణ చరిత్రకు సంబంధించిన పురావస్తు ఆధారాలను రాయండి.**

జ. గత చరిత్రను రాయడం అంత సులభమైన విషయం కాదు. గతంలో జరిగిన వాస్తవ సంఘటనలను వివిధ కోణాల నుంచి పరిశీలించి, పరిశోధించడం ఎంతో అవసరం. చారిత్రక ఆధారాలను శాస్త్రీయంగా క్రమ పద్ధతిలో వ్యాఖ్యానించి వాటి సహాయంతోనే చరిత్ర రచన చేయడం జరుగుతుంది.

తెలంగాణ ప్రాంతానికి అతి ప్రాచీన చరిత్ర ఉంది. చరిత్ర పూర్వ యుగం నుంచి నేటి వరకు కూడా మనకు ఈ ప్రాంత చరిత్రకు సంబంధించిన ఎన్నో రకాల ఆధారాలు లభించాయి. వీటిని రెండు రకాలుగా వర్గీకరించవచ్చు.

ఎ) పురావస్తు ఆధారాలు      బి) సాహిత్య ఆధారాలు

**పురావస్తు ఆధారాలు :** వివిధ ప్రాంతాలలో జరిపిన తవ్వకాలలో లభించిన భౌతిక అవశేషాలను పురావస్తు ఆధారాలంటారు. చరిత్ర పుర్వయుగానికి చెందిన రాతి పనిముట్లు, ఎముక పరికరాలు, వివిధ రకాలైన వృక్షాల, మానవుల, జంతువుల శిలాజాలు, మట్టిపాత్రలు, ఇనుప వస్తువులు, శాసనాలు, నాణేలు, చిత్రాలు, కట్టడాలు మొదలైనవి పురావస్తు ఆధారాల్లో భాగంగా ఉన్నాయి. ఇవి ప్రాచీన తెలంగాణా ప్రజల స్థితిగతులను అధ్యయనం చేయడానికి ఎంతగానో ఉపకరిస్తున్నాయి.

1. **చరిత్ర పూర్వ యుగం భౌతిక అవశేషాలు :**ప్రాచీన తెలంగాణా చరిత్ర అధ్యయనానికి పూర్వచరిత్రకు సంబంధించిన భౌతిక అవశేష ఆధారాలే ప్రధానంగా ఉపయోగపడుతున్నాయి. రాతి యుగం నాటి మానవుని జీవనశైలి, మత విశ్వాసాలు అతడు వాడిన పలురకాల రాతి, లోహపు పనిముట్ల తయారీలో చూపిన సాంకేతిక పరిజ్ఞానం మొదలైన విషయాలను ఇవి వివరిస్తాయి. తెలంగాణలో ప్రాచీన శిలాయుగం నాటి పనిముట్లు, జనావాసాల ఆనవాళ్లు ముఖ్యంగా ఆదిలాబాద్ జిల్లాలోని ఆసిఫాబాద్, లక్సెట్టిపేట్, మహబూబ్ నగర్ జిల్లాలోని అమ్రాబాద్, నల్గొండ జిల్లాలోని ఏలేశ్వరం, రామగిరి, నార్కట్‌పల్లి, వలిగొండ ప్రాంతాల్లో లభ్యమయ్యాయి.

2. **శాసనాలు :** పురావస్తు ఆధారాలలో శాసనాలు ముఖ్యమైనవి. శాసనాల గురించి అధ్యయనం చేసే శాస్త్రాన్ని "ఎపిగ్రఫీ" అంటారు. రాజులు తమ విజయానికి సంకేతంగా కీర్తి ప్రతిష్టలకు చిహ్నంగా ఈ శాసనాలను వేయించేవారు. ఇవి విషయపరంగా, కాల నిర్ణయపరంగా విశ్వసనీయమైనవి. రాజుల వంశ చరిత్రలను, భూదాన వివరాలను, దాతలు, దానగ్రహీతలు దానం చేసిన గ్రామాలు, అధికారుల వివరాలను ఇవి తెలియచేస్తాయి. శాసనాలలో శిలాశాసనాలు, రాగి శాసనాలు అని రెండు రకాలుగా ఉన్నాయి.

   శాతవాహనులు తెలంగాణలో తొలిసారిగా శాసనాలు జారీ చేస్తారు. వీరి శాసనాలు కోటిలింగాల (కరీంనగర్ జిల్లా), నానేఘాట్, నాసిక్ (మహారాష్ట్ర), భట్టిప్రోలు, అమరావతి (ఆంధ్రప్రదేశ్) మొదలైన చోట్ల లభ్యమయ్యాయి వీరి తొలి శాసనాలలో ఎక్కువగా ప్రాకృతం, కొన్నింటిలో మాత్రమే సంస్కృతాన్ని ఉపయోగించారు.. చాళుక్యులు తమ శాసనాల్లో కన్నడం, సంస్కృతం రెండు భాషలను వాడారు. కాకతీయుల కాలం నుంచి సంస్కృతంతోపాటు తెలుగు భాషను కూడా వాడటం ప్రారంభమైంది. హనుమకొండ వేయి స్తంభాల శాసనం, బయ్యారం చెరువు శాసనం, మోటుపల్లి అభయ శాసనం, చందుపట్ల శాసనం (నల్గొండ), పాలంపేట్ (వరంగల్) మొదలైన శాసనాలు కాకతీయులకు సంబంధించిన ముఖ్యమైన శాసనాలు. ఇవి వారి చరిత్రకు సంబంధించిన ఎంతో విలువైన సమాచారాన్ని అందిస్తున్నాయి.

3. **నాణేలు :** పురావస్తు ఆధారాల్లో నాణేలు మరో ముఖ్యమైన ఆధారాలు. నాణేల గురించి అధ్యయనం చేసే శాస్త్రాన్ని "నాణేలశాస్త్రం" అంటారు. నాణేలు ముద్రించి లోహం, నాణేల బరువు, ముద్రణలో అనుసరించిన నైపుణ్యం, నాణేల రెండువైపుల గల సమాచారం మొదలైన అన్ని విషయాలను నాణేల శాస్త్రం అధ్యయనం చేస్తుంది. నాణేలను సాధారణంగా వినిమయ మాధ్యమంగా ఉపయోగించడం వల్ల ఆనాటి ఆర్థిక స్థితిగతులను అవగాహన చేసుకోవచ్చు.

## స్వల్ప సమాధాన ప్రశ్నలు (5 మార్కులు)

**1. తెలంగాణలోని నదులు గురించి రాయండి.**

జ. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యంగా రెండు పెద్దనదులు గోదావరి, కృష్ణా ఉన్నాయి. గోదావరి మహరాష్ట్రలోని నాసిక్ జిల్లాలోని త్రయంబక్ లో పుట్టి, ఆదిలాబాద్ లోని బాసర వద్ద తెలంగాణలోకి ప్రవేశిస్తుంది. మంజీరా, మానేరు, ప్రాణహిత, ఇంద్రావతి నదులు గోదావరికి ఉప నదులుగా ఉన్నాయి. గోదావరి పరీవాహక ప్రాంతం ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్, వరంగల్, ఖమ్మం జిల్లాల్లో ఉంది. కృష్ణానది పశ్చిమ పర్వతాల్లోని మహాబలేశ్వరం వద్ద జన్మించి నారాయణపేట జిల్లాలో తెలంగాణాలోకి ప్రవేశిస్తుంది. తుంగభద్ర, భీమ, డిండి, పెద్దవాగు, హాలియా, మూసీ, మున్నేరు మొదలగునవి దీనికి ఉపనదులుగా ఉన్నాయి.

రాష్ట్రంలో సాగునీటి సామర్థ్యాన్ని మెరుగుపరిచే ప్రయత్నంలో భాగంగా తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించింది. గోదావరి నదిపైన నిర్మించబడిన ఈ బహుళార్థసాధక ప్రాజెక్టు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో ఉంది. ఈ ప్రాజక్టు ద్వారా గోదావరి నది నుంచి 180 టిఎంసిల నీటిని ఎత్తిపోయడం ద్వారా 13 జిల్లాల్లో 18 లక్షల ఎకరాలకు సాగునీరు అందించవచ్చు. అంతే కాకుండా 'మిషన్ కాకతీయ' కింద 27,584 చెరువుల పునరుద్ధరణకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. దీంతో వ్యవసాయ ఆదాయం పెరిగింది. తెలంగాణా ప్రభుత్వం చేపట్టిన ఈ సాగునీటి యాజమాన్య పద్ధతులు జాతీయ ప్రశంసలు పొందాయి. నీతి ఆయోగ్ 'మిషన్ కాకతీయ'ను మోడల్ కార్యక్రమంగా గుర్తించి, దీన్ని అమలు చేయాలని ఇతర రాష్ట్రాలకు సూచించింది.

**2. తెలంగాణలోని నేలలు గురించి రాయండి.**

జ. తెలంగాణ రాష్ట్రంలో నేలలను ప్రధానంగా ఎరుపు, నల్ల రేగడి, లేటరైట్ నేలలుగా వర్గీకరించవచ్చు. తెలంగాణాలో చాలా భాగం అంటే 48% వరకు ఎర్రనేలలు ఉన్నాయి. వాతావరణంలోని మార్పుల కారణంగా పురాతన శిలలు శైథిల్యం చెందడం వల్ల ఇవి ఏర్పడ్డాయి. ఐరన్ ఆక్సైడ్లు ఉండటం వల్ల ఈ నేలలు ఎరుపు రంగులో వుంటాయి. మహబూబ్ నగర్, నల్లగొండ, కరీంనగర్, ఖమ్మం, రంగారెడ్డి జిల్లాలో ఎర్రనేలలు ఎక్కువగా కనిపిస్తాయి. నిజామాబాద్, ఆదిలాబాదు జిల్లాలో ఇవి చాలా తక్కువగా ఉన్నాయి. వేరుశనగ పంటను పండించడానికి ఈ నేలలు అనువైనవి.

నల్లరేగడి నేలలు తెలంగాణ మొత్తం విస్తీర్ణంలో 25% ఉన్నాయి. ఇవి వీటిని రేగూర్ నేలలు అని కూడా అంటారు. అగ్నిపర్వతశిలలకు సంబంధించి లావా ఘనీభవించినప్పుడు ఈ నేలలు ఏర్పడుతాయి. ఈ నేలలు పత్తి, పొడి పంటలకు అనుకూలమైనవి. ఫెర్రస్, మెగ్నీషియం ఆక్సైడ్లు వుండడం వల్ల నేలలకు నలుపు రంగు ఏర్పడుతుంది. ఈ నేలల్లో నీటి నిలువ సామర్థ్యం ఎక్కువగా ఉంటుంది. ఎక్కువగా ఈ నేలలు ఆదిలాబాదు, రంగారెడ్డి, నిజామాబాద్ జిల్లాలలోనూ, కరీంనగర్, వరంగల్, మెదక్, మహబూబ్ నగర్ జిల్లాల్లో తక్కువగా ఉన్నాయి. లేటరైట్ నేలలు 7 శాతం విస్తీర్ణంను కలిగి ఉన్నాయి. అధిక ఉష్ణోగ్రత, అధిక వర్షపాతం కలిగిన ప్రాంతాలలో సంభవించే తీవ్రమైన లీచింగ్ వల ఈ నేలలు ఏర్పడతాయి. ఇవి జిగటగా ఉంటాయి. మెదక్, ఖమ్మంలో ఇవి ఎక్కువగా వున్నాయి. నదులు అవక్షేపాలు నిక్షేపం చేయడం ద్వారా ఏర్పడే ఒండ్రు మట్టి నేలలు చాలా సారవంతమైనవి. ఈ నేలలు ఎక్కువగా నదీ తీరాలలో వున్నాయి.

**3. తెలంగాణలోని వృక్షసంపద గురించి రాయండి.**

జ. తెలంగాణ పీఠభూమి ప్రాంతంలో చాలా వరకు ఉద్భిజ్జ సంపద ఆవరించి ఉంది. దట్టమైన అరణ్యాలు ఈశాన్యం వైపున గోదావరి నది పరీవాహక ప్రాంతంలో అధికంగా కనిపిస్తాయి. తెలంగాణలో ప్రధానంగా అన్నార్ర ఆకురాల్చే అడవులు మరియు ముళ్ళపొదల అడవులు ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం జిల్లాల్లో ఎక్కువగా ఉంటాయి. నల్గొండ, ఉత్తర ప్రాంతాలలో, మహబూబ్ నగర్ జిల్లాలలో చిట్టడవులు ఎక్కువగా కనిపిస్తాయి. ఈ అడవులలో టేకు, రోజ్ వుడ్, అడవి పండ్ల చెట్లు, బీడి ఆకులు, వెదురు పుష్కలంగా ఉంటాయి. గ్రామీణ పేదలు, ఇతర గిరిజన వర్గాల జీవనోపాధిలో ఈ అడవులు ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి. అంతేకాకుండా గ్లోబల్ వార్మింగ్ ముప్పును తగ్గించడం, పర్యావరణాన్ని సంరక్షించడంలో, వన్య ప్రాణులకు ఆవాసాలుగా కూడా ఈ అడవులు చాలా ఉపయోగపడుతున్నాయి.

తెలంగాణ రాష్ట్రంలో మొత్తం అటవీ ప్రాంతం 26, 969.48 చదరపు కిలో మీటర్లు. ఇది మొత్తం తెలంగాణా భౌగోళిక విస్తీర్ణంలో 24 శాతానికి సమానం. అటవీ విస్తీర్ణంలో 50 శాతం కంటే ఎక్కువ అటవీ ప్రాంతం నాలుగు జిల్లాల్లోనే ఉంది. అవి జయశంకర్ భూపాలపల్లి, భద్రాచలం-కొత్తగూడెం, నాగర్ కర్నూల్, కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలు. ప్రధాన అటవీ ఉత్పత్తులైన టేకు, రూసా గడ్డి ఆదిలాబాద్, నిజామాబాద్లలో కేంద్రీకృతమై ఉన్నాయి. రూసా గడ్డిని సుగంధ ద్రవ్యాలకోసం ఉపయోగిస్తారు. నిజామాబాద్ లో బీడి ఆకులు విరివిగా లభ్యమవుతున్నాయి.

**4. తెలంగాణలోని స్మారక భవనాలు గురించి రాయండి.**

జ. పురావస్తు ఆధారాలలో తరువాత పేర్కొనదగినవి కట్టడాలు. వీటిలో మతపరమైనవి, లౌకికమైనవని రెండు రకాలుగా ఉన్నాయి. రాజప్రసాదాలు, కోటలు, స్మారక భవనాలు లౌకిక నిర్మాణాల కిందకి వస్తాయి. వరంగల్, గోల్కొండ, మెదక్, ఎల్లందల, భువనగిరి కోటలు, ఓరుగల్లు శిలాతోరణాలు, దోమకొండ, గద్వాల, వనపర్తి, కొల్లాపూర్ సంస్థానాల భవంతులు : చార్మినార్, ఉస్మానియా విశ్వవిద్యాలయానికి చెందిన ఆర్ట్స్ కళాశాల భవనాలు, ఉస్మానియా ఆసుపత్రి, అసెంబ్లీ భవనాలు తెలంగాణాలోని ముఖ్యమైన లౌకిక నిర్మాణాలుగా పేర్కొనవచ్చు. మత పరమైన వాస్తు నిర్మాణాలలో బౌద్ధ స్థూపాలు, చైత్యాలు, విహారాలు, జైన బసదులు, వైష్ణవ, శైవ దేవాలయాలు, మసీదులు, సమాధులు మొదలైనవి ఉన్నాయి. వరంగల్ లోని రామప్పదేవాలయం, ఆలంపూర్ లోని నవబ్రహ్మ ఆలయాలు, కొలనుపాకలోని జైన దేవాలయం, ఫణిగిరి, ధూళికట్ట, పెదబంకూర్ లోని బౌద్ధ స్తూపాలు అద్భుతమైన మత పరమైన వాస్తు నిర్మాణాలుగా ఖ్యాతి చెందాయి. ఈ నిర్మాణాలపై చెక్కిన శిల్పాలు ఆయా కాలాల ప్రజల మతపరమైన ఆలోచనలను, సామాజిక, సాంస్కృతిక జీవనాన్ని ప్రతిబింబిస్తాయి.

**5. తెలంగాణ చరిత్రకు గల విదేశీ సాహిత్య ఆధారాలు గురించి తెల్పండి.**

జ. అనాది కాలం నుంచి విదేశీయులు భారతదేశాన్ని సందర్శిస్తూనే ఉన్నారు. వీరు తమ యాత్రా అనుభవాల ఆధారంగా చేసిన రచనలు కూడా తెలంగాణ చరిత్ర రచనకు ఎంతో ఉపయోగపడుతున్నాయి. విదేశీయులు రచనల్లో ముఖ్యంగా గ్రీకు రచనల్లో కొన్నింటిలో ప్రత్యక్షంగానో పరోక్షంగానో తెలంగాణ ప్రాంతాన్ని గురించి ప్రస్తావించడం జరిగింది. అజ్ఞాత నావికుడిచే రాయబడిన "పెరిప్లస్ ఆఫ్ ది ఎరిత్రియన్ సీ" అనే గ్రంథంలో తెలంగాణ ప్రాంతంకు సంబంధించిన వ్యాపార కార్యకలాపాలు ప్రస్తావించబడ్డాయి. అలాగే మెగస్తనీస్ రచించిన ఇండికాలో శాతవాహనుల కాలం నాటి సామాజిక, ఆర్థిక పరిస్థితులు, వారి సైనిక విషయాలు, దుర్గాలను

వర్ణించడం జరిగింది. కాకతీయుల కాలంలో మార్కోపోలో, కుతుబ్ షాహీల కాలంలో టావెర్నియర్ మొదలైన వారు సందర్శించి ఆనాటి విషయాలను వివరంగా పేర్కొన్నారు. ఈ విధంగా విదేశీ రచనలు తెలంగాణా చరిత్ర అధ్యయనానికి ఎంతగానో ఉపకరిస్తున్నాయి.

## అతి స్వల్ప సమాధాన ప్రశ్నలు (2 మార్కులు)

**1. తెలంగాణ వాతావరణం గురించి వ్రాయుము**

జ. తెలంగాణ ప్రాంతం ఉత్తర, దక్షిణ భారత దేశాల సంగమ స్థానం. దీని వలన ఇది ఒక ప్రత్యేక హోదాను సంపాదించుకోగలిగింది. ఇక్కడి వాతావరణం సమ శీతోష్ణస్థితితో కూడి, మానవ మనుగడకు అత్యంత అనువైనదిగా ఉంది. తెలంగాణా ప్రాంతం హిమాలయాల కంటే చాలా పురాతనమైనదనిగా చెబుతారు.

**2. తెలంగాణకు హరితహారం గురించి వ్రాయుము.**

జ. రాష్ట్రం మొత్తం భౌగోళిక వైశాల్యంలో అడవుల శాతాన్ని 24% నుంచి 33% వరకు పెంచాలనే ఉద్దేశంతో తెలంగాణకు హరిత హారం (టీకే హెచ్ హెచ్) అనే కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోంది.

**3. కోటిలింగాల గురించి వ్రాయుము.**

జ. కోటిలింగాల (కరీంనగర్) శాతవాహనుల టంకశాల కేంద్రంగా ఉండేదని చరిత్రకారుల అభిప్రాయం. శాతవాహనులలో చివరి గొప్ప చక్రవర్తి అయిన యజ్ఞశ్రీ శాతకర్ణి ఓడ బొమ్మ కలిగిన నాణేలను జారీ చేసాడు. దీన్ని బట్టి వారికి సముద్రయానం గురించి అవగాహన, అలాగే వారి విదేశీ వర్తక, వాణిజ్యాల గురించి అర్థం చేసుకోవచ్చు.

**4. నేలలు**

జ. తెలంగాణ రాష్ట్రంలో నేలలన ప్రధానంగా ఎరుపు, నల్లరేగడి, లేటరైట్ నేలలుగా వర్గీకరించవచ్చు. తెలంగాణలో చాలాభాగం అంటే 48% వరకు ఎర్రనేలలున్నాయి. ఈ నేలలు మహబూబ్‌నగర్, నల్లగొండ, ఖమ్మం, రంగారెడ్డి జిల్లాల్లో ఉన్నాయి.

**5. ఖనిజ నిక్షేపాలు**

జ. తెలంగాణలో అనేక ఖనిజాలు నిక్షిప్తమై ఉన్నాయి. వివిధ ప్రాంతాలలో వివిధ రకాల ఖనిజాలు నిక్షిప్తమై ఉన్నాయి. హైదారాబాద్, సింగరేణి, కొత్తగూడెం, ఖమ్మం ప్రాంతాలలో బొగ్గు నిల్వలు అధికంగా ఉన్నాయి.

అధ్యాయం **2**

# శాతవాహన యుగం

## స్వల్ప సమాధాన ప్రశ్నలు (5 మార్కులు)

**1. శాతవాహనుల పరిపాలన గురించి వ్యాసం రాయండి.**

జ. శాతవాహనులు పరిపాలనలో మౌర్యులకు వారసులు, పల్లవులకు మార్గదర్శకులు. వీరి పరిపాలనా విధానం ఎక్కువ భాగం చక్రవర్తి ఉద్యోగుల ఆధీనంలో ఉండగా మిగిలిన భాగం సామంతుల అధికారంలో ఉండేది. రాచరికం వంశ పారపర్యంగా తండ్రి నుంచి కుమారునికి సంక్రమించేది. మౌర్యుల కాలానికి మానవ మాత్రుడుగానే ఎంచబడ్డ రాజు శాతవాహనుల కాలం నుంచి "దైవాంశ సంభూతుడనే" భావన ఏర్పడింది.

ఈ యుగంలో దక్షిణా పథమంతా అన్ని రంగాలలోనూ ఆర్యనాగరికతకు లోబడటం ప్రధాన విషయం. పరిపాలన, సాంఘిక, ఆర్థిక, మత, సాహిత్య, శిల్పకళ రంగాల్లో ఆర్యుల పద్ధతులను అనుసరించడం, అవలంబించడం జరిగింది.

శాతవాహన రాజులు స్వతంత్ర రాజ్య స్థాపనకు సూచనగా "అశ్వమేధ" యాగాన్ని చేసే ఆచారాన్ని అవలంభించారు. దక్షిణాపథంలో రాజులు బిరుదాలను ధరించడం కూడా వీరితోనే ఆరంభమైంది. శాతవాహనుల సామ్రాజ్యంలో అనేక ప్రాంతాలు నేరుగా రాజోద్యోగుల పాలనలోనూ, కొన్ని ప్రాంతాలు 'మహారధులు', 'మహాభోజకులు' అనే సామంతుల పాలనలో ఉండేవి. సామ్రాజ్యాలను 'ఆహారాలు' (రాష్ట్రాలు)గా విభజించారు. ప్రతి ఆహారానికి నిగమసభ కేంద్రపట్టణం. ఆహారం అమాత్యుల అధికారంలో ఉండేవి.

గ్రామాధికారులను "గ్రామణి" అని పిలిచేవారు. రాజుకు సలహాలిచ్చే మంత్రిమండలి ఉండేది. వీరిలో కోశాధికారిని హిరణ్యకుడు, చక్రవర్తి కార్యదర్శిని లేఖకుడు, ప్రత్యేక కార్యనిర్వాహణార్థం నియమితులయిన మంత్రులను "మహామాత్రులు" అని పిలిచేవారు.

పట్టణాలను "నిగమ" అని పిలిచేవారు. వీటి పాలక సంస్థలకు "నిగమసభ"లని పేరు. ఇది పౌరసభ. ఆనాటి ముఖ్యమైన పట్టణాలు బారుకచ్ఛ (బ్రోచ్) (గుజరాత్), సోపార, కళ్యాణి (కర్నాటక) కనేరి, పైథాన్ (మహారాష్ట్ర), గోవర్ధన్, ధాన్యకటకం (ఆంధ్రప్రదేశ్), కోటిలింగాల, ఏలేశ్వరం, (తెలంగాణ) మొదలైనవి.

గ్రామపట్టణ వ్యవహారాలను నిర్వహించడంలో చాలావరకు స్వయం పరిపాలనా సూత్రాలను పాటించినట్లు తెలుస్తుంది. కులపెద్దలను "గహపతులు" అని పిలిచేవారు. గ్రామ, పట్టణ పరిపాలన చాలా వరకు స్వయం పరిపాలన మీద ఆధారపడి ఉండేది.

**2. శాతవాహనుల కాలంనాటి సామాజిక, ఆర్థిక పరిస్థితులను చర్చించండి.**

జ. శాతవాహనుల ఆర్థిక విధానం ముఖ్యంగా వ్యవసాయరంగం, పరిశ్రమలు, విదేశీ వాణిజ్యంపై ఆధారపడి ఉండేది విదేశీ, స్వదేశీ వ్యాపారం వల్ల నూతన నగరాలు వెలిసాయి. ప్రభువర్గంతో పోటీపడిన ధనిక వర్గంలో ముఖ్యంగా వర్తకులు, శ్రేణులుగలరు. ఈ కాలంలో పరిశ్రమలు అభివృద్ధి చెంది వ్యాపారం పెంపొందింది. పరిశ్రమలు, వివిధ వృత్తులు అభివృద్ధి చెందడం వల్ల నగర జీవనం సౌకర్యవంతంగా, విలాసవంతంగా రూపొందింది. రాజు యొక్క సొంతభూమిని (రాజభూములు) "రాజఖంభేట" అనేవారు. "గుల్మిక" అనే పదాన్ని నాటి గ్రామ పెద్దగా పేర్కొన్నారు. ఇతని ఆధీనంలో గ్రామంలో వ్యవసాయం చేసేవారు, భూస్వాములు ఉండేవారు. నాసిక్ శాసనంలో "ఉదక యంత్రాలు" గురించి పేర్కొనడమైంది. వీటిని ఉపయోగించేవారిని "ఓదయంత్రికులు" అనేవారు ఈ యంత్రం వ్యవసాయ రంగంలో పనిచేయడానికి, నీటిని తోడటానికి ఉపయోగించే సాధనం గిల్డ్‌లు లేదా శ్రేణులు, నీటి పరికరాన్ని ఉపయోగించేవారు. వ్యవసాయానికి అవసరమైన నీటిని బావుల నుంచి, చెరువుల నుంచి తోడటానికి దీనిని ఉపయోగించేవారు. కొన్ని సార్లు గాడిదలను, దున్నపోతులను కూడా భూమిని దున్నడానికి ఉపయోగించేవారు. రాజ్యం 1/6 వంతు పన్నును భూమిశిస్తుగా వసూలు చేసేవారు.

శాతవాహనుల కాలంలో వ్యవసాయం ప్రధాన వృత్తి వ్యవసాయంతో పాటు స్వదేశీ, విదేశీ వాణిజ్యం గూడ అభివృద్ధి చెందింది. టాలమీ "ఏ గైడ్ టు జియోగ్రఫి" శాసనాలు, నాణేలననుసరించి, శాతవాహనులు దక్కన్‌లో వ్యాపార, వాణిజ్య కార్యకలాపాలు కొనసాగించనట్లు తెలుస్తోంది. తూర్పు, పశ్చిమ తీర ప్రాంతాలలో అనేక నౌకాకేంద్రాలు స్థాపించి విదేశీ వాణిజ్యం సాగించారు. అమరావతి శాసనంలో కెవురూర, విజయపుర, గూడూరు, ధాన్యకటకం మొదలైన ప్రాంతాలలో సంపన్న వర్గాలకు చెందిన వ్యాపారులు ఉండేవారని పేర్కొనబడింది. తెలంగాణ రాష్ట్రంలో ధూళికట్ట, పెద్దబంకూర్, కొండాపూర్, కోటిలింగాల ప్రాంతాలు గొప్ప వ్యాపార కేంద్రాలుగా అభివృద్ధి చెందాయి.

హాలుని 'గాథాసప్తశతి', అమరావతి స్థూపాల్లోని శిల్పాలను బట్టి శాతవాహనుల సామాజిక పద్ధతులను తెలుసుకోవచ్చు. ఆనాడు కుటుంబ వ్యవస్థ మిశ్రమమైనదిగా చెప్పుకోవచ్చు. కుటుంబ వ్యవస్థ పితృస్వామ్యమైనది. కుటుంబాలు సాధారణంగా సమష్టి పద్ధతిలో ఉండేవి. కుటుంబ సభ్యులందరు సమష్టిగా విరాళాలు ఇచ్చినట్లు అమరావతి శాసనంలో పేర్కొన్నారు. సామాజిక స్థితిగతులు అనేవి ఆర్థికంగాను, కులాల ఆధారంగా నిర్ణయించేవారు సమాజాన్ని నాలుగు తరగతులుగా విభజించారు. వృత్తుల ఆధారంగానే కులాలు ఏర్పరచినారు. ఇవే నాలుగు తరగతులు. మొదటి తరగతిలో, కేంద్రపాలనలో గల అధికారులు, రాష్ట్రాల పాలకులు, జిల్లా అధికారులుగా చెప్పుకోవచ్చు. ఉదాహరణకు మహాసేనాపతి, మహాభోజ, మహారథికాలు. రెండవ తరగతిలో చేర్చతగ్గవారు. అమాత్యులు, మహాపత్ర, శ్రేష్టి (గిల్డ్) లేదా వర్తకులు, మూడవ తరగతిలో వైద్యులు, చేతి వృత్తులుగలవారు, రైతులు,నగలు చేసేవారు. ఇక చివరి, నాల్గవ తరగతిలో చేర్చతగ్గ వారు పనిచేసేవారు, నేతపనివారు, కుమ్మరులు. శాతవాహనుల కాలం నాటి శాసనాలలో వివిధ తరగతులకు చెందిన వృత్తిపనివారిని పేర్కొన్నారు. వారు హాలికులు (వ్యవసాయదారులు, రైతులు), సెరీలు (శ్రేణులు), వ్యాపారులు), గధికులు (సుగంధ ద్రవ్యం తయారు చేసేవారు) (వీరినే ఔషధాలు, రసాయనాలు తయారు చేసేవారుగా చెప్పవచ్చు), వధకులు (వడ్రంగులు), కోలికులు (నేతపనివారు), తిలపిసకారులు (నూనె ఉత్పత్తులు చేసేవారు), కమ్మరులు (ఇనుప పరికరాలు చేసేవారు). దీనికి

అదనంగా బ్రాహ్మణులు, క్షత్రియులు, వైశ్యులు, శూద్రులను సమాజంలోని నాలుగు వర్ణాలుగా చెప్పుకోవచ్చు. ఇంకా ఆర్య సంస్కృతిని సమాజంలో వ్యాప్తి చేశారు.

**3. గౌతమీ పుత్ర శాతకర్ణి విజయాలను రాయండి.**

జ. ప్రాచీన భారతదేశ చరిత్రలో ముఖ్యంగా దక్షిణాపథ చరిత్రలో శాతవాహన రాజుల్లో 23వ రాజైన గౌతమిపుత్ర శాతకర్ణి అత్యంత పరాక్రమవంతుడు, సమర్థుడు. ఇతడు సువిశాల సామ్రాజ్య నిర్మాతగా పేరు పొందాడు. ఇతడు సింహాసనాన్ని అధిష్టించే నాటికి శాతవాహన రాజ్యం అల్లకల్లోలమై, విదేశీ దాడులకు బలై ఉన్నది. ఇతడి విజయాలను నాసిక్, కార్లే శాసనాల్లో ఉన్నాయి.

గౌతమీపుత్ర శాతకర్ణి సింహాసనాన్ని అధిష్టించేనాటికే శాతవాహన రాజ్యభూభాగాలపై 'పశ్చిమక్షాత్రపులు' దండెత్తినారు. మాల్వా, సౌరాష్ట్ర ప్రాంతాలను పశ్చిమ క్షాత్రపులు పరిపాలించారు. వీరు శాతవాహన రాజ్యంపై దండెత్తి మధ్యప్రదేశ్, మహారాష్ట్ర ప్రాంతాలను ఆక్రమించారు. పశ్చిమ క్షాత్రపులను రెండు శాఖలుగా వర్గీకరించారు. వీరే క్షహరాటులు, ఖరమకులు, గౌతమీపుత్ర శాతకర్ణికి 'భూమకుడు', 'నహపాణుడు' సమకాలికులు. కర్దమాక రాజులైన 'చస్తనుడు', 'రుద్రదమనుడు' లకు శాతవాహన రాజులతో సంబంధాలు ఉన్నాయి. రుద్రమనుని వారసులు రెండో చంద్రగుప్త విక్రమాదిత్యుని కాలం వరకు పాలించారు. గౌతమీపుత్ర శాతకర్ణి సింహాసనం అధిష్టించిన తరువాత చాలా ఏండ్ల వరకు అంతరంగిక పరిపాలనా వ్యవస్థను, సైన్యాన్ని బలోపేతం చేసాడు. ఆ తరువాత క్షహరాటులతో తలపడ్డాడు. ఇతడు సింహాసనం అధిష్టించి 18వ ఏట వేయించిన 'నాసిక్ శాసనం' అతని సైనిక విజయాలను వర్ణిస్తుంది. శాతవాహన రాజ్యబద్ధ శత్రువైన సహపానుణ్ని గౌతమీపుత్ర శాతకర్ణి ఓడించాడు. నాసిక్ శాసనం ప్రకారం సహపానుని అల్లుడైన 'రుషవదత్తుడు' కూడా శాతవాహన సేనల చేతిలో పరాజితుడై చంపబడ్డాడు. గౌతమి బాలశ్రీ నాసిక్ ప్రశస్తి గౌతమీపుత్ర శాతకర్ణిని 'క్షహరాట వంశనిరవ శేషకర' (క్షరాహట వంశ విధ్వంసక) అనే బిరుదుతో వర్ణిస్తుంది. ఈ విజయం గౌతమీపుత్ర శాతకర్ణి కీర్తి ప్రతిష్టలతో పాటు, శాతవాహన రాజ్యాన్ని బలోపేతం చేసింది. గౌతమ బాలశ్రీ నాసిక్ శాసనం గౌతమీపుత్ర శాతకర్ణి శక, యవన, పహ్లవ రాజులపై విజయం సాధించినట్లు పేర్కొంటుంది. ఈ ప్రశస్తి ప్రకారం గౌతమ బాలశ్రీ కుమారుడైన శాతకర్ణి అసిక, అశోక, మూలక, సూరత, కకూర, అపరాంత, అకార, అవంతి, విదర్భ మొదలైన ప్రాంతాలకు అధిపతి. గౌతమీపుత్ర శాతకర్ణి తన పరిపాలనాకాలంలో ప్రజలకు సుస్థిర పాలన అందించాడు. ఇతనికి 'ఏకబ్రాహ్మణ', 'ఆగమనిలయ', 'క్షత్రియదర్పమాన', 'త్రిసముద్రతోయపీతవాహన', 'శాతవాహన-కుల-యశ ప్రతిష్టాపనాకార' మొదలైన బిరుదులు ఇవ్వబడ్డాయి. వర్ణాశ్రమ ధర్మాన్ని పరిరక్షించాడు. ఇతని అనంతరం, కుమారుడైన వశిష్టీపుత్ర పులోమావి సింహాసనం అధిష్టించాడు.

**4. శాతవాహనుల కాలం నాటి మతపరిస్థితులను చర్చించండి.**

జ. శాతవాహనులు సనాతన హిందూ ధర్మాన్ని గౌరవించి మతసహనం కలవారు. అన్ని మతాలను సమానంగా ఆదరించేవారు. బౌద్ధమతాన్ని చాలామంది శాతవాహన రాజులు, రాణులు పోషించి ఆదరించారు. వైదిక క్రతువులు, అంటే యజ్ఞాలు, అశ్వమేధ, రాజసూయ మొదలైన యాగాలు నిర్వహించినప్పటికీ ప్రజలకు పూర్తి మత స్వేచ్ఛను అందించారు. వైదిక దేవతలైన ఇంద్రుణ్ని, వరుణుణ్ని, వాస్తుదేవుణ్ని ఆరాధించారు. వీరి కాలానికి చెందిన హిందూ దేవాలయాలు బహు అరుదు. అద్భుతమైన శిల్పకళతో కూడిన బౌద్ధ కట్టడాలు చైత్యాలు (బౌద్ధుల ప్రార్థనాలయాలు), విహారాలు (విశ్రాంతి మందిరాలు), స్థూపాలు (సమాధులు), మాత్రం నేటికి తెలంగాణాలో

'సాక్షి'గా ఉన్నాయి. నాగార్జునకొండ, కొండాపూర్, ఫణిగిరి (నల్గొండ జిల్లా), పెద్దబంకూర్, ధూళికట్ట (కరీంనగర్) మొదలైన చోట్ల బౌద్ధమత కేంద్రాలను, కట్టడాలను చూడవచ్చు. యజ్ఞశ్రీ శాతకర్ణి సుప్రసిద్ధ 'మహాయాన బౌద్ధమత తత్త్వవేత్త అయిన "ఆచార్య నాగార్జునుణ్ని" ఆదరించాడు. ఆచార్య నాగార్జునుని నేతృత్వంలో 'మహాయాన బౌద్ధమత' శాఖ విశేషఖ్యాతి పొందింది.

## అతి స్వల్ప సమాధాన ప్రశ్నలు (2 మార్కులు)

**1. సిముఖుడు**

జ. 'సిముఖుడు' తొలి శాతవాహనుడు. ఇతను శాతవాహన వంశస్థాపకుడు. ఐక్య ఆంధ్ర ప్రాంతాలను (ఆంధ్ర, తెలంగాణ) ఇతడు పరిపాలించాడు. క్రీ.పూ. 225వ సంవత్సరంలో ఇతడు మౌర్యుల సార్వభౌమత్వం, అధికారాన్ని అంగీకరించి, వారికి సామంతుడుగా చెప్పుకున్నాడు. ఇతడు కరీంనగర్ జిల్లాలోని కోటిలింగాలకు రాజధానిగా చేసుకొన్నాడు. తరవాత ఫైరాన్ లేదా ప్రతిష్టానపురంకు (పైఠాన్, ఔరంగబాద్ జిల్లా, మహారాష్ట్ర) మార్చబడింది. తరవాత ఇతని వారసులు "ధనకడస్వామి" (ధనకటక సాములు) గా పిలవబడ్డారు.

**2. నానాఘాట్ శాసనం**

జ. నానాఘాట్ శాసనంలో ఇతని "చిత్రం" కనిపిస్తుంది. ఇటీవలి కాలంలో ఇతని నాణేలను కోటిలింగాల (కరీంనగర్ జిల్లా) ప్రాంతంలో కనుక్కొన్నారు. నాణేలపై "చిముఖ" అని ఉంది. ఇదే బహుశా "శ్రీముఖ, సిముఖ" అయి ఉండవచ్చు. మొత్తానికి "సిముఖుడు" 23 సంవత్సరాలు పరిపాలన చేశాడు.

**3. యజ్ఞశ్రీ శాతకర్ణి**

జ. శాతవాహన రాజుల్లో శ్రీ యజ్ఞశ్రీ శాతకర్ణి చివరి సుప్రసిద్ధ చక్రవర్తి. ఇతని చరిత్రను తెలుసుకోవడానికి ఆంధ్ర, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, సౌరాష్ట్ర మొదలైన ప్రాంతాల్లో, లభించిన శాసనాలు, నాణేలు ఉపయోగపడుతున్నాయి. 'క్షహరాట' వంశపాలకులలో సింహాసనం కోసం అంతర్యుద్ధం ప్రారంభమైన వెంటనే (జీవధామ, రుద్రసింహాల మధ్య) శ్రీ యజ్ఞశ్రీ శాతకర్ణి వారి రాజ్యమైన సౌరాష్ట్రపై దండెత్తి కొంకణ్ - సౌరాష్ట్ర ప్రాంతాలను ఆక్రమించి, శాతవాహన వంశ ప్రతిష్టను ఇనుమడింపచేసాడు. 'హర చరిత్ర' రచయిత బాణుని ప్రకారం శ్రీ యజ్ఞశ్రీ శాతకర్ణి బౌద్ధమత సమర్థకుడు.

**4. గుణాఢ్యుడు**

జ. గుణాఢ్యుడు తన "బృహత్ కథ"లో శాతవాహము పరిపాలన మత, భాష, సాహిత్యం గుర్తించి వ్రాయటం జరిగింది.

**5. ఆచార్య నాగార్జునుడు**

జ. బౌద్ధమత తత్త్వవేత్తలు అయిన ఆచార్య నాగార్జునుడు ఆర్యదేవుడు తమ గ్రంథాలను సంస్కృతంలో రాశారు. ఇది తత్వానికి సంబంధించిన రచనలు చేయడానికి బాగా సరిపోతుంది. ప్రాకృతం సంస్కృతంలో రాశారు.

## 6. పెద్ద బంకూర్

జ. పెద్దబంకూర్ లో అలంకరణలతో కూడిన శిల్పాలు కలవు. ఇవన్నీ శాతవాహనుల చరిత్రను అధ్యయనం చేయడానికి ఉపయోగపడుతున్నాయి. ఇంకా శాతవాహన రాజులు చిత్రకళను పోషించారు. వీటిని మనం అజంతాలోని నం. 9, 10 గుహల్లో చూడవచ్చు.

## 7. హాలుడు

జ. హాలుడు ప్రాచీన సాహిత్యంలో ప్రముఖ స్థానాన్ని పొందిన "గాథాసప్తశతి"ని రచించాడు. ఈయన అనేక మంది పండితుల ప్రశంసలు అందుకొన్నది. కవులు అతనిని "కవి వత్సలుడని" కీర్తించారు. 'ప్రాకృత సాహిత్యంలో హాలుడి రచన ప్రత్యేక స్థానం పొందింది.

## 8. నాసిక్ శాసనం

జ. గౌతమీపుత్ర శాతకర్ణి సింహాసనం అధిష్టించి 18వ ఏట వేయించిన "నాసిక్ శాసనం" అతని సైనిక విజయాలను వర్ణిస్తుంది. గౌతమి బాలశ్రీ "నాసిక్ శాసనం" గౌతమీపుత్ర శాతకర్ణి శక, యవన, పల్లవ రాజులపై విజయం సాధించినట్లు పేర్కొంటుంది.

అధ్యాయం **3**

# శాతవాహనానంతర యుగం
## (క్రీ.శ. 3 నుంచి 12వ శతాబ్ది వరకు)

### స్వల్ప సమాధాన ప్రశ్నలు (5 మార్కులు)

**1. తెలంగాణకు వేములవాడ చాళుక్యులు చేసిన సేవను వివరించండి.**

జ. వేములవాడ చాళుక్యులుగా పిలువబడిన వీరు 8శ. మధ్య భాగం నుంచి తెలంగాణాను పాలించారు. బాదామి చాళుక్యులకు సామంతులుగా ఉంటూ తర్వాతి కాలంలో రాష్ట్రకూటులకు సామంతులుగా పనిచేశారు. తూర్పు చాళుక్యులను ఓడించడంలో యుద్ధమల్లుడు రాష్ట్రకూటులకు సహాయపడి "సపాదలక్ష" దేశమును పొందాడు (1లక్ష 25 వేయిల రూపాయలు పన్నుగా వచ్చే ప్రదేశం)

వేములవాడ చాళుక్యులలో బద్దెగ, రెండవ నరసింహుడు, రెండవ అరికేసరి ప్రఖ్యాతిగాంచిన పాలకులు వేములవాడ చాళుక్యులు పాలనలో పంపకవి, సోమదేవసూరి లాంటి కవులు పోషింపబడ్డారు.

**2. చాళుక్యుల కాలంనాటి పాలనా విధానం గురించి రాయండి.**

జ. తెలంగాణ ప్రాంతంలో క్రీ.శ. 3 నుంచి 12వ శతాబ్ది మధ్య పరిపాలించిన రాజవంశాలు ఇక్ష్వాకులు, వాకాటకులు, విష్ణుకుండులు, చాళుక్యులు, రాష్ట్రకూటులు వారి సామంతుల పాలనలో పాలనావిధానం ఏకరూపంగా లేక కొన్ని మార్పులతో కొనసాగింది. ఇక్ష్వాకులు, విష్ణుకుండులు శాతవాహనుల పాలన విధానం అనుసరించారు. అయినప్పటికి అన్ని రాజవంశాలలో రాజే సర్వాధికారి. రాజరికం వంశపారంపర్యమైనటువంటిది. రాజు అధికారం సప్తాంగ సమన్వితం (రాజు, మంత్రి, రాజ్యం, కోశం, సైన్యం, మిత్రం, దుర్గం) రాజు సర్వసైన్యాధ్యక్షుడు, యుద్ధంలో స్వయంగా సైన్యాలను నడిపేవాడు. ఆడంబరంతో కూడిన రాజస్థానం, ఆ చక్రవర్తుల బలాధిక్యతకు ప్రతీక. ఆస్థానానికి సామంత ప్రభువులు, విదేశీ రాయబారులు, కవులు, వైద్యులు, జ్యోతిష్కులు, ఉన్నత పౌర, సైనిక ప్రభుత్వాధికారులు, శ్రేణుల ప్రతినిధులు హాజరయ్యేవారు.

రాజ్య వ్యవహార నిర్వహణలో రాజుకు యువరాజు తోడ్పడేవాడు. కొడుకులు లేని రాజులు తమ్ముడినో, తమ్ముడి కొడుకునో యువరాజుగా నియమించుకొనేవారు. యువరాజుని "ఉపరాజు" అని పిలిచేవారు. రాజ్యపాలనో రాజుకు సహాయంగా మంత్రులుండేవారు. మంత్రుల్లో ముఖ్యమైన వారిని మహామంత్రని పిలిచేవారు. మంత్రివర్గంలో ప్రధానమంత్రి, ఆర్థికమంత్రి, కోశాధికారి, న్యాయమంత్రి, సైన్యాధిపతి, పురోహితులుండేవారు. ఈ ఉద్యోగాలను సాధారణంగా విశ్వాసపాత్రులు శీలవంతులు, ధర్మనీతి శాస్త్రజ్ఞులైన బ్రాహ్మణులు వంశపారంపర్యంగా

నిర్వహించినట్లు కనిపిస్తుంది. క్రమంగా శూద్రులీ పదవులను ఆక్రమించసాగారు. ప్రభుత్వ పరిపాలన శాఖలుగా విభజితమై తీర్థుల ఆధీనంలో ఉండేది. ప్రాచీన నీతిశాస్త్రాల్లో పద్దెనిమిది మంది తీర్థుల పేర్లు కనిపిస్తాయి. రెండో అరికేసరి వేములవాడ శాసనంలో మహానంది విగ్రహి, తంత్రపాల, సత్రాధిపాల అనే ఉద్యోగులు బహుశా వివిధ శాఖల పర్యవేక్షకులై ఉంటారు. కాకతీయ శాసనాల్లోని బృహత్తర (72) నియోగిధిపతులు వారి వారసులని చెప్పవచ్చు.

## అతి స్వల్ప సమాధాన ప్రశ్నలు (2 మార్కులు)

**1. రెండో మాధవవర్మ గురించి రాయండి.**

జ. రెండో మాధవవర్మ (క్రీ. 440-495) విష్ణుకుండి రాజులందరిలోకీ గొప్పవాడు. ఈయన అనేక యుద్ధాలు (ఇంచుమించు వందకు పైగా) చేసి, బహుశా 'అన్ని యుద్ధాల్లోనూ విజయం సాధించి, ఒక్కొక్క విజయానికి గుర్తుగా కీసర గుట్ట పైన ఒక్కొక్క శివలింగాన్ని ప్రతిష్ఠ చేశాడు. ఈయన విజయం సాధించిన ప్రతి చోటా రామలింగేశ్వర దేవాలయాన్ని కట్టించాడు. అలా, ఈ రోజు వరకు కూడ ఈయన కట్టించిన రామలింగేశ్వర దేవాలయాలు, వేల్పూరు (గుంటూరు జిల్లా సత్తెనపల్లి తాలూకా), ఈపూరు, ఇంద్రపాలనగరం, కీసర గుట్టల్లో పూజలు అందుకొంటున్నాయి.

**2. కందూరు చోడులు, తెలంగాణకు వారు చేసిన సేవలను రాయండి.**

జ. తెలంగాణలోని నల్లగొండ, మహబూబ్ నగర్, ఖమ్మం మండలంలోని నేలకొండపల్లి ప్రాంతం, కృష్ణామండలంలోని కొండపల్లినాడు వరకు గల సువిశాలమైన భూభాగమును కందూరి చోడులు క్రీ.శ. 1040 నుంచి క్రీ.శ. 1290 వరకు సుమారు రెండువందల ఏబది సంవత్సరాలు పాలించారు. వీరి రాజధానులుగ వర్ధిల్లిన పానుగలు, కొలనుపాక పట్టణములు నల్లగొండ మండలములోను, కందూరు, కోడూరు, వర్ధమాన పురములు మహబూబ్ నగర్ మండలంలో ఉన్నవి.

**3. ముదిగొండ చాళుక్యులు**

జ. వీరు ఖమ్మం జిల్లాలోని ముదిగొండ ఖమ్మ, కొరవి ప్రాంతాలను పాలించారు వారి వంశచరిత్రను గూర్చి తెలిపేది మొగల చెరువు శాసనం ఈ వంశంలో కుసుమాయుద్ధ-4 ముఖ్యపాలకుడు

**4. కళ్యాణి చాళుక్యులు**

జ. బాదామి చాళుక్యులలోని ఒక శాఖయే కళ్యాణి చాళుక్యులు వీరు కర్ణాటకలోని కళ్యాణిని కేంద్రంగా చేసుకొని పాలించారు. ఈ వంశస్థాపకుడు తైలపుడు.

**5. విష్ణుకుండినాట తెలంగాణాకు చేసిన సేవ**

జ. తెలంగాణ ప్రాంతానికి క్రీ.శ. 4 నుండి 6 శ. మధ్య పాలించినవారు కుండినులు. విరు వాకాలుకులుకు సామమలు వారి గురించి తెలుపు శాసనాలు కీసరగుట్ట ఏలేశ్వరం గుమ్మడం శాసనాలు.

అధ్యాయం **4**

# కాకతీయ యుగం

## దీర్ఘ సమాధాన ప్రశ్నలు (10 మార్కులు)

**1. కాకతీయ గణపతిదేవుని ఘనతను వివరించండి.**

జ. గణపతిదేవుడు కాకతీయ రాజులందరిలలో గొప్పవాడు. ఇతడి కాలంలో కాకతీయ రాజ్యవైభవం అత్యున్నత శిఖరాలకు చేరుకొంది. తన తండ్రి మహాదేవుడితో పాటు గణపతిదేవుడు యాదవుల రాజధాని దేవగిరి ముట్టడిలో పాల్గొన్నాడు. యుద్ధంలో మహాదేవుడు మరణించగా బాలుడైన గణపతిదేవుడు బందీ అయ్యాడు. అన్ని అవకాశంగా తీసుకొని కాకతీయుల సామంతులు తిరుగుబాట్లు చేశారు. కాకతీయులకు విశ్వాసపాత్రుడైన సామంతుడు, సేనాని రేచర్లరుద్రుడు తిరుగుబాట్లను అణచివేసి కాకతీయ రాజ్యాన్ని కాపాడి "కాకతీయ రాజ్యస్థాపనాచార్య" అనే బిరుదు ధరించినట్లు పాలంపేట (రామప్ప) శాసనం పేర్కొంటుంది. పదకొండు మాసాల తరువాత ఏ కారణం చేతనో యాదవులు గణపతిదేవుడిని విడుదల చేశారు.

1. **వెలనాడుపై దండయాత్ర :** గణపతిదేవుడు రాజధానిలో తన స్థానాన్ని పదిలపరచుకొన్న తరువాత రాజ్య విస్తరణ కోసం దండయాత్రలు ప్రారంభించాడు. వెలనాటి పృథ్వీశ్వరుని సామంతుడైన అయ్యవంశానికి చెందిన పిన్నెచోడుడు గణపతిదేవుడిని ఎదిరించాడు. మల్యాలచౌండ, అతని కుమారుడు మల్యాల కాటయ అనే ఇద్దరు సేనానులను దాడికి పంపాడు. వీరు దివిసీమ కోటను స్వాధీనం చేసుకొన్నారు. పిన్నెచోడుడు ఓడిపోయి సంధిచేసుకొని తన ఇద్దరు కూతురులైన నారాంబ, పేరాంబలను గణపతిదేవునికిచ్చి వివాహం చేశాడు. గణపతిదేవుడు దివి ప్రాంతాన్ని తన రాజ్యంలో కలిపేయకుండా పిన్నెచోడుని తన సామంతునిగా చేసుకొన్నాడు. పిన్నెచోడుని కుమారుడైన జాయప్పను రాజధానికి రప్పించి తన కొలువులో గజసాహిణి (గజసైన్యాధ్యక్షుడు)గా నియమించాడు. గణపతిదేవుడు వెలనాటిపృథ్వీశ్వరుని పైకి మల్యాల కాటయసేనానిని పంపాడు. పృథ్వీశ్వరుడు దీవిని ఆక్రమించడానికి ప్రయత్నించగా జరిగిన యుద్ధంలలో మరణించాడు. వెలనాడు కాకతీయ రాజ్యంలో విలీనం చేయబడింది. గణపతిదేవుడు జాయప్ప సేనానిని వెలనాడుకు రాజప్రతినిధిగా నియమించాడు.
2. **దక్షిణ కళింగ యాదవులు :** గణపతిదేవుని మరొక సేనాని మల్యాల హేమాద్రిరెడ్డి వేయించిన ద్రాక్షారామం శాసనాన్ననుసరించి గణపతిదేవుడు కొలను వంశరాజులను ఓడించి, వేంగిని కాకతీయ రాజ్యంలో విలీనం చేశాడు. అనంతర గాంగరాజుల నుంచి దక్షిణ కళింగను, యాదవులనుంచి పశ్చిమ తెలంగాణ, ఉత్తర తెలంగాణను జయించాడు.

3. **దక్షిణ దండయాత్రలు :** తెలుగు చోడ పాలకుడైన మొదటి మనుమసిద్ధిని నెల్లూరు సింహాసనం నుంచి తొలగించి అతని సవతి సోదరులు నల్లసిద్ధి తరువాత తమ్ముసిద్ధి ఆక్రమించారు. గణపతిదేవుడు నెల్లూరుపై కోదండయాత్ర చేసి చోళ, సేవణ, కర్నాటక రాజ్యాల కూటమిని ఓడించి మొదటి మనమసిద్ధి కుమారుడు తిక్కభూపతిని సింహాసనంపై కూర్చోబెట్టాడు. తిక్కభూపతి మారవాడి (కడపజిల్లా) ప్రాంతాన్ని గణపతిదేవునికి దారాదతం చేశాడు. గణపతిదేవుడు కాయస్థ గంగయసాహిణిని మార్జవాడి ప్రాంతానికి తన ప్రతినిధిగా నియమించాడు.

4. **హొయసాలులపై దండయాత్ర :** క్రీ.శ. 1248లో తిక్కభూపతి మరణించగా అతని కుమారుడు రెండవ మనమసిద్ధి (వీరగండ గోపాలుడు) నెల్లూరు సింహాసనమధిష్టించాడు. కాని ఇతని సవతి సోదరుడు విజయగండ గోపాలుడు చోళులు, హొయసాలుల మద్దతుతో రెండవ మనుమసిద్ధిని తొలగించి సింహాసనాన్ని ఆక్రమించాడు. గణపతిదేవుని సైనిక సహాయం కోరుతూ రెండవ మనుమసిద్ధి తన ఆస్థానకవి తిక్కన సోమయాజిని దూతగా పంపాడు. గణపతిదేవుడు సామంతభోజుని నాయకత్వంలో కాకతీయ సైన్యాలను పంపగా అతడు నెల్లూరును ఆక్రమించాడు.

**2. కాకతీయుల పాలనా విధానాన్ని వర్ణించండి.**

జ. కాకతీయుల కాలంలో సంప్రదాయబద్ధమైన రాజరికం ఉండేది. రాజరికం వారసత్వంగా వచ్చేది. రాజే రాజ్యపాలనలో సర్వాధికారి. అన్ని అధికారాలు అతని చేతుల్లోనే ఉండేవి. అయినప్పటికి అతడు నిరంకుశుడు కాదు. కాకతీయుల ప్రజారంజకులైన పాలకులు. రాజు. ధర్మశాస్త్రాలు, సమాజంలోని సంప్రదాయాలననుసరించి పాలన చేసేవాడు. రాజుకు పాలనలో మంత్రిమండలి సహాయపడేది. మంత్రిమండలిలో మయహాప్రధానులు, మంత్రులు, అమాత్యులు, ప్రెగ్గడలు, ప్రధానులు మొదలైనవారుండేవారు. పరిపాలనను డెబ్బది రెండు నియోగాలు లేదా శాఖలుగా విభజించారు. ఈ శాఖలన్నింటిని 'బాహత్తర నియోగాధిపతి' అనే అధికారి పర్యవేక్షించేవాడు. ప్రభుత్వంలోని ఉన్నత పదవుల్లో బ్రాహ్మణులనే ఎక్కువ మందిని నియమించినప్పటికి ఇతర సామాజిక వర్గాలకు చెదిన కాయస్థ, రెడ్డి, వెలమ మొదలైన వారిని కూడా నియమించేవారు. సామర్థ్యమే ప్రాతిపదికగా నియామకాలు జరిగేవి.

1. **పరిపాలన విభాగము :** కాకతీయులు పరిపాలనా సౌలభ్యం కోసం రాజ్యాన్ని కొన్ని నాడులుగా, నాడులను స్థలాలుగా, స్థలాలను గ్రామాలుగా విభజించారు. కమ్మనాడు, పాకనాడు, సబ్బినాడు, వేంగినాడు, వెలనాడు మొదలైనవి ఆనాటి ముఖ్యమైన నాడులు. ఒక స్థలంలో 20 గ్రామాలుండేవి. గ్రామ పాలన కోసం రెడ్డి, తలారి, కరణం, పురోహిత వంటి పన్నెండుమంది ఆయగార్లు ఉండేవారు. ఆయగార్లకు వంశపారంపర్యపు 'మిరాసి' భూములుండేవి. వీరికిచ్చిన భూములపై పన్ను మినహాయింపు ఉండేది. వీరు రైతులనుంచి 'మేర' పేరుతో ధాన్యమును వసూలు చేసేవారు.

2. **సైనిక పాలన :** ఏకామ్రనాధుని ప్రతాపచరిత్ర ననుసరించి కాకతీయులు పెద్ద సైన్యాన్ని పోషించారు. వీరి సైన్యంలో గజదళం, అశ్వికదళం, పదాతిదళం ఉండేది. సేనానాయకులను గజసాహిణి, అశ్వసాహిణి, సేనాధిపతి అనేవారు. వీటిని సైన్యానికి మూడు ముఖ్యమైన అవయవాలుగా వర్ణించారు. రాజులకు "లెంక"లు అనే అంగరక్షకదళం ఉండేదని వారు తమ ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి రాజులను కాపాడేవారని మార్కోపోలో పేర్కొన్నాడు. రాజ్యరక్షణలో కోటలకు ప్రాధాన్యత ఉంది. రాజధాని వరంగల్ కోట వీటన్నింటిలో ప్రధానమైంది.

3. **నాయంకర పద్ధతి :** కాకతీయుల సైనిక విధానంలో ముఖ్యమైనది నాయంకర పద్ధతి. ఇది ఒక రకమైన భూస్వామ్యవ్యవస్థ. వీరిని బ్రాహ్మణ, రెడ్డి, వెలమ, కమ్మ, కాయస్థ మొదలైన అన్ని కులాల నుంచి తీసుకొనేవారు.

రాజుకు విధేయత చూపడం అనేది దీని ప్రధాన లక్షణం. నాయకుల లేదా సేనాధిపతుల సేవలకు ప్రతిఫలంగా నిర్ణీత సంఖ్యలో గ్రామాలను బహుమతిగా ఇచ్చేవారు. ఈ జాగీర్లను వంశపారంపర్యంగా అనుభవించేవారు. గ్రామాల నుంచి వచ్చే ఆదాయంతో నిర్ణీత సంఖ్యలో అశ్వాలను, ఏనుగులను, సైనికులను పోషించి అవసరమైనపుడు రాజుకు సహాయపడాలి. ప్రతి సంవత్సరం రాజుకు కప్పం కూడా చెల్లించాలి. కాకతీయ సైన్యంలో డెబ్బై రెండు మంది నాయంకరులు (బాహత్తర నాయకులు) ఉండేవారు. ఒక్కొక్క నాయకుడు ఒక్కొక్క దుర్గం రక్షణ చేపట్టి ప్రత్యక్షంగా రాజ్య నియంత్రణలో పనిచేసేవారు.

4. **న్యాయపాలన :** కాకతీయులు నిష్పాక్షికంగా న్యాయపాలన చేశారు. నేరస్థులను శిక్షంచడంలో ఖచ్చితంగా ఉండేవారని మార్కోపోలో పేర్కొన్నాడు. ప్రాడ్వివాకులు న్యాయపాలనలో రాజుకు తోడ్పడేవారు. న్యాయస్థానాన్ని ధర్మస్థానం లేదా ధర్మాసనం అని పిలిచేవారు. గ్రామంలో రెడ్డి, న్యాయాధికారి, తలారి శాంతిభద్రతలను కాపాడేవాడు. గ్రామంలో గ్రామసభయే న్యాయస్థానంగా వ్యవహరించేది. శిక్షాస్మృతి చాలా కఠినంగా ఉండేది. నాలుక కోయడం, అంగచ్ఛేదం, ముక్కుకోయడం, కొరడాలతో కట్టడం, మరణదండన వంటి శిక్షలుండేవి. గ్రామాల మధ్య సరిహద్దుల విషయంలో చెరువులు, కాలువల నీటి పంపకం విషయంలో వివాదాలు, ఆస్తి పంపకం, అప్పులు మొదలైనవి గ్రామంలోనే పరిష్కరింపబడేవి. రాజు ప్రాడ్వివాకుని పంపి సాక్ష్యులను విచారించి రాజు అనుమతితో తుది తీర్పును వెలువరించేవాడు.

5. **రెవిన్యూ పాలన :** రాజ్యానికి భూమిశిస్తే ప్రధాన ఆదాయ మార్గం. భూమిని సర్వే చేసేవారు. వ్యవసాయ యోగ్యమున్న భూమిని నీటి సదుపాయం గల భూమి, మెట్ట భూములని రెండు రకాలుగా విభజించారు. పంగ (ధాన్యం), పన్ను (ధనం) అనే రెండు రకాలుగా భూమిశిస్తును వసూలు చేసేవారు. శాసనాల్లో దీని 'సిద్దాయం' అని పేర్కొన్నారు. భూసారాన్ని బట్టి భూమిశిస్తును విధించేవారు. ఇది పంటలో 1/6 నుంచి 1/2 వరకు ఉండేది. అటవీ భూములపై 'పుల్లరి' అనే పన్ను విధించేవారు. కాకతీయ రాజులు, వారి సామంతులు దేవాలయలకు, బ్రాహ్మణులకు ఎక్కువగా భూదానాలు చేశారు. భూరికార్డులను నమోదు చేయడానికి కాయస్థ, కర్ణిక, లేఖక మొదలైన అధికారులను నియమించారు.

## స్వల్ప సమాధాన ప్రశ్నలు (5 మార్కులు)

**1. రుద్రదేవుడి ఘనతను పేర్కొనండి.**

జ. రెండవ ప్రోల మరణాంతరం అతని పెద్దకుమారుడైన రుద్రదేవుడు రాజైనాడు. ఇతడు గొప్ప యోధుడు. ఇతనికి దాయాగజకేసరి' అనే బిరుదు ఉంది. తన బిరుదుతో నాణేలు కూడా ముద్రించాడు. పశ్చిమ చాళుక్యుల నుంచి స్వాతంత్ర్యం ప్రకటించుకొన్న మొదటి రాజు రుద్రదేవుడు. ఇతడి విజయాలు కవి, అచితేంద్రుడు రాసిన హన్మకొండ (వేయిస్తంభాల గుడి) శాసనం (1163)లో ఉన్నాయి. కాకతీయుల స్వతంత్ర పాలనను ఈ శాసనం తెలుపుతుంది. నగునూరు (కరీంనగర్ జిల్లా) దొమ్మరాజును, పొలవాస (జగిత్యాల జిల్లా) మేదరాజును, కాలచూరి మైలగదేవుడు మొదలైన స్థానిక నాయకుల కూటమిని రుద్రదేవుడు ఓడించాడు. తన సేనాని వెల్లకి గంగాధరుడిని సబ్బినాడు ప్రాంతానికి (నగునూర్ కేంద్రం) తన ప్రతినిధిగా నియమించాడు. దక్షిణాదిన తెలుగుచోడరాజు భీముడిని, గోకర్ణుడిని, వెలనాటి చోడోదయుడిని, చాళుక్య మూడవ తైలపుడిని ఓడించాడు. రుద్రదేవుని సేనాని ఇవాంగుల బ్రహ్మిరెడ్డి వెలనాటి (వేంగి) చోళరాజు మూడవ గొంకరాజును ఓడించి ద్రాక్షారామం వరకు ఆక్రమించాడు.

రుద్రదేవుడు హైహయవంశంలోని అన్నదమ్ముల మధ్య వారసత్వ యుద్ధం (పల్నాటి యుద్ధం 1176–1182) లో జోక్యం చేసుకొని నలగామరాజుకు సైనిక సహాయం అందించాడు. వర్ధమానపురం, ధరణికోట, కొండపడమటిసీమను తన రాజ్యంలో విలీనం చేశాడు. రుద్రదేవుడి సామ్రాజ్యం తూర్పున బంగాళాఖాతం నుంచి పశ్చిమాన కల్యాణి వరకూ, దక్షిణాన శ్రీశైలం నుంచి ఉత్తరాన మాల్యవంతం వరకూ వ్యాపించింది. యాదవ రాజు జైత్రపాలుడు (జైతుగి) 1195 లో కాకతీయ రాజ్యంపై దాడి చేయగా రుద్రదేవుడు అతడిని ఎదుర్కొంటూ దురదృష్టవశాత్తు మరణించాడు.

రుద్రదేవుడు సాహిత్య కళాపోషకుడు, స్వయంగా కవి. సంస్కృతంలో నీతిసారమనే గ్రంథం రాశాడు. రుద్రదేవుడు హన్మకొండలో సుప్రసిద్ధమైన రుద్రేశ్వరాలయాన్ని నిర్మించాడు. దీనికే వేయిస్తంభాల గుడి అని పేరు. కొలని గణపతిదేవుని శివయోగసారముననుసరించి వరంగల్ నగర నిర్మాణమును రుద్రదేవుడే ప్రారంభించాడు. పానగల్ లో 'రుద్రసముద్రం'ను నిర్మించాడు.

**2. రుద్రమదేవి సాధించిన విజయాలను వివరించండి.**

జ. గణపతిదేవుడి తరవాత అతని పెద్దకూతురు రుద్రాంబ 'రుద్రమదేవ మహారాజ' అనే బిరుదు ధరించి రాజ్యానికి వచ్చింది. ఆంధ్రదేశాన్ని పాలించిన గొప్ప పాలకుల్లో రుద్రాంబ ఒకరు. వెనిస్ యాత్రికుడు మార్కోపోలో రుద్రమదేవి రాజ్యపాలనలో అసమాన ధైర్యసాహసాలను ప్రదర్శించిందని పేర్కొన్నాడు. ఆమె ఎప్పుడూ పురుష వేషంలోనే ఉండేదని, గుర్రపుస్వారి, కత్తిసాము, సైనిక శిక్షణ, రాజనీతిలో ఆరితేరి ఒక విశాల సామ్రాజ్యాన్ని పాలించడానికి అవసరమైన అర్హతలన్నీ కలిగి ఉందని పేర్కొన్నాడు. ఏకామ్రనాథుని ప్రతాపచరిత్ర ననుసరించి రుద్రమదేవి పాలనలో రెండు ముఖ్యమైన సంఘటనలు జరిగాయి. మొదటిది రుద్రమ సింహాసనానికి వచ్చిన వెంటనే తన సవతి సోదరులైన హరిహర, మురారి దేవులు తిరుగుబాటు చేసి వరంగల్ కోటను ముట్టడించారు. రుద్రమదేవి తన దౌత్యనీతితో లొంగదీసుకొని చివరకు వారికి మరణశిక్ష విధించింది. రెండవది దేవగిరి యాదవరం మహాదేవుడి దండయాత్ర. ఇతడు కాకతీయ రాజ్యంపై దండయాత్ర చేసి రాజధానిని వశపరచుకొన్నాడు. రుద్రాంబ పదిహేను రోజులు అతడిని ఎదుర్కొని ఓడించి పారద్రోలింది. కాకతీయ సైన్యాలు యాదవ సైన్యాలు వెంబడించి మొత్తంలో ధనాన్ని, అశ్వాలను బెదదకోట (బీదర్)ను స్వాధీనం చేసుకొన్నాయి. మహాదేవుడు సంధి చేసుకొని పెద్ద యుద్ధ నష్టపరిహారంగా సమర్పించాడు. రుద్రమదేవి తండ్రికి తగిన కూతురుగా గణపతి దేవుని 'రాయగజకేసరి' బిరుదును ధరించింది. రుద్రమదేవికి గోన గన్నారెడ్డి, రేచర్ల ప్రసాదిత్యుడు, కాయస్థ జన్నిగదేవుడు, ఇందులూరి అన్నయ, విరియాల సూరి వంటి విశ్వాసపాత్రులైన సేనాధిపతులు సహకరించారు.

**3. కాకతీయుల వాస్తు, శిల్పాలపై లఘు వ్యాఖ్యను రాయండి.**

జ. వేయిస్తంభాల గుడి, వరంగల్ కోటలోని స్వయంభూదేవాలయం, ఘనపురంలోని దేవాలయాలు (కోటగుళ్ళు), పిల్లలమర్రి నామేశ్వరాలయం, పానగల్ లోని పచ్చల సోమేశ్వరాలయం, మంథనిలోని గౌతమేశ్వరాలయం, నగునూరులోని దేవాలయాలు కాకతీయుల వాస్తు శిల్పాలకు పేరెన్నికగలవి. రుద్రదేవుడు 1163లో హన్మకొండలో వేయిస్తంభాల గుడిగా ప్రఖ్యాతి గాంచిన రుద్రేశ్వరాలయాన్ని నిర్మించాడు. ఇది చాళుక్య శైలిలో నిర్మించిన త్రికూటాలయం. శివుడు, విష్ణువు, సూర్యుడు ఇందులో కొలువై ఉంటారు. వరంగల్ కోటలోని స్వయంభూ దేవాలయానికి నాలుగు వైపుల గల ప్రవేశ ద్వారాలు ఆ కాలంనాటి శిల్పుల అద్భుతమైన పనితనానికి నిదర్శనం.

కాకతీయుల కాలంనాటి శిల్పకళకు పరాకాష్ట రామలింగేశ్వరాలయం. ఇది రామప్ప దేవాలయంగా ప్రసిద్ధి పొందింది. గణపతి దేవుడి సేనాని రేచర్లరుద్రుడు 1213 లో దీనిని నిర్మించాడు. ఇది ఏకమందిరం, శివుడికోసం నిర్మించబడింది. ఇది ఆరు అడుగుల ఎత్తుగల ఉపపీఠం మీద నక్షత్రాకారంలో నిర్మింపబడింది. వివిధ నాట్య భంగిమల్లో 32 మదనికా శిల్పాలు (నాగినీ శిల్పాలు) ఉన్నాయి. గోడలపై, పై కప్పులో పౌరాణిక గాథల్లోని సంఘటనలను చెక్కినారు.

**4. వరంగల్ పై ఢిల్లీ సుల్తాన్ల దండయాత్రలను పేర్కొనండి.**

జ. క్రీ.శ. 1323 లో కాకతీయ సామ్రాజ్యం పతనమై ఢిల్లీ సుల్తానేట్‌లో కలిపివేయబడింది. వరంగల్ పేరును సుల్తాన్పూర్‌గా మార్చారు. ప్రతాపరుద్రుడి పాలనలో వరంగల్ కోట రక్షకుడిగా ఉన్న నాగయ గన్నయ మాలిక్ మక్బూల్ గా పేరు మార్చి వరంగల్ లో తమ ప్రతినిధిగా నియమించారు. సుల్తానుల నిరంకుశపాలన, అణచివేత వల్ల ప్రజల జీవితం దుర్భరమైంది. ఆనాటి పరిస్థితులను మసునూరి ప్రోలయనాయకుని విలాస తామ్రశాసనం, రెడ్డిరాణి అని తల్లి కలువచేరు శాసనం వర్ణించాయి. ఒకప్పటి ప్రతాపరుద్రుని సామంతులు, నాయంకరులు, ఢిల్లీ సుల్తానేట్ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేశారు. వీరిలో ముసునూరి ప్రోలయ నాయకుడు, ప్రోలయ వేమారెడ్డి, రేచర్ల సింగమ నాయకుడు, బెండపూడి అన్నమంత్రి వంటి వారున్నారు.

## అతి స్వల్ప సమాధాన ప్రశ్నలు (2 మార్కులు)

**1. చందుపట్ల శాసనం గురించి రాయండి.**

జ. ఇటీవల చందుపట్ల (నల్లగొండ జిల్లా) లో వెలుగులోకి వచ్చిన శాసనం (నవంబర్ 27, 1289) రుద్రమదేవి, ఆమె సేనాని మల్లికార్జున నాయకుడు శివైక్యం చెందారని వారికి మోక్షం కలగాలని పువ్వుల ముమ్మడి అనే సైనికుడు స్థానిక సోమనాథ దేవునికి కొంత భూమిని దానంగా ఇచ్చినట్లు ఉంది. ఈ శాసనం రుద్రమదేవి మరణించినట్లు ధృవీకరిస్తున్నది కానీ ఎలా, ఎక్కడ చనిపోయిందో పేర్కొనలేదు.

**2. మార్కోపోలో గురించి రాయండి.**

జ. వెనిస్ యాత్రికుడు మార్కోపోలో మోటుపల్లి ఓడరేవును సందర్శించి "అక్కడ నేసిన నూలు వస్త్రాలు సాలెగూడు తీగల కంటే సన్నగా ఉన్నాయన్నాడు. ఆ వస్త్రాలను ధరించాలని కోరుకోని రాజుగాని, రాణిగాని ప్రపంచంలో లేరు" అన్నాడు. గోల్కొండ ప్రాంతంలో వజ్రాల పరిశ్రమ వృద్ధిచెందినట్లు వాటిని పోగు చేసే విధానాన్ని వర్ణించాడు. ఇంటి నిర్మాణం, కుమ్మరం, తోలు పనులు వంటివి కూడా ఉండేవి. చేతివృత్తుల వారికి వారసత్వంగా అనుభవించడానికి భూములను గ్రామసభలు కేటాయించేవి.

**3. నాయంకర పద్ధతి గురించి రాయండి.**

జ. కాకతీయుల సైనిక విధానంలో ముఖ్యమైనది నాయంకర పద్ధతి. ఇది ఒక రకమైన భూస్వామ్యవ్యవస్థ. వీరిని బ్రాహ్మణ, రెడ్డి, వెలమ, కమ్మ కాయస్థ మొదలైన అన్ని కులాల నుంచి తీసుకొనేవారు. రాజుకు విధేయత చూపడం అనేది దీని ప్రధాన లక్షణం. నాయకుల లేదా సేనాధిపతుల సేవలకు ప్రతిఫలంగా నిర్ణీత సంఖ్యలో గ్రామాలను బహుమతిగా ఇచ్చేవారు. ఈ జాగీర్లను వంశపారంపర్యంగా అనుభవించేవారు. గ్రామాల నుంచి వచ్చే ఆదాయంతో నిర్ణీత సంఖ్యలో అశ్వాలను, ఏనుగులను, సైనికులను పోషించి అవసరమైనపుడు రాజుకు సహాయపడాలి. ప్రతి సంవత్సరం రాజుకు కప్పం కూడా చెల్లించాలి. కాకతీయ సైన్యంలో డెబ్బై రెండు మంది

నాయంకరులు (బాహత్తర నాయకులు) ఉండేవారు. ఒక్కొక్క నాయకుడు ఒక్కొక్క దుర్గం రక్షణ చేపట్టి ప్రత్యక్షంగా రాజ్య నియంత్రణలో పనిచేసేవారు.

**4. రామప్ప దేవాలయం గురించి రాయండి.**

జ. కాకతీయుల కాలంనాటి శిల్పకళకు పరాకాష్ట రామలింగేశ్వరాలయం. ఇది రామప్ప దేవాలయంగా ప్రసిద్ధి పొందింది. గణపతి దేవుడి సేనాని రేచర్ల రుద్రుడు 1213 లో దీనిని నిర్మించాడు. ఇది ఏకమందిరం, శివుడికోసం నిర్మించబడింది. ఇది ఆరు అడుగుల ఎత్తుగల ఉపపీఠం మీద నక్షత్రాకారంలో నిర్మింపబడింది. వివిధ నాట్య భంగిమల్లో 32 మదనికా శిల్పాలు (నాగినీ శిల్పాలు) ఉన్నాయి. గోడలపై, పై కప్పులో పౌరాణిక గాథల్లోని సంఘటనలను చెక్కినారు.

**5. కాకతీయుల నీటి పారుదల విధానం గురించి రాయండి.**

జ. కాకతీయులు వ్యవసాయం, వర్తక వాణిజ్యాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యమిచ్చారు. అడవులను నరికించి జనావాసాలను ప్రోత్సహించారు. బీడు భూములను సాగులోకి తెచ్చారు. కాకతీయ రాజులు, రాజకుటుంబీకులు, సామంతులు, ధనవంతులు, చెరువులు, కాలువలను నిర్మించి నీటిపారుదల సౌకర్యాలను కల్పించారు. వీటిని సముద్రం, చెరువు మొదలైన పేర్లతో పిలిచేవారు. ఒక చెరువు నిండిన తరువాత మిగిలిన నీరు కింది చెరువులోకి వెళ్ళే విధంగా గొలుసుకట్టు చెరువులను నిర్మించారు. కాకతీయుల కాలంలో నిర్మింపబడిన చెరువుల్లో చౌండసముద్రం (మల్యాల చౌండ), నామసముద్రం (నామిరెడ్డి) కేసరి సముద్రం (మొదటి ప్రోలరాజు), రుద్రసముద్రం (రుద్రదేవుడు), పాకాల చెరువు (జగదలు ముమ్మడి), లక్నవరం, ఘనపురం చెరువులు (గణపతి దేవుడు) బయ్యారం, ధర్మసాగర్ చెరువులు (మైలాంబ), కుందసముద్రం (కుందమాంబ), రామప్ప చెరువు (రేచర్ల రుద్రుడు) మొదలైనవి ప్రసిద్ధమైనవి.

**6. వరంగల్ కోట గురించి రాయండి.**

జ. కాకతీయ రాజులు కళలు, వాస్తు శిల్పాలను పోషించారు. కోటలు, దేవాలయాలు, జలాశయాలను నిర్మించారు. కాకతీయుల రాజధాని వరంగల్ కోట శత్రుదుర్భేద్యమైనది. రెండుకోటలు, బయట మట్టి గోడ దాని లోపల రాతి గోడను నిర్మించారు. రాతికోటకు 45 బురుజులున్నాయి. కాకతీయుల రక్షణ నిర్మాణ పద్ధతిని ఈ కోట ఋజువు చేస్తుంది. కాకతీయులు ప్రారంభంలో పశ్చిమ చాళుక్యుల "వెసరా" వాస్తుశైలిని అనుకరించారు. తరవాత తమదైన ప్రాంతీయ సంప్రదాయాలను సృష్టించారు. దీనికే 'కాకతీయ శిల్పకళ' అని పేరు. ఉన్నత అధిష్ఠానం, కీర్తి తోరణాలు, ఎత్తైన ఆలయ శిఖరాలు, మండపాలు, నునుగు పెట్టిన శిల్పాలతో కూడిన స్తంభాలు, మండపాల చుట్టూ పిట్టగోడ, చక్కని శిల్పపు చెక్కడం గల లోకప్పులు కాకతీయ శిల్పం విశిష్ట లక్షణాలు. స్తంభాలు, ద్వార బంధాలు, వాటి పై గల రాతిదూలాలు, విగ్రహాలకు నల్ల గ్రానైట్ రాయిని ఉపయోగించారు.

**7. మాలిక్ కాఫర్ గురించి రాయండి.**

జ. అల్లాఉద్దీన్ ఖిల్జీ 1309 లో మాలిక్ కాఫర్ సేనాని నాయకత్వంలో రెండవ దాడిని పంపాడు. అల్లా ఉద్దీన్ ఖిల్జీ ఆస్థానంలోని చరిత్రకారుడు అమీర్ ఖుస్రో ప్రతాపరుద్రుడు సంధి చేసుకొని అపారమైన సంపదను, ఏనుగులను, అశ్వాలను సమర్పించుకొన్నాడని, ఇందులో ప్రపంచంలోనే విలువైన వజ్రం ఉందని పేర్కొనాడు. బహుశా ఇది కోహినూర్ వజ్రము అయి ఉండవచ్చునని కొందరి అభిప్రాయం. మాలిక్ కాఫర్ వరంగల్ నుంచి తరలించిన సంపదను వేయి ఒంటెలు కూడా మోయలేకపోయాయని అమీర్‌ఖుస్రో వర్ణించాడు.

**8. ముత్తుకూరు యుద్ధం గురించి రాయండి.**

జ. నెల్లూరు రాజ్యంలో కాకతీయుల జోక్యం కాకతీయ పాండ్య రాజ్యాల మధ్య ఘర్షణకు దారితీసింది. పాండ్యరాజు జటావర్మ సుందరపాండ్యుడు మొదట కంచి విజయగొండ గోపాలుడిపై, తరువాత కాడవ పాలకుడు కొప్పెర జింగపై దాడిచేయగా వారు అతనికి లొంగిపోయారు. నెల్లూరు, కాకతీయ రాజ్యాలకు వ్యతిరేకంగా కంచి విజయగండ గోపాలుడు, కాడవ కొప్పెర జింగడు పాండ్య సైన్యాలతో చేతులు కలిపారు. క్రీ.శ. 1262 లో 'ముత్తుకూరు' (చిత్తూరు జిల్లా) యుద్ధంలో కాకతీయ సైన్యాలు పరాజయం పొందాయి. తన విజయానికి చిహ్నంగా జటావర్మ సుందర పాండ్యుడు వీరాభిషేకం జరుపుకొన్నాడు.

**6. వీరశైవం ఉద్యమం గురించి రాయండి.**

జ. 1. భారతదేశ మత ఉద్యమాలలో వీరశైవ మతం ముఖ్యమైనది.

2. వీరిని లింగాయిత్‌లు అని మరియు వీరశైవులని కూడా పిలుస్తారు.

3. దీని స్థాపకుడు బసవేశ్వరుడు.

అధ్యాయం **5**

# కుతుబ్ షాహీలు

## దీర్ఘ సమాధాన ప్రశ్నలు (10 మార్కులు)

**1. కుతుబ్ షాహి పరిపాలన వ్యవస్థ ముఖ్య లక్షణాలను వివరించండి.**

జ. కుతుబ్ షాహి సుల్తాను ప్రజలకు మంచి, పరిపాలనను అందించారు. మీర్జా ఇబ్రహీం జుబారి రచన బసాటిన్-ఉస్-సలాటిన్ (దస్తూర్-ఉల్-అమల్) దక్కలో, ముఖ్యంగా ఆదిల్షాహి, కుతుబ్ షాహిల రాజ్యంలోని పరిపాలన స్వభావం గురించి ఉపయోగకరమైన సమాచారాన్ని అందిస్తుంది. కుతుబ్ షాహి పరిపాలన ఇరాన్ సఫావిడ్ పాలకుల పాలనా నమూనా పై రూపొందించబడింది.

1. **కేంద్ర ప్రభుత్వం :** సుల్తాన్ లేదా రాజు ప్రభుత్వానికి అధిపతి. నాడు తమను ప్రజల మొదటి సేవకులుగా భావించారు. వారు దైవదత్త సిద్ధాంతాన్ని విశ్వసించారు. సుల్తాన్లకు పరిపాలనా నిర్వహణలో కేంద్రంలో అత్యున్నత అధికారులైన మజ్లిస్-ఇ-దివాందారి అధికారి అయిన పీష్వా, మీర్-జుమ్లా (ప్రధానమంత్రి)లు సహకరించేవారు. పీష్వా, మీర్ జుమ్లా అత్యున్నత పరిపాలనా అధికారులు. సఫావిడ్ ఉద్యమ భావజాలం , షియా మత భావజాల అభివృద్ధి కోసం రెండు వ్యవస్థలు పనిచేశాయి. సుల్తాన్ అన్ని మధ్యయుగ రాజ్యాలలో మాదిరిగానే ఒక సంపూర్ణ రాచరిక వ్యవస్థ కలిగి ఉంది, ప్రజాభిప్రాయాన్ని వ్యక్తీకరించడానికి మార్గాలు లేవు. ఆయన దేవుని చిత్రం అయిన జిల్ అల్లాహ్ అని పిలిచే దైవిక హక్కును కలిగి ఉన్నాడు. రాష్ట్ర అధిపతిగా, శాసన, కార్యనిర్వాహక మరియు న్యాయవ్యవస్థ యొక్క అన్ని అంగాలకు ఆయన ముఖ్యాధికారి.

2. **ప్రాంతీయ పరిపాలన :** రాజ్యం తరఫ్‌లు లేదా ప్రావిన్సులుగా విభజించబడింది. తరఫ్ దార్ తరఫ్ అధిపతి. అబుల్ హసన్ పాలనలో ఆరు తరఫ్‌లు ఉన్నాయి. అందులో తెలంగాణ ఒకటి. అబుల్ హసన్ తానా షా పాలనలో, మొత్తం గోల్కొండ రాజ్యం 37 సర్కార్లు మరియు 517 పరాగణాలుగా విభజించబడింది.

   కర్ణాటక ప్రావిన్స్‌కు అనుభవజ్ఞులైన, విశ్వసనీయ అధికారులు నెఖ్ నామ్ ఖాన్, అక్కన్న, లింగన్న నాయకత్వం వహించారు. పోర్చుగీస్, డచ్ మరియు ఇంగ్లీష్ వంటి విదేశీ స్థిరనివాసులు లాభదాయకమైన వాణిజ్యం కారణంగా మచిలీపట్నం వంటి ఓడరేవులను శక్తివంతమైన హవల్దార్లు నియంత్రించారు.

3. **సర్కార్లు :** సర్కార్లను (జిల్లాలు) సుమి అని పిలిచేవారు. బెల్లంకొండ, వినుకొండ, నిజాంపట్నం, కొండపల్లి, మచిలీపట్నం, ఏలూరు, రాజమండ్రి మొదలైనవి జిల్లాలలో ముఖ్యమైనవి. కుతుబ్ షాహీల కాలంలో ఫర్మానాలలో, సనద్" అనే మంది స్థానిక అధికారుల యొక్క చిన్న రెవెన్యూ రైతులను వారి పేరత్లో పేర్కొన్నారు. దేశ్ పాండే,

థానేదార్ (ఒక థానాకు బాధ్యత వహించే అధికారి గతంలో ఫౌజాదార్ కింద అధికారి). దేశ్ ముఖ్, మజుందార్, కులకర్ణి (స్థల కర్ణం), మొదలైనవి.

4. **గ్రామాలు :** ముఖద్దం గ్రామానికి అధిపతి. కులకర్ణి గణాంక అధికారి దేశ్ పాండే పరగణానికి గణాంకాధికారి.

5. **రెవెన్యూ పరిపాలన :** కుతుబ్ షాహీల యుగంలో రాజ్యానికి ప్రధాన ఆదాయ వనరు భూమిశిస్తు, భూ ఆదాయాన్ని నిర్ణయించడానికి సర్కార్‌ను యూనిట్ గా తీసుకున్నారు. భూమి ఆదాయాన్ని వసూలు హక్కు వేలం పద్ధతి ద్వారా అత్యధిక వేలంపాట పాడే, వేలంపాట దారునికి ఇవ్వబడింది. గుత్తేదార్లు తమ సొంత వ్యక్తుల ద్వారా రైతుల నుంచి భూమిశిస్తు సేకరించారు. ఫలితంగా రైతు, సుల్తాన్‌ల మధ్య ప్రత్యక్ష సంబంధం లేకుండా పోయింది. పర్యవసానంగా రైతులపై పన్ను భారం పెరిగింది.

6. **సైనిక వ్యవస్థ :** కుతుబ్ షాహీలు బహమనీ సైనిక వ్యవస్థనే కొన్ని మార్పులతో అనుసరించారు. సమకాలీన చరిత్రకారులు, విదేశీ యాత్రికుల రచనల ననుసరించి కుతుబ్ షాహీలు పెద్ద సైన్యాన్ని పోషించారు. సుల్తాన్ ప్రత్యక్ష నియంత్రణలో రాజధాని గోల్కొండలో సిద్ధ సైన్యం ఉండేది. రాష్ట్రాలలో తమ అధికారులు ప్రత్యేక సైన్యాన్ని పోషించి సుల్తాన్ కు అవసరమైనపుడు సరఫరా చేసేవారు. సమకాలీన దక్కన్ రాజ్యాలతో, విజయనగర రాజులతో, మొగలాయి చక్రవర్తులతో యుద్ధాలు చేశారు. సమర్థులైన అధికారులతో సైన్యానికి శిక్షణ ఇప్పించేవారు. సైనికులకు వేతనాలకు బదులుగా జాగీర్లను ఇచ్చేవారు. సుల్తాన్ కులీ తన పాలన తొలిరోజుల్లో రాజ్యాన్ని సుసంఘటితం చేయడానికి పెద్ద సైన్యాన్ని పోషించాడు.

7. **న్యాయం :** కుతుబ్ షాహీలు హిందూధర్మశాస్త్రాలు, హిందూపండితులు, మహ్మదీయ మత పెద్దల సలహా పై న్యాయపాలన చేసేవారు. గ్రామస్థాయి నుంచే సివిల్, క్రిమినల్ వివాదాలను పరిష్కరించడానికి ఏర్పాట్లు చేశారు. న్యాయపాలనలో మహ్మదీయ మత పెద్దలు, కాజీలు, మౌల్వీలు, పండితులు సహాయపడేవారు. కుతుబ్ షాహీల న్యాయ విధానాన్ని విదేశీ యాత్రికులు సైతం మెచ్చుకొన్నారు. సుల్తాన్ మహ్మద్ కులీ కుతుబ్ షా 'దాద్ మహల్' అబ్దుల్లా కుతుబ్ షా 'అమన్ మహల్' న్యాయ మందిరాలను నిర్మించారు. సుల్తాన్ వారానికొకసారి ప్రత్యేకమైన వివాదాలను పరిష్కరించడానికి సమావేశమయ్యేవాడని ఫ్రెంచి యాత్రికుడు టావెర్నియర్ పేర్కొన్నాడు.

**2. ఇబ్రహీం కులీ కుతుబ్ షా సాధించిన విజయాలను చర్చించండి.**

జ. **1. పరిచయం :** ప్రఖ్యాత చరిత్రకారుడు హరూన్ ఖాన్ షేర్వానీ తన సుప్రసిద్ధ రచన "హిస్టరీ ఆఫ్ ది కుతుబ్ షాహి డైనాస్టి" (1974) లో ఇబ్రహీం కులీ కుతుబ్ షా మూడు దశాబ్దాల పాలన కాలంలో గోల్కొండ రాజ్యం అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందని వర్ణించాడు. గోల్కొండ రాజ్య స్థాపకుడు సుల్తాన్ కులీ కుతుబ్ యొక్క చిన్న కుమారుడు ఇబ్రహీం కులీ కుతుబ్ షా తన సోదరుడు జంషీద్ కులీ రాజకీయ కుట్రలకు ఇబ్రహీం కులీ విజయనగరానికి పారిపోయాడు. ఆళియ రామరాయల ఆధ్వర్యంలో విజయనగర ఆస్థానంలో ఆశ్రయం పొందాడు.

2. **ఇబ్రహీం కులీ కుతుబ్ షా :** జంషీద్ మరణం తరువాత జులై 1550 లో గోల్కొండకు చేరుకుని సింహాసనాన్ని అధిష్టించాడు. ఈయన మొఘల్ రాజవంశంలోనే గొప్ప పాలకుడైన అక్బర్ చక్రవర్తికి సమకాలీనుడు. ఇబ్రహీం మొఘల్ చక్రవర్తితో దౌత్య సంబంధాలను పెంచుకున్నాడు. తన సుదీర్ఘ ముప్పై సంవత్సరాల పాలనలో, దక్కనీ సుల్తాన్లు విజయనగర పాలకులతో వరుస యుద్ధాలకు నాయకత్వం వహించడానికి విస్తృతమైన ఏర్పాట్లు చేశాడు. గోల్కొండ, అహమద్ నగర్, బీజాపూర్ సుల్తానుల అదృష్టాన్ని మార్చిన రాక్షసతంగడి (క్రీ.శ. 1565) యుద్ధంలో విజయనగర సైన్యానికి వ్యతిరేకంగా దక్కన్ సుల్తాన్లు ఏకీకరణలో ఇబ్రహీం కీలక పాత్ర పోషించాడు.

3. **విజయనగర రాజ్యం :** సైన్యాన్ని బలో పేతం చేయడంలో ఇబ్రహీం యుద్ధమంత్రి ముస్తఫా ఖాన్, అధికారులు అమీర్ షా, మహ్మద్ అంజు, హుస్సేన్-బేగ్ కీలక పాత్ర పోషించారు. ఈయన కాలంలో గోల్కొండ కోట ఎత్తైన గోడలతో బలోపేతం చేయబడింది. ఈయన అనేక సరస్సులు, చెరువులను కూడా నిర్మించారు. హుస్సేన్ సాగర్ సరస్సు, ఇబ్రహీంపట్నం చెరువు ఈయన నిర్మాణాలే. వర్తక వాణిజ్యం ఈయన కాలంలో గొప్ప పురోగతి సాధించాయి.

4. **పరిపాలన :** ఇబ్రహీం కులీ కుతుబ్ షా సైన్యాధిపతి ముస్తఫాఖాన్, జగదేకరావు తిరుగుబాటును అణచివేశాడు. తిరుగుబాటుదారుడు విజయనగరానికి పారిపోయి రామరాయల దగ్గర ఆశ్రయం పొందాడు. ఇబ్రహీం కాలంలో గోల్కొండ రాజ్యం అన్ని రంగాలలో పురోగతి సాధించింది.

5. **సాహిత్య సేవ :** ఆయన స్వయనా పర్షియన్ మరియు ఉర్దూ భాషలలో అద్భుతమైన పండితుడు. ఆయన అనేక మంది తెలుగు కవులు, పండితులను పోషించారు. ఆయనను పండితులు మల్కిభరాం అని ప్రశంసించారు. ఆయన 1580 సంవత్సరంలో మరణించాడు.

**3. కుతుబ్ షాహీల వాస్తు శిల్పంపై ఒక వ్యాసం రాయండి.**

జ. కుతుబ్ షాహి సుల్తాను గొప్ప లలిత కళల పోషకులు. ముఖ్యంగా వారి ఉదారవాద పోషణలో భారి రాజభవనాలు, సమాధులు, మసీదులు, భవనాలు, అషూర్ ఖానాలు నిర్మించబడ్డాయి. వారు స్థానిక ప్రజల మతాన్ని గౌరవించారు. చార్మినార్, మక్కా మసీదు, దారుల్-షిఫా, బాద్ షాహి అషూర్ ఖాన్, మియాన్-మిష్-మసీదు, టోలి మసీదు, తారామతి బారదరి, పురాణాపూల్, హుస్సేన్ సాగర్ ట్యాంక్, హయత్ నగర్ మసీదు, ఇబ్రహీం ట్యాంక్, షేక్ పేట్ సరాయ్, మాసాబ్ ట్యాంక్, కుతుబ్ షా సమాధులు వారి వాస్తుకళా పోషణకు ఉదాహరణలు.

నాలుగు మినార్లతో నిర్మించబడిన గొప్ప భవనం చార్మినార్. దక్కన్ మరియు కుతుబ్ షాహీ యుగపు గొప్ప వాస్తు నమూనా. 1590-91 లో మహమ్మద్ కులీ కుతుబ్ షా చేత ఈ అద్భుతమైన దీర్ఘచతురస్రాకార నిర్మాణం నాలుగు గొప్ప తోరణాల పై నిర్మించబడింది. మీర్ మోమిన్ చార్మినార్ యొక్క వాస్తుశిల్పి.

కుతుబ్ షాహి సామ్రాజ్య సార్వభౌమాధికారానికి గోల్కొండ రాజధానిగా నిలిచింది. ఇది మహమ్మద్ కులీ-కుతుబ్ షా స్థాపించిన కొత్త నగరం హైదరాబాదుకు 10 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఒక కథనం ప్రకారం దీని పాత పేరు మానకల్, ఇది 1143 సంవత్సరంలో కాకతీయ యుగంలో ఒక కొండపై నిర్మించబడింది. ఈ ప్రాంతం ముసునూరి కాపయ నాయకుడి ఓటమి అనంతరం 1363 సంవత్సరంలో బహమనీ సుల్తాన్ నియంత్రణలోకి వెళ్ళింది. క్రీ.శ. 1518 వరకు గోల్కొండ బహమనీల పాలన కింద ఉండింది. సుల్తాన్ మహమ్మద్ షా బహమనీ మరణాంతరం గోల్కొండ తరఫ్‌దారి కులీ కుతుబ్‌ల్ - ముల్క్ 1518 లో స్వతంత్రం ప్రకటించుకున్నాడు. దీంతో గోల్కొండ సామ్రాజ్య ప్రధాన కేంద్రంగా మారింది. 1687 లో పతనమయ్యే వరకు ఇది రాజధానిగా నిలిచింది. 1518 నుంచి 1580 సంవత్సరాల మధ్య పాలించిన కుతుబ్ షాహీ సుల్తాను దీనిని ఏకీకృతం చేసి కొత్త గోడలు, రాజభవనాలు నిర్మించారు. ఈ కోట పెద్ద గ్రానైట్ కొండ పై ఉంది. చుట్టుపక్కల మైదాన ప్రాంతానికి 400 అడుగుల ఎత్తులో ఉంది. ఈ బృహత్తర కోటకు చుట్టూరా మూడు రాతిగోడలు కట్టబడ్డాయి. కోట బయటి గోడలో ఎనిమిది ద్వారాలు ఉన్నాయి. ఫతే దర్వాజా 13 అడుగుల వెడల్పు మరియు 25 అడుగుల ఎత్తుతో ఉంది. ఇది మందపాటి టేకు షట్టర్లతో నిర్మించబడింది. శత్రువుల నుంచి రక్షించడానికి ఇనుప పలకలతో కప్పబడి ఉంటుంది. బాలా హిస్సార్, దివాన్స్ ప్యాలెస్, జమా-మసీదు, నాగినా బాగ్, సిల్లా

ఖానా మొదలైనవి కోట లోపల ఉన్నాయి. అవి అద్భుతమైన భవనాలు. నేడు గోల్కొండ కోట తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా మారింది.

## స్వల్ప సమాధాన ప్రశ్నలు (5 మార్కులు)

**1. సుల్తాన్ మహమ్మద్ కులీ కుతుబ్ షా**

జ. ఈయన మహమ్మద్ కులీ మేనల్లుడే తరువాత ఆయన అల్లుడు అయ్యాడు. సుల్తాన్ మహమ్మద్ ప్రగాఢమైన మత విశ్వాసం గల గొప్ప పుస్తక పఠనాభిలాషి. ఈయన క్రీ.శ. 1617లో ప్రధాన మసీదు మక్కా మసీదుకు, సుల్తాన్ నగర్ భవనంకు పునాది వేశాడు. అయితే వాటి నిర్మాణం అతని జీవిత కాలంలో పూర్తి కాలేదు.

**2. మహమ్మద్ కులీ కుతుబ్ షా ఘనతను అంచనా వేయండి.**

జ. మహమ్మద్ కులీ కుతుబ్ షా ఇబ్రహీం కులీ కుతుబ్ షా కుమారుడు. ఆయన తన పదిహేనేళ్ల చిన్న వయస్సులో గోల్కొండ సింహాసనాన్ని అధిష్ఠించాడు. మధ్యయుగ దక్కన్ చరిత్రలో గొప్ప పాలకుడిగా ఆయన గుర్తుండిపోతాడు. ఆయన హైదరాబాద్, చార్మినార్, జామా మసీదు, చంద్రమహల్ నిర్మించాడు. తన పరిపాలనలో అతని పీష్వా మీర్ మోమిన్-అస్తబాదీ కీలక పాత్ర పోషించాడు. మహమ్మద్ కులీ కుతుబ్ షా మొఘల్ చక్రవర్తి అక్బర్‌తో స్నేహపూర్వక సంబంధాన్ని కొనసాగించాడు. తన రాజ్యాన్ని అంతర్గత తిరుగుబాట్లు, బాహ్య దాడుల నుంచి రక్షించడానికి ఆయన అన్ని ప్రయత్నాలు చేశాడు. కొండవీడులోని ఆయన అధికారి వెంకటపతి రాయలు నేతృత్వంలోని విజయనగర దళాల దాడులను తిప్పికొట్టాడు. ఆయన ఆదిల్షాహి సుల్తాన్ ఇబ్రహీం ఆదిల్ షాతో పెళ్ళి సంబంధాలను ఏర్పరుచుకున్నాడు. తన చెల్లెలు చాంద్ సుల్తానా (మాలిక్-ఎ-జహాన్)ను ఇబ్రహీం-ఆదిల్ షా కి ఇచ్చి పెళ్ళి చేశాడు.

మహమ్మద్ కులీ కుతుబ్ షా విజయనగర భూభాగాలపై దాడి చేసి కర్నూలు, గుత్తి, ఉదయగిరి, గండికోట, పెనుకొండలను స్వాధీనం చేసుకున్నాడు. తీరాంధ్రాలో స్థానిక పాలకులు, అధికారుల తిరుగుబాట్లను అణచివేయడంలో కూడా సుల్తాన్ విజయం సాధించాడు. అతని సైన్యాధికారి తారిఖ్ ఖాన్ అక్బర్ సైన్యానికి వ్యతిరేకంగా చాంద్ బీబీకి సహాయం చేశాడు. సోనెపట్ యుద్ధంలో (క్రీ.శ. 1597) దక్కనీ సుల్తాన్ కి సెన్యాలకు ఎదురుదెబ్బ తగిలింది. ఆయన తన ఆస్థానానికి అక్బర్ దౌత్యవేత్త మసూద్ బేగ్ ఆహ్వానించాడు. దౌత్యవేత్త అయిన మస్సోద్ బేగ్ కూడ సుల్తాన్ ఆదరణను పొంది ఆయనను సత్కరించారు. మహమ్మద్ కులీ కుతుబ్ షా పాలనలో యూరోపియన్ వాణిజ్య సంస్థలు కూడా ఆంధ్రదేశంలోకి ప్రవేశించాయి. మహమ్మద్ కులీ కుతుబ్ షా గొప్ప కవి పండిత పోషకుడు. పర్షియాకు చెందిన కవులను ఆయన స్వాగతించారు. ఆయన తెలుగు కవులను సత్కరించారు. ఆయన సామాజిక స్థిరత్వం, ఆర్థిక శ్రేయస్సు కోసం కృషి చేశాడు. తన 48 ఏళ్ళ వయస్సులో క్రీ.శ. 1642 లో మరణించాడు. హయత్ బక్ష్ బేగం ఆయన ఏకైక కుమార్తె, ఆయన తరువాత అతని అల్లుడు సుల్తాన్ మహమ్మద్ కులీ క్రీ.శ. 1612 లో సింహాసనం అధిష్టించాడు.

**3. కుతుబ్ షాహీల పోషణలో తెలుగు భాష వికాసం.**

జ. అద్దంకి గంగాధర కవి ఇబ్రహీం కులీ కుతుబ్ షా ఆస్థానంలో ఉండేవాడు. ఆయన రాసిన తపతీ సంవరణోపాఖ్యానంను సుల్తాన్‌కు అంకితం చేశాడు. ఇబ్రహీం కులీ కుతుబ్ షాను తెలుగు కవులు మల్కిభరాముడు

అని ప్రశంసించారు. నిరంకుశోపాఖ్యానం రాసిన కందుకూరి రుద్రకవి మరొక గొప్ప తెలుగు కవిని కూడా ఇబ్రహీం కులీ పోషించాడు. సుల్తాన్ చింతలపాలెం గ్రామాన్ని రుద్రకవికి అగ్రహారంగా ఇచ్చాడు. పఠాన్ చెరువును పాలించే "అమీన్ ఖాన్" అనే సామంత పాలకుడు ఇబ్రహీం కులీ సాహిత్య సేవల ద్వారా ప్రభావితమయ్యాడు. ఈ కాలానికే చెందిన పొన్నగంటి తెలగనార్య అచ్చతెలుగులో రచనలు చేశాడు. తెలుగు కవులు ఇబ్రహీం కులీ యొక్క గొప్ప లక్షణాలను, పోషణను ప్రశంసిస్తూ అనేక చాటు పద్యాలను రాశారు. అచ్చ తెలుగులో వచ్చిన మొదటి రచన అయిన 'యయాతి చరిత్రం'ను పొన్నగంటి తెలగనార్యను పోషించిన అమీన్ ఖానకు అంకితం చేయబడింది.

ఇబ్రహీం కులీ వారసుడైన మహమ్మద్ కులీ కుతుబ్ షా ఆస్థానంలో కూడా తెలుగు కవులు, పండితులు ఎంతో గౌరవం పొందారు. గణేశ పండితుడు మహమ్మద్ కులీ కుతుబ్ షా యొక్క ఆస్థాన కవి. గోల్కొండకు చెందిన రెవెన్యూ అధికారి (కర్ణం) సారంగ తమ్మయ్య కూడా మహమ్మద్ కులీ ఆస్థానంలో గొప్ప తెలుగు కవి. ఆయన 'వైజయంతి విలాసం' అనే రచన చేశాడు. ప్రసిద్ధ తెలుగు పదకర్త క్షేత్రయ్య, అబ్దుల్లా కుతుబ్ షా యొక్క సమకాలీనుడు. ఆయన కుతుబ్ షాహి సుల్తాన్ ఆస్థానాన్ని సందర్శించి ఆయనపై వెయ్యికి పదాలను వ్రాసాడు. క్షేత్రయ్య కృష్ణ జిల్లాలోని మువ్వా గ్రామానికి చెందినవాడు. అబుల్ హసన్ తానా షా కాలంలో జటప్రోలు మరియు గద్వాల సంస్థానాల పాలకులు కూడా తెలుగు కవులను పోషించారు. అబుల్ హసన్ తానా షా పాలనాకాలంలో ఖమ్మం రెవెన్యూ అధికారి కంచర్ల గోపన్న, శ్రీరాముడికి భద్రాచలం వద్ద ఒక ఆలయాన్ని నిర్మించాడు. ఆలయం నిర్మించడానికి ప్రజల డబ్బును ఖర్చు చేసినందుకు ఆయనను బంధించి ఖైదు చేశారు. ఆ రోజుల్లో శ్రీరాముడి పై గోపన్న బాగా ప్రాచుర్యం పొందిన అనేక కీర్తనలను రచించాడు. ఆయన భక్త రామదాసుగా ప్రసిద్ధి చెందాడు. ఆయన రచన దాశరథి శతకం ఒక శాస్త్రీయ రచన. పండితుల ప్రశంసలు పొందినది. ప్రజాకవి వేమన కూడా కుతుబ్ షాహి యుగానికి చెందినవాడు. తన కవితలతో వేమన ఆ కాలపు సామాజిక లోపాలను మరియు సనాతన పద్ధతులను ఖండించాడు. ఆ విధంగా కుతుబ్షాహీల ఆధ్వర్యంలో తెలుగు సాహిత్యం ఆంధ్రదేశంలోని విజయనగర కాలంలో మాదిరిగా రాజుల మరియు ప్రజల ఆదరణను పొందింది.

## 4. కుతుబ్ షాహీల కాలంనాటి ప్రజల మత పరిస్థితులు

జ. కుతుబ్ షాహీలు తమ పాలన, అధికారమంతా మెజార్టీ వర్గమైన హిందువుల మద్దతుతోనే కొనసాగుతుందని గ్రహించారు. అందుకే వారు మత సహన విధానాన్ని అనుసరించారు. ముస్లింలతో సమానంగా వారు తమ ఆస్థానాలలో, పరిపాలనలో హిందువులకు ప్రాధాన్యతనిచ్చారు. వారి పాలనలో మరొక ఆసక్తికరమైన పరిణామం ఏమిటంటే, పెద్ద సంఖ్యలో ఇరానియన్ ఆఫాకీలను దక్కన్‌కు, ముఖ్యంగా గోల్కొండ రాజ్యానికి తరలించడం, మీర్ మోమిన్–అస్త్రబాది కుతుబ్ షాహి సుల్తాన్ మహమ్మద్ కులీ కుతుబ్ షాహి ప్రధానమంత్రి అయ్యాడు. అంతేకాకుండా ఆయన హైదరాబాద్ నగర ప్రణాళిక, నిర్మాణంలో ముఖ్యమైన పాత్ర పోషించాడు. పర్షియా సఫావిడ్ పాలకులతో కుతుబ్ షాహీ సంబంధాలు మధ్య ఆసియా నుంచి హైదరాబాదు పెద్ద సంఖ్యలో వలసలను ప్రోత్సహించాయి. ఇది ప్రసిద్ధ మిశ్రమ హైదరాబాదీ సంస్కృతి యొక్క పరాకాష్టకు పునాదులు వేసింది. ఇది నేటికీ కనిపిస్తుంది.

తపతి సంవరణోపాఖ్యానం, యయాతి చరిత్ర, శుకసప్తతి మరియు హంస వింశతి వంటి తెలుగు రచనలు కుతుబ్ షాహి యుగం యొక్క సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక పరిస్థితుల గురించి వివరణాత్మక విషయాలను

అందించాయి. కుతుబ్ షాహీలు ఉదారవాద మత విధానాన్ని అనుసరించారు. మొహర్రం పండుగ షీయా రాజ్యాల ప్రత్యేక ఆకర్షణగా మారింది. కుతుబ్ షాహీ కాలంలో హైదరాబాద్ నగరంలో అనేక సంఖ్యలో అషుర్ ఖానాలు నిర్మించబడ్డాయి. భద్రాచలం లోని ప్రసిద్ధ శ్రీరామ ఆలయం కుతుబ్ షాహీ యుగం యొక్క గొప్ప హిందూ దేవాలయం. పురుషులు, మహిళలు వారి వారి అభిరుచుల కనుగుణంగా, ఆర్థిక స్థితిననుసరించి వివిధ రకాల దుస్తులు, ఆభరణాలు కొనుగోలుకు ప్రాధాన్యత ఇచ్చారు.

## అతి స్వల్ప సమాధాన ప్రశ్నలు (2 మార్కులు)

**1. గోల్కొండ గురించి రాయండి.**

జ. కుతుబ్ షాహీ సామ్రాజ్య సార్వభౌమాధికారానికి గోల్కొండ రాజధానిగా నిలిచింది. ఇది మహమ్మద్ కులీ కుతుబ్ షా స్థాపించిన కొత్త నగరం హైదరాబాదుకు 10 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఒక కథనం ప్రకారం దీని పాత పేరు మానకల్, ఇది 1143 సంవత్సరంలో కాకతీయ యుగంలో ఒక కొండపై నిర్మించబడింది.

**2. చార్ మినార్ గురించి రాయండి.**

జ. నాలుగు మినార్లతో నిర్మించబడిన గొప్ప భవనం చార్మినార్. దక్కన్ మరియు కుతుబ్ షాహీ యుగపు గొప్ప వాస్తు 'నమూనా. 1590–91 లో మహమ్మద్ కులీ కుతుబ్ షా చేత ఈ అద్భుతమైన దీర్ఘచతురస్రాకార నిర్మాణం నాలుగు గొప్ప తోరణాలపై నిర్మించబడింది. మీర్ మోమిన్ చార్మినార్ యొక్క వాస్తుశిల్పి.

**3. మక్కా మసీదు గురించి రాయండి.**

జ. మసీదులోని ప్రధాన హాల్ 67 మీటర్లు పొడవు, 54 మీటర్లు వెడల్పు మరియు 23 మీటర్ల ఎత్తులో ఉంది. మూడు వైపులా ఐదేసి ఉన్న 15 తోరణాలు పైకప్పుకు ఆధారంగా ఉన్నాయి. మెహ్రాబ్ ను అందించడానికి పశ్చిమ భాగం ఎత్తైన గోడతో కట్టబడింది. ఈ మసీదు భారతదేశంలోని పెద్ద మసీదులలో ఒకటి. ఇందులో ఒకేసారి పదివేల మంది ప్రార్థనలు చేయవచ్చు. ఈ గొప్ప మసీదు నిర్మాణంలో దాదాపు 8000 మంది మేస్త్రీలు మరియు శ్రామికులు పనిచేశారు. ఈ భారీ నిర్మాణాన్ని పూర్తి చేయడానికి 77 సంవత్సరాలకు పైగా పట్టింది. మక్కాలో తయారు చేసిన కొన్ని ఇటుకలను మసీదు యొక్క కేంద్ర వంపులో చొప్పించి మహమ్మద్ షా మసీదు నిర్మాణాన్ని పూర్తిచేయడంతో ఈ మసీదుకు మక్కా మసీదు అని పేరు వచ్చింది. గోల్కొండ రాజ్యాన్ని జయించిన తరువాత దీని నిర్మాణ పనులను ఔరంగజేబ్ 1694 లో పూర్తి చేశాడు.

**4. హయత్ భక్ష్ భేగం గురించి రాయండి.**

జ. కుతుబ్ షాహి రాజ కుటుంబ మహిళల మొత్తం చరిత్రలో, మహమ్మద్ కులీ కుతుబ్ షా యొక్క ఏకైక కుమార్తె హయత్ బక్ష్ బేగం ఒక ప్రత్యేకమైన స్థానాన్ని సంపాదించుకుంది. ఆమె ప్రజాసేవ, రాజ్య వ్యవహారాలలో పరిజ్ఞానం కలిగి ఉండేది. ఆమె మహమ్మద్–కుతుబ్ షా (ఆమె తండ్రి మేనల్లుడు)ను వివాహం చేసుకుంది. ఆమె మసాహెబా (గౌరవ ప్రదమైన తల్లి)గా ప్రసిద్ధి చెందింది. భవన నిర్మాణ కార్యకలాపాలపై చాలా ఆసక్తి చూపించింది. హయత్ నగర్ (హైదరాబాదు 16 మైళ్ళు తూర్పు) గ్రామాన్ని ఆమె 1626 సంవత్సరంలో నిర్మించింది. ఈ గ్రామంలో ఆమెచే ఒక ప్యాలెస్ మరియు మసీదు నిర్మించబడ్డాయి.

అధ్యాయం **6**

# అసఫ్ జాహీలు

## దీర్ఘ సమాధాన ప్రశ్నలు (10 మార్కులు)

**1. సాలార్‌జంగ్ సంస్కరణల గురించి రాయండి.**

జ. సాలార్‌జంగ్‌గా ప్రసిద్ధిచెందిన మీర్ తురబ్ అలీఖాన్ ముగ్గురు నిజాంలు నాసిర్-ఉద్-దౌల, అఫ్జల్-ఉద్-దౌల, మహబూబ్ అలీఖాన్ వద్ద 30 సంవత్సరాలు (1853-83) దివానుగా పనిచేశాడు. ఇతను మే 31, 1853 న నాసిర్-ఉద్-దౌల కాలంలో దివానుగా నియమించబడ్డాడు. ఈ పదవి చేపట్టక ముందు అతను మెదక్ తాలుక్ దారుగా ఉన్నాడు. 1869 లో అఫ్జల్-ఉద్-దౌల మరణం సాలాంగ్ కు బాగా కలిసి వచ్చింది. ఈ కాలంలో రాజ్యం విపత్కర పరిస్థితులలో ఉండేది. తన సంస్కరణలతో రాజ్యాన్ని అభివృద్ధి బాటలో నడిపించాడు. సాలార్‌జంగ్ అనేక సంస్కరణలు చేపట్టాడు. అవి -

1. **పరిపాలన సంస్కరణలు :** పాలనా ప్రమాణాలు మెరుగుపరచేందుకు సాలార్‌జంగ్ అనేక సంస్కరణలు చేపట్టాడు. 1855 లో ఒప్పంద రెవెన్యూ అధికారుల స్థానంలో జీతమిచ్చి తాలుక్ దార్లను (కలెక్టర్లను) నియమించాడు. 1865 లో 'జిలాందీ' విధానం ప్రవేశపెట్టాడు. దీని ప్రకారం రాజ్యాన్ని 14 జిల్లాలుగా విభజించారు. ప్రతి జిల్లా పై అవ్వల్ తాలుక్ దారు (జిల్లా కలెక్టర్)ను, అతని సహాయార్థం దోయం తాలూదారు (సబ్ కలెక్టర్)ను నియమించాడు. మూడవ శ్రేణి అధికారులను సోయుం తాలుక్ దార్లు లేదా తహాసిల్దార్లు అన్నారు. తాలుక్ దార్ల పని విధానాన్ని పర్యవేక్షించడానికి మజ్లిస్ - మాల్ గూజారి అనే పరిపాలన బోర్డును ఏర్పాటు చేశారు. కానీ ఈ పరిపాలన బోర్డు కేవలం రెండు సంవత్సరాలలోనే రద్దు చేయబడింది. 1868లో సాలార్‌జంగ్, సాదర్-ఉల్-మహాం అనే నలుగురి మంత్రులను నియమించాడు. వీరిలో ముగ్గురికి కొత్తగా ఏర్పాటు చేయబడిన పోలీస్, రెవెన్యూ, న్యాయశాఖల బాధ్యత అప్పగించబడింది. నాల్గవ మంత్రికి, విద్య, ఆరోగ్యం మొదలగు శాఖలు ఇవ్వబడ్డాయి.

2. **ఆర్థిక సంస్కరణలు :** రాజ్యాన్ని ఆర్థికంగా అభివృద్ధి చేయ్యడమే లక్ష్యంగా సాలార్‌జంగ్ సంస్కరణలు అమలు చేశాడు. అమలులో ఉన్న పన్ను విధానాన్ని రద్దు చేశాడు. ఈ విధానం వల్ల పన్ను వసూలు అధికారులు లేదా దఫ్తర్ దార్లు మాత్రమే లాభపడుతున్నారు. వారు రైతు నుంచి ప్రభుత్వానికి కట్టవలసిన పన్ను కంటే ఎక్కువ వసూలు చేస్తున్నారు. ఫలితంగా ప్రభుత్వం, రైతులు నష్టపోతున్నారు. రైతులకు, ప్రభుత్వానికి మధ్య ప్రత్యక్ష సంబంధం లేదు. అటు ప్రభుత్వం ఇటు రైతులు పన్ను వసూలు అధికారుల చేతిలో మోసపోతున్నారు. ఇది

గమనించిన సాలార్‌జంగ్ మొదట పన్ను వసూలు అధికారులను తొలగించి, పన్ను వసూలు విధానాన్ని రద్దు చేశాడు. రైతుల నుంచి పన్ను వసూలు చేయడానికి జీతమిచ్చే ప్రాతిపదికన తాలూక్‌దార్లను నియమించాడు. దాంతో రైతులు దఫ్తర్‌దార్లనే దళారుల హస్తాల నుంచి బయటపడ్డారు. ప్రభుత్వానికి వారికి మధ్య ప్రత్యక్ష సంబంధం ఏర్పడింది. రాజ్యానికి వచ్చే కచ్చితమైన ఆదాయం ఎంతో తెలుసుకోవడానికి వీలయింది.

**3. విద్యా సంస్కరణలు :** సాలార్‌జంగ్ విద్యారంగంలో అనేక సంస్కరణలను ప్రవేశపెట్టాడు. 1855 లో దారుల్-ఉల్-ఉలుమ్ ఆంగ్ల పాఠశాలను స్థాపించాడు. 1870 లో సిటీ హైస్కూల్, 1872 లో చాదర్‌ఘాట్ హైస్కూల్ స్థాపించబడ్డాయి. పబ్లిక్ వర్క్స్ శాఖకు సాంకేతిక నిపుణులను అందించడం కోసం 1870 లో ఇంజనీరింగ్ కళాశాల స్థాపన జరిగింది. 1873 లో నవాబుల పిల్లల కోసం మదరస-ఇ-ఆలియ పాఠశాల స్థాపించబడింది. రాచకుటుంబంలోని పిల్లలకోసం 1878 లో మదరస-ఇ-ఐజా అనే పాఠశాల స్థాపన జరిగింది. సాలార్‌జంగ్ పరిపాలన కాలంలో రాజ్యమంతట ఉర్దూ పర్షియన్ మరియు స్థానిక భాషలలో మొత్తం 162 పాఠశాలలు స్థాపించబడ్డాయి.

**4. న్యాయ సంస్కరణలు :** సాలార్‌జంగ్ న్యాయవ్యవస్థను చక్కగా తీర్చిదిద్దాడు. న్యాయ వ్యవస్థకు సంపూర్ణ స్వేచ్ఛ కల్పించబడింది. మున్సిఫీలు, మీర్ ఆదిల్ అనే న్యాయ అధికారులను నియమించారు. వీరు హైదరాబాదులో ఉన్న హైకోర్టు మహకామ-ఇ-సాదర్ ఆధీనంలో పనిచేస్తారు. హైకోర్టు పైన మజ్లిస్-ఇ-మురాఫా కోర్ట్ ఆఫ్ అప్పీల్ అనే న్యాయస్థానం ఏర్పాటు చేయబడింది. హైదరాబాదులో సివిల్ హైకోర్టు న్యాయస్థానం బుజుంగ్ (సీనియర్), దివానీ అదాలత్ లేదా ఖుర్ద్ (జూనియర్) లు ఏర్పాటు చేయబడ్డాయి. ఫౌజ్ దరీ అదాలత్ అనే క్రిమినల్ కోర్టు హైదరాబాదులో ఏర్పాటు చేయబడింది. మహ్మదీయ న్యాయశాస్త్ర ప్రకారం నడిచే దారుల్ ఖాజీ లేదా ఖాజీ అనే న్యాయస్థానాలు మరియు మత సంబంధ కేసులను పరిష్కరించడానికి మహాకామ-ఇ-సదరత్ అనే న్యాయస్థానాలు ఏర్పాటు చేయబడ్డాయి. అవినీతిని నిర్మూలించడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నాడు.

**5. పోలీసు సంస్కరణలు :** సాలార్‌జంగ్ పోలీసు విభాగంలో అనేక సంస్కరణలు అమలు జరిపాడు. రోహిల్లాలు, పఠాన్లతో కూడిన ప్రైవేటు పోలీస్ బలగాలను రద్దు చేసాడు. అతను మహకామా-ఇ-కొత్వాలి అనే పోలీసు విభాగాన్ని, నిజామత్ అనే పోలీసు దళాన్ని సృష్టించాడు. ఈ సిబ్బందిని రాష్ట్ర ప్రభుత్వమే నేరుగా నియమించింది. రాష్ట్రమంతటా చౌకీలు (పోలీసు స్టేషన్లు) మరియు నాకాస్ (చెక్ పోస్ట్)లను స్థాపించాడు. నగరంలో పోలీసు దళానికి కొత్వాల్ అధిపతిగా కొనసాగాడు. శాంతిభద్రతల నిర్వహణ బాధ్యత ఇతనిది. సాలార్‌జంగ్ సంస్కరణల మూలంగా నేరాల రేటు తగ్గి, శాంతి నెలకొంది.

**6. సైనిక సంస్కరణలు :** సాలార్‌జంగ్ నిజాం రాజ్యంలో వ్యవస్థీకృత సైనిక వ్యవస్థను ఏర్పాటు చేసాడు. సైన్యం కోసం 1864 లో ప్రత్యేక కార్యాలయం ఏర్పాటు చేసి, దాని పర్యవేక్షణ బాధ్యతల కోసం ఒక కార్యదర్శిని నియమించాడు. 1875 దఫ్తర్-ఏ-నజమ్ జమీయత్ (సైనిక కార్యాలయం)ను ఏర్పాటు చేసాడు. 1876 లో సైనిక కార్యదర్శి పదవిని రూపొందించాడు. సైన్యంలో నియామకాలు బాధ్యత ఇతనిదే. సైన్యానికి ఐరోపా తరహాలో ఆధునిక పద్ధతులతో శిక్షణ ఇప్పించాడు.

**7. రవాణా, ప్రజాహిత సంస్కరణలు :** నిజాం రాజ్యంలో రవాణా సౌకర్యాలు మెరుగు పరిచేందుకు సాలార్‌జంగ్ తగిన చర్యలు తీసుకున్నారు. 1870 లో మద్రాస్, బొంబాయిలను కలిపే రైల్వే లైన్ వేయబడింది. అది వాడి మరియు గుల్బర్గా గుండా వెళ్ళింది. తరువాత, వాడిని అనుసంధానించే ప్రత్యేక లైన్ వేయబడింది. చందా రైల్వే

ప్రణాళిక కూడా ఇతని కాలంలోనే ఆమోదించబడింది. 1856-57 లో కర్నూలు ద్వారా హైదరాబాద్ మరియు బొంబాయిలను కలుపుతూ టెలిగ్రాఫ్ లైన్ వేయబడింది. హైదరాబాద్ లో తపాలా విభాగం 1862లో ప్రారంభమైంది. 1871 నాటికి దాని కార్యకలాపాలు హైదరాబాద్ లోని మొత్తం దివానీ ప్రాంతాలకు వ్యాప్తి చెందాయి. జిల్లాలతో అనుసంధానం కోసం మెరుగైన రహదారి మార్గాలతో పాటుగా, అనేక వంతెనలు, కల్వర్టులు నిర్మించబడ్డాయి.

8. **ప్రభుత్వ ఉద్యోగాలు :** పరిపాలన నాణ్యతను పెంపొందించడం కోసం దేశంలోని ప్రతిభగల వారిని ప్రభుత్వ ఉద్యోగాలలోకి ఆహ్వానించాడు. సయ్యద్ హుస్సేన్ సయ్యద్ బిల్ గ్రామి మాహిబ్ హుస్సేన్, సయ్యద్ మెహిది అలీ, మోహిన్-ఉల్-ముల్క్ లాంటివారు హైదరాబాద్ రాజ్యంలో చేరి ఉన్నత పదవులు చేపట్టి, ప్రాధాన్యతను పొందారు. అఘోరనాథ చటోపాధ్యాయ గొప్ప విద్యావేత్త. మజ్లిస్-ఇ-మురాఫా-మిరా గాలిబ్ మనుమడు మిర్జా ఆషాబేగ్ ను హైదరాబాద్కు రప్పించి, అతన్ని యువరాజు మహబూబ్ అలీఖాన్‌కు శిక్షకునిగా నియమించాడు. ప్రభుత్వ ఉద్యోగుల పనితీరు అంచనావేసి ప్రతిభ ఆధారంగా పదోన్నతుల కల్పించే విధానాన్ని ప్రవేశపెట్టాడు.

ఈ విధంగా, సాలార్‌జంగ్-1 పాలనా కాలం నిజాం రాజ్య చరిత్రలో ముఖ్యమైనటువంటి ఘట్టం. ఇతని 'సంస్కరణలు హైదరాబాద్ రాష్ట్రానికి మంచి ఆర్థిక బలాన్ని ఇచ్చాయి. మొత్తం పరిపాలనా వ్యవస్థను ఏకీకృతం చేశాయి. అందుకే అతను ఆధునిక హైదరాబాద్ రాష్ట్ర వాస్తుశిల్పి అని చెబుతారు.

**2. మీర్ ఉస్మాన్ అలీఖాన్ గొప్పతనాన్ని అంచనా వేయండి.**

జ. మీర్ ఉస్మాన్ అలీఖాన్ మహబూబ్ అలీఖాన్ కుమారుడు. ఇతను 6 ఏప్రిల్ 1886 లో జన్మించాడు. 1911 లో సింహాసనం అధిష్టించాడు. తొలి సంవత్సరాల పాలనకాలంలో ఉస్మాన్ అలీఖాన్‌లో కృతనిశ్చయుడైన సంస్కర్తను చూడవచ్చు. పరిపాలన వ్యవస్థను మెరుగుపరచడానికి ఎన్నో సంస్కరణలు చేశాడు. ప్రజల స్థితిగతులను, సమస్యలను తెలుసుకోవడానికి జిల్లాలలో పర్యటించేవాడు. రాజు పర్యటన సమయంలో ధనికులు, పేదలు రాజుకు నజర్ (కానుక) సమర్పించుకోవడం పరిపాటి. ఉస్మాన్ అలీఖాన్ దానిని తప్పనిసరి చేశాడు. రాజ్యంలో దేవదాసి వ్యవస్థను నిషేధించాడు. వెట్టిచాకిరి, 'బేగర్' దూరాచారాన్ని కూడా నిషేధించాడు. అధికారులు తప్పనిసరిగా తలపాగా దస్తర్ ధరించాలని ఆదేశించాడు.

**పరిపాలన సంస్కరణలు :** 1914 నుంచి మీర్ ఉస్మాన్ అలీఖాన్ దివాను సహాయ సహకారాలు లేకుండా పరిపాలన కొనసాగించాడు. ఈ కాలంలో అన్ని రంగాలలో అభివృద్ధి జరిగింది. ఇతను పరిపాలనను ప్రజలకు చేరువ చేశాడు. పరిపాలన యంత్రాంగాన్ని నిర్మించుకోవడానికి, రాష్ట్ర ప్రణాళికలు సిద్ధం చేసుకోవడానికి అతనికి వెసులుబాటు కలిగింది. ఇతని కాలంలో జరిగిన గొప్ప పరిపాలన, మార్పు రాష్ట్ర ఆదాయాలను పునఃవ్యవస్థీకరించడం, ఆదాయ, వ్యయ పద్దులను పునర్ విభజించడం జరిగింది.

**విద్య :** నిజాం కాలంలో విద్య అత్యున్నత దశకు చేరింది. ప్రాంతీయ, ఇంగ్లీషు భాషలలో అనేక పాఠశాలలు స్థాపించబడ్డాయి. మీర్ ఉస్మాన్ అలీఖాన్ 1918, ఆగస్టు 28 న ఉస్మానియా విశ్వవిద్యాలయం ఏర్పాటుకై ఒక ఫర్మానా జారీ చేశాడు. 1400 ఎకరాల్లో ప్రస్తుతం కొనసాగుతున్నటువంటి విశ్వవిద్యాలయ భవనానికి నవాబ్ యార్ జంగ్ రూపశిల్పిగా వ్యవహరించాడు. ఈ కాలంలో స్త్రీ విద్య అభివృద్ధి చెందింది. ప్రాథమిక, ఉన్నత పాఠశాలలు స్థాపించబడ్డాయి. ప్రాథమిక విద్య ఉచితంగా గావించబడింది. ఉస్మానియా విశ్వవిద్యాలయంతో పాటు వైద్య, వ్యవసాయ, పశువైద్యశాలలు, మూడు సైన్స్ కళాశాలలు, లలిత కళల కళాశాలలు వరంగల్, గుల్బార్గా, ఔరంగబాద్‌లో స్థాపించబడ్డాయి. అనేక సంస్థలకు నిజాం విరాళాలిచ్చాడు. అటువంటి వాటిలో

బెనారస్ విశ్వవిద్యాలయం, ఆలీఘర్ విశ్వవిద్యాలయం, రవీంద్రనాథ్ ఠాగూర్ శాంతి నికేతన్ మొదలైనవి. జనానా పాఠశాల, మహబూబియా పాఠశాల, స్టాన్లీ గర్ల్స్ హైస్కూల్, హూస్సేన్ మోహల్లా మిడిల్ స్కూల్, శాలిబండ మిడిల్ స్కూల్ మదరసా-ఇ-నిజ్వాన్, హన్మకొండ గవర్నమెంట్ మిడిల్ స్కూల్ మొదలైనవి స్థాపించబడ్డాయి.

**నీటిపారుదల సౌకర్యాలు :** మీర్ ఉస్మాన్ అలీఖాన్ నీటిపారుదలరంగం ప్రాముఖ్యతను గుర్తించాడు. నవాబు అలీనవాజ్ జంగ్ ను నిజాం రాజ్య ప్రధాన ఇంజనీరుగా నియమించాడు. కృష్ణా, గోదావరి నదీజలాలను గరిష్ఠంగా వినియోగించుకొనేందుకు ఒక సమగ్ర ప్రణాళికను తయారు చేయించాడు. ఇంతకు ముందున్న చెరువులు, కాలువలకు మరమత్తులు చేయడంతో పాటుగా కొన్ని కొత్త ప్రాజెక్టులను చెరువులను నిర్మించాడు. వాటిలో ఉస్మాన్ సాగర్ (1919), హిమాయత్ సాగర్ (1927), పోచారం డ్యాం (1922) రాయంపల్లి రిజర్వాయర్ (1924), నిజాంసాగర్ ప్రాజెక్ట్ (1924-31), వైరా ప్రాజెక్టు (1923-30), డిండి ప్రాజెక్టు (1943) లు ముఖ్యమైనవి.

**పారిశ్రామికీకరణ :** నిజాం పరిపాలనాకాలంలో పారిశ్రామికీకరణ వేగంగా అభివృద్ధి చెందింది. చాలా పరిశ్రమలు స్థాపించబడ్డాయి. సింగరేణి కాలరీలు, నిజాం చెక్కర పరిశ్రమ ఆల్విన్ లోహ పరిశ్రమ, ప్రాగా టూల్స్, హైదరాబాద్ ఆస్ బెస్టాస్, వజీర్ సుల్తాన్ పొగాకు పరిశ్రమ, చార్మినార్ సిగరెట్ పరిశ్రమ, ఖార్కానా జిందాతిలస్మాత్ పరిశ్రమ, కాలండర్ కేబుల్ పరిశ్రమ, కుటీర పరిశ్రమలు, కాగితం పరిశ్రమ, వస్త్ర పరిశ్రమ, దివాన్ బహదూర్ రావుగోపాల్ మిల్స్ (డిబిఆర్ మిల్స్), ఆజం జాహీ మిల్స్, రసాయన ఔషధాల పరిశ్రమలు స్థాపించబడ్డాయి. వీటన్నింటివల్ల ఉద్యోగిత లభించడమే కాకుండా రాజ్య ఆదాయం పెరిగింది.

## స్వల్ప సమాధాన ప్రశ్నలు (5 మార్కులు)

**1. నిజాం-ఉల్-ముల్క్ గురించి రాయండి.**

జ. హైదరాబాదు రాజ్య స్థాపకుడైన నిజాం-ఉల్-ముల్క్ అసలు పేరు మీర్ కమురుద్దీన్. ఆరేళ్ళ వయస్సులో ఇతను ఔరంగజేబ్ చక్రవర్తి కొలువులో మునసబ్ దార్‌గా నియమింపబడ్డాడు. చక్రవర్తి ఇతనికి చిన్-ఖిలిచ్‌ఖాన్ అనే బిరుదును ప్రధానం చేశాడు. అంటే 'కుర్ర కత్తి వీరుడు' అని అర్థం. ఔరంగజేబ్ మరణానంతరం మొఘల్ సింహాసనం అధిష్ఠించిన ఫారూఖ్ సియర్ ఇతనిని వైశ్రాయిగా నియమించడమేకాక 'నిజాం-ఉల్-ముల్క్ ఫతేజంగ్' అనే బిరుదును ఇచ్చాడు. చిన్-ఖిలిచ్-ఖాన్ సయ్యద్ సోదరులను అణచడంలో మొఘల్ చక్రవర్తి మహ్మద్ షాకు సహాయపడడం వల్ల చక్రవర్తి ఇతనని ప్రధానిని చేశాడు. కాని ఈ పదవిలో ఇతను కొంతకాలం మాత్రమే ఉన్నాడు. అనంతరం మొఘల్ చక్రవర్తి మహ్మద్ షా చేత దక్కన్ గవర్నర్‌గా నియమింపబడిన ముబారిజ్ ఖాన్‌ను 1724లో బీరార్ వద్ద 'షక్కర్ ఖేడ' యుద్ధంలో ఓడించి దక్కన్ సుభాను హస్తగతం చేసుకొన్నాడు. మొఘల్ చక్రవర్తి అతని విజయాన్ని, స్వతంత్రాన్ని గుర్తించి 'అసఫ్' అని బిరుదు ప్రధానం చేశాడు. నిజాం దక్కన్‌లోని ఆరు సుభాలు బీరార్, బీజాపూర్, బీదర్, ఔరంగబాదు, ఖాందేష్, హైదరాబాదులపై తనను అధికారంగా ప్రకటించుకొని ఔరంగబాదు రాజధానిగా పరిపాలన చేశారు. నిజాం ఉల్ ముల్క్ తన పాలనా కాలంలో మురారాలతో ఘర్షణ పడ్డాడు. ఇతను 1728లో జరిగిన పాల్కేడ్ యుద్ధంలో పీష్వా బాజీ రావు చేతిలో ఓడిపోయి, వారికి దక్కన్ లో చౌత్, సర్దేశ్ ముఖి పన్నులు వసూలు చేసుకొనే అధికారం కల్పించాడు. నిజాం-ఉల్-ముల్క్ గొప్ప కవి. "షాకిర్" (సంతృప్తుడు) అనే కలం పేరుతో కవితలు రాసేవాడు. కత్తిని, కలాన్ని పట్టడంలో ప్రవీణుడు. నిజాం 21, మే 1784 లో తన డెబ్బై ఎనిమిదవ యేట మరణించాడు.

**2. నిజాం అలీఖాన్ గురించి రాయండి.**

జ. నిజాం అలీఖాన్, నిజాం-ఉల్-ముల్క్ నాల్గవ కుమారుడు. ఇతను తన సోదరుడు సలాబత్ జంగ్ ను తొలగించి రాజ్యాన్ని ఆక్రమించాడు. 1806 లో నిజాం అలీఖాన్ ఫ్రెంచ్ ప్రాబల్యాన్ని వ్యతిరేకించాడు. రాష్ట్ర రాజధానిని ఔరంగబాద్ నుంచి హైదరాబాదు మార్చాడు. 1765 లో బెంగాల్ కు గవర్నర్ గా వచ్చిన రాబర్ట్ క్లైవ్, మొఘల్ చక్రవర్తి షాఆలమ్ సహాయంతో ఉత్తర సర్కారులను తమకు ఆధీనం చేసేటట్లుగా ఒక ఫర్మానా చేయించుకొన్నాడు.

బ్రిటిష్ వారికి, నిజాంకు మధ్య 1766 లో ఒప్పందం కుదిరింది. ఫలితంగా శ్రీకాకుళం, రాజమండ్రి, ఏలూరు, ముస్తఫానగర్, గుంటూరు అనే అయిదు ఉత్తర సర్కారులు బ్రిటీష్ వారి ఆధీనంలోకి వచ్చాయి. 1767లో మరాఠులతో జరిగిన ఖర్దా యుద్ధంలో నిజాం ఓడిపోయి నల్దుర్గ్, అహ్మద్ నగర్, దౌలతాబాదు, బుర్హాన్పూర్, బీజాపూలను మరాఠులకు వదులుకోవలసి వచ్చింది. 1790 లో మైసూర్ రాజు టిప్పుసుల్తాన్ కు వ్యతిరేకంగా నిజాం, మరాఠా, ఈస్టిండియా కంపెనీ ఈ ముగ్గురు కలిసి త్రైపాక్షిక కూటమిగా ఏర్పడి, 1790-92 లో టిప్పుసుల్తాన్‌ను మూడవ మైసూర్ యుద్ధంలో ఓడించారు. నష్టపరిహారంలో భాగంగా నిజాంకు గుత్తి, కడపతో పాటు కోటి రూపాయలు లభించాయి, అంతేకాక ఈస్టిండియా కంపెనీ తన సైన్యాన్ని నిజాం ఖర్చుపై హైదరాబాదులో ఉంచడానికి అంగీకరించింది. నాల్గవ మైసూర్ యుద్ధానంతరం నిజాంతో 1800 సంవత్సరం అక్టోబర్‌లో బ్రిటిష్ వారు మరొక సంధి చేసుకొన్నారు. తన రక్షణ కోసం బ్రిటిష్ వారు చేస్తున్న ఈ ఒప్పందాన్ని నిజాం తప్పనిసరై ఒప్పుకోవలసి వచ్చింది. దీనినే 'సైన్యసహకార ఒప్పందం' అన్నారు. ఈ ఒప్పంద షరతుల ప్రకారం హైదరాబాదులో కంపెనీ సైన్యం శాశ్వతంగా ఉంటుంది. ఈ సైనిక పోషణ నిమిత్తం నిజాం తాను మైసూరు యుద్ధంలో పొందిన ప్రాంతాలతోపాటు కర్నూలు, ఆదోని, అనంతపురం, బళ్ళారి మొదలగు ప్రాంతాలను బ్రిటీష్ వారికి దత్తత ఇచ్చారు. ఈ మండలాలనే దత్త మండలాలు అని, ప్రస్తుతం రాయలసీమ అని అంటున్నారు. నిజాం అలీఖాన్ 1803లో మరణించాడు. అనంతరం అతని కుమారుడు సికిందర్ ఝా సింహాసనం అధిష్టించాడు.

**3. మీర్ మహబూబ్ అలీఖాన్ గురించి రాయండి.**

జ. అఫ్జల్-ఉద్-దౌలా మరణం నాటికి మహబూబ్ అలీఖాన్ రెండున్నర సంవత్సరాల బాలుడు. ఇతను 18, ఆగష్టు 1866 న జన్మించాడు. రాకుమారుని సంరక్షణార్థం సాలార్‌జంగ్ తో పాటు అమీర్-ఇ-కబీర్, సాలార్‌జంగ్ (మీర్ లాయక్ అలీ), నరేంద్ర బహదూర్లతో కూడిన రాజప్రతినిధి సభను ఏర్పాటు చేశారు. మీర్జా గాలిబ్ మనుమడు మీర్జా ఆషా బేగ్ ను శిక్షకుడిగా నియమించారు. 1884 లో తనకు పద్దెనిమిది సంవత్సరాలు నిండిన అనంతరం మహబూబ్ అలీఖాన్ అధికారాన్ని స్వీకరించారు. అతని పరిపాలనలోని ముఖ్యాంశం కౌన్సిల్ ఆఫ్ స్టేట్స్ లేదా క్యాబినేట్ కౌన్సిల్ ఏర్పాటు. సంవిధానబద్ధమైన క్యాబినేట్ కౌన్సిల్ ను 'ఖానున్ చా-ఇ-ముఠబాక్' అన్నారు. ఇది ప్రధాని, వివిధ శాఖల మంత్రుల, సచివాలయ విధులను తెలియజేస్తుంది. చట్టాల నిర్మాణం కోసం 1893 లో దివాను అధ్యక్షునిగా, పందొమ్మిది మంది సభ్యులతో కూడిన ఒక లెజిస్లేటివ్ కౌన్సిల్ ఏర్పాటు చేయడమైంది. దీనితో పరిపాలన వ్యవస్థలో మార్పులు వచ్చాయి.

రెవిన్యూ పరిష్కారాలపై దృష్టి సారిస్తూ మహబూబ్ అలీఖాన్ పరిపాలనా సంస్కరణలు చేపట్టాడు. హైదరాబాద్లో నూలు పరిశ్రమ స్థాపించాడు. నీటి పారుదల వసతులను అభివృద్ధి చేశాడు. పాత చెరువులను మరమ్మత్తు చేయించాడు. ఆరోగ్య సంరక్షణ, తాగునీటి వసతులు కల్పించాడు. రైల్వేలను, పన్ను వసూలు శాఖను బలపరిచాడు. దేశీ పరిశ్రమలను ఏర్పరచి వర్తక వాణిజ్యాలను ప్రోత్సహించాడు. వీటి అన్నింటి వల్ల ఆర్థికాభివృద్ధి జరిగి

ఆదాయం పెరిగింది. ఇతని పరిపాలనాకాలంలో విద్యకు ప్రత్యేక శ్రద్ధ ఇవ్వబడింది. రాజ్యమంతటా పాఠశాలలు స్థాపించబడ్డాయి. రెవెన్యూ, పోలీసు, న్యాయశాఖలు ఆధునిక రీతిలో సంస్కరించబడ్డాయి. 1905 లో దివాన్ కిషన్ పర్షాద్ రాజ్యాన్ని నాలుగు సుబాలుగా విభజించాడు. అవి వరంగల్ సుబా, మెదక్ సుబా, గుల్బర్గా సుబా మరియు ఔరంగబాద్ సుబా పరిపాలన చాలా సులభతరమైంది.

**4. పోలీస్ చర్య గురించి రాయండి.**

జ. బ్రిటిష్ వారు భారతదేశాన్ని 1947 లో, విడిచిపెట్టినప్పుడు, స్వదేశీ సంస్థానాధీశులకు భారతదేశం లేదా పాకిస్తాన్లో చేరటానికి లేదా స్వతంత్రంగా ఉండటానికి బ్రిటీష్ వారు అవకాశం ఇచ్చారు. 1947 లో నాటి భారత హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్, చివరి నిజాం ఉస్మాన్ అలీఖాన్ ను భారతదేశంలో చేరమని అభ్యర్థించినప్పటికీ అతను నిరాకరించాడు. బదులుగా, అతను 15 ఆగష్టు 1947 ను హైదరాబాదు స్వతంత్ర దేశంగా ప్రకటించాడు. అంతేకాకుండా పాకిస్తాన్ సహాయంతో హైదరాబాద్ ఆయుధాలు సమకూర్చుకోవడాన్ని భారత ప్రభుత్వం తీవ్రంగా పరిగణించింది. సర్దార్ పటేల్ స్వతంత్ర హైదరాబాద్ ఆలోచనను "భారతదేశ నడిబొడ్డున పుండు"గా అభివర్ణిస్తూ శస్త్రచికిత్స ద్వారా తొలగించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డాడు. చివరకు, తప్పని పరిస్థితులలో సర్దార్ వల్లభాయ్ పటేల్ హైదరాబాద్ పై పోలీసు చర్యను ప్రారంభించాడు. దాని సాంకేతిక నామం "ఆపరేషన్ పోలో", సాధారణంగా "పోలీస్ యాక్షన్"గా పిలుస్తారు. ఇది కేవలం ఐదు రోజుల ఆపరేషన్ మాత్రమే. సెప్టెంబర్ 13, 1948 లో ప్రారంభమైన ఈ పోలీసు చర్య 17, సెప్టెంబర్ 1948 వరకు కొనసాగింది. భారత సైన్యం శక్తివంతమైన నిజాం రాష్ట్రాన్ని స్వాధీనం చేసుకుంది. దీంతో హైదరాబాద్ రాష్ట్రం భారత యూనియన్‌లో విలీనం చేయబడింది.

## అతి స్వల్ప సమాధాన ప్రశ్నలు (2 మార్కులు)

**1. రెండో కర్నాటక యుద్ధం గురించి రాయండి.**

జ. ఫ్రెంచ్ వారు ముజఫర్ జంగ్‌ను తనచేతిలో ఉంచుకొని హైదరాబాద్‌లో తమ బలగాలను ఉంచారు. కాని ముజఫర్ జంగ్ హత్య గావించబడడంతో ఫ్రెంచ్ గవర్నర్ బుస్సీ సలాబత్ జంగ్‌ను సింహాసనంపై నిలిపాడు. ఈ విధంగా ఫ్రెంచి, బ్రిటీష్ వారు నిజాం ఉల్ ముల్క్ మరణం తరువాత జరిగిన వారసత్వ పోరును తమ సామ్రాజ్య విస్తరణకు ఉపయోగించుకున్నారు. ఫలితంగా రెండో కర్ణాటక యుద్ధం (1748-1756) సంభవించింది.

**2. దత్త మండలాలు గురించి రాయండి.**

జ. సైనిక పోషణ నిమిత్తం నిజాం తాను మైసూరు యుద్ధంలో పొందిన ప్రాంతాలతో పాటు కర్నూలు, ఆదోని, అనంతపురం, బళ్ళారి మొదలగు ప్రాంతాలను బ్రిటీష్ వారికి దత్తత ఇచ్చారు. ఈ మండలాలనే దత్త మండలాలు అని, ప్రస్తుతం రాయలసీమ అని అంటున్నారు. నిజాం అలీఖాన్ 1803 లో మరణించాడు. అనంతరం అతని కుమారుడు సికిందర్ ఝా సింహాసనం అధిష్టించాడు.

**3. రస్సల్ బ్రిగేడ్**

జ. బ్రిటిష్ వారి సైనిక పోషణ వల్ల సైనిక వ్యయం బాగా పెరిగింది. 1811 లో రెసిడెంట్ గా వచ్చిన హెన్రీ రస్సెల్ నిజాం రాజ్య పరిస్థితిని అదుపు చేయడం కోసం సంస్కరణలు చేశాడు. సైన్యాన్ని సంస్కరించాడు, నిజాం సరిహద్దు ప్రాంతంలోని పిండారీలు, బిల్లులు, స్థానిక జమీందారుల దోపిడిని అరికట్టారు. అతని సూచనల ప్రకారం 1811 లో నూతన సైన్యం ఏర్పడింది. దీన్ని "రస్సెల్ బ్రిగేడ్" లేదా "హైదరాబాదు కంటింజంట్" అన్నారు.

## 4. బీరార్ అప్పగింత

జ. హైదరాబాద్ కంటింజంట్ పోషణార్థం నిజాం ప్రభుత్వం అరవైనాలుగు లక్షల రూపాయలు కంపెనీ వద్ద అప్పు తీసుకున్నది. బ్రిటీష్ గవర్నర్ 31, డిసెంబర్ 1850 లోపున అప్పుతీర్చివేయాలని నిజాంపై ఒత్తిడి తెచ్చాడు. నిజాం సొంత డబ్బు, నగలతో సగం అప్పు తీర్చి మిగతా సగం పైకం సంవత్సరానికి ఇస్తానని వాగ్దానం చేశాడు. కానీ ఈ వాగ్దానాన్ని నిలుపుకోలేకపోయాడు. దానితో 21, మే 1853 న ఈస్టిండియా కంపెనీ నిజాంతో బలవంతంగా ఒక ఒప్పందం చేసుకుంది. ఈ ఒప్పందం ప్రకారం బీరార్ జిల్లాలైన దాశివ (ఉస్మానాబాద్), రాయచూర్ అంతర్వేది ఈస్టిండియా కంపెనీ వశమైంది.

## 5. ఉస్మానియా విశ్వవిద్యాలయం

జ. నిజాం కాలంలో విద్య అత్యున్నత దశకు చేరింది. ప్రాంతీయ, ఇంగ్లీషు భాషలలో అనేక పాఠశాలలు స్థాపించబడ్డాయి. మీర్ ఉస్మాన్ అలీఖాన్ 1918, ఆగస్టు 28 న ఉస్మానియా విశ్వవిద్యాలయం ఏర్పాటుకై ఒక ఫర్మానా జారీ చేశాడు. 1400 ఎకరాల్లో ప్రస్తుతం కొనసాగుతున్నటువంటి విశ్వవిద్యాలయ భవనానికి నవాబ్ యార్ జంగ్ రూపశిల్పిగా వ్యవహారించాడు. ఈ కాలంలో స్త్రీ విద్య అభివృద్ధి చెందింది. ప్రాథమిక, ఉన్నత పాఠశాలలు స్థాపించబడ్డాయి. ప్రాథమిక విద్య ఉచితంగా గావించబడింది. ఉస్మానియా విశ్వవిద్యాలయంతో పాటు వైద్య, వ్యవసాయ, పశువైద్యశాలలు, మూడు సైన్స్ కళాశాలలు, లలిత కళల కళాశాలలు వరంగల్, గుల్బార్గా, ఔరంగబాద్ లో స్థాపించబడ్డాయి.

## 6. సైన్య సహకార ఒప్పందం

జ. నాల్గవ మైసూర్ యుద్ధానంతరం నిజాంతో 1800 సంవత్సరం అక్టోబర్ లో బ్రిటిష్ వారు మరొక సంధి చేసుకొన్నారు. తన రక్షణ కోసం బ్రిటిష్ వారు చేస్తున్న ఈ ఒప్పందాన్ని నిజాం తప్పనిసరై ఒప్పుకోవలసి వచ్చింది. దీనినే 'సైన్యసహకార ఒప్పందం' అన్నారు. ఈ ఒప్పంద షరతుల ప్రకారం హైదరాబాదులో కంపెనీ సైన్యం శాశ్వతంగా ఉంటుంది.

అధ్యాయం **7**

# సామాజిక - సాంస్కృతిక, రాజకీయ చైతన్యం

## స్వల్ప సమాధాన ప్రశ్నలు (5 మార్కులు)

**1. తెలంగాణలోని గ్రంథాలయ ఉద్యమం గురించి రాయండి.**

జ. తెలంగాణలో జరిగిన సామాజిక ఉద్యమాలలో గ్రంథాలయోద్యమం మొదటిది. అక్షరాస్యతను, విజ్ఞానాన్ని వ్యాప్తి చేయటంలో గ్రంథాలయాలు ముఖ్యమైన పాత్ర నిర్వహించాయి. హైదరాబాద్ రాష్ట్రంలో అనేక గ్రంథాలయాలు స్థాపించబడ్డాయి. గ్రంథాలయాలను విజ్ఞాన కేంద్రాలుగా అభివర్ణించవచ్చు. కాని నిజాం ప్రభుత్వం గ్రంథాలయాలను ప్రోత్సహించేది కాదు. అధికారులు కూడా అధికార భాషకాని తెలుగులో గ్రంథాలయాల ఏర్పాటుకు తోడ్పడేవారు కాదు. గ్రంథాలయ స్థాపనతో ప్రభుత్వ ఆగ్రహానికి గురై చెరసాల జీవితం గడిపినవారు బహుశా తెలంగాణలోనే కనిపిస్తారు. అనేక నిర్బంధాలను, నిషేధాలను తట్టుకొని స్థాపించబడిన గ్రంథాలయాలు ప్రజలలో చైతన్యం తీసుకురావటానికి అహర్నిశలు కృషి చేశాయి.

తెలంగాణలో మొదటి గ్రంథాలయం సికింద్రాబాద్ లో సోమసుందర మొదలియార్ స్థాపించాడు. 1872 లో ముదిగొండ శంకరాచార్యులు శంకరమఠంలో “శంకరానంద” గ్రంథాలయాన్ని, సికింద్రాబాద్లో “సార్వజనీన” గ్రంథాలయాన్ని స్థాపించాడు. ముల్లా అబ్దుల్ ఖయ్యూం 1892 లో “అసఫియా స్టేట్ సెంట్రల్ లైబ్రరీ” స్థాపించాడు. ఇందులో అరబ్బి, పర్షియన్, ఉర్దూ, ఆంగ్ల, సంస్కృత గ్రంథాలు ఉండేవి.

గ్రంథాలయ ఉద్యమానికి ఆద్యుడు, గ్రంథాలయ పితామహుడు కొమర్రాజు లక్ష్మణరావు. ఇతడు హైదరాబాద్ సుల్తాన్ బజార్ లో 1901 లో “శ్రీకృష్ణ దేవరాయాంధ్ర భాషా నిలయం” స్థాపించాడు. తెలుగు భాషను అభివృద్ధిపరచడం దీని ప్రధాన ఉద్దేశం. ఇది సారస్వత, సాంస్కృతిక పునరుజ్జీవనానికి, గ్రంథాలయ ఉద్యమానికి చేయూత నిచ్చింది. వరంగల్ జిల్లా హనుమకొండలో 1904 లో “రాజ రాజ నరేంద్ర ఆంధ్ర భాషా నిలయం” ఏర్పాటు చేయబడింది. శ్రీపాద దామోదర సాత్వలేకర్, కేశవరావు కోరాట్కర్లు 1901 లో సుల్తాన్ బజార్ లో ఒక మరాఠీ గ్రంథాలయాన్ని స్థాపించారు. ఇది మరాఠీ భాషాభివృద్ధికి దోహదపడింది. 1905 లో సికిందరాబాద్ లో ప్రారంభమైన ‘ఆంధ్ర సంవర్ధినీ గ్రంథాలయం’ మేదో చైతన్యానికి దోహదం చేసింది. ఆధునిక విద్యను, విజ్ఞానాన్ని అభివృద్ధిపరిచే ఉద్దేశంతో కొమర్రాజు లక్ష్మణరావు, రావిచెట్టు రంగారావులు గ్రంథాలయోద్యమంలో భాగంగా హైదరాబాద్ లో 1906 లో “విజ్ఞాన చంద్రికా మండలి” గ్రంథాలయాన్ని స్థాపించారు. ఈ మండలి ఆధ్వర్యంలో రచయితలను ప్రోత్సహించుటకు నవలల పోటీలను నిర్వహించింది. తెలుగు భాషలో చరిత్ర, సాహిత్యం ,

వ్యాకరణం, జీవ వృక్ష, భౌతిక, రసాయన మొదలైన శాస్త్రాలలో పుస్తకాలను ప్రచురించి విజ్ఞానవ్యాప్తికి తోడ్పడింది. 1910 లో ఖమ్మంలో "ఆంధ్రభాషానిలయం", 1913 లో వరంగల్ జిల్లా మడికొండలో 'ప్రతాపరుద్ర ఆంధ్ర భాషా నిలయం', 1918 లో రెడ్డి హాస్టల్ గ్రంథాలయం స్థాపించబడ్డాయి.

**3. భాగ్యరెడ్డి వర్మ నాయకత్వంలో జరిగిన సాంఘిక సంస్కరణ ఉద్యమంపై ఒక లఘు వాఖ్య రాయండి.**

జ. భాగ్యరెడ్డి వర్మ 1888 లో హైదరాబాద్ లో రంగమాంబ, మాదరి వెంకయ్య దంపతులకు జన్మించాడు. ఇతని అసలు పేరు భాగయ్య, ఇతని గురువు ఇతని పేరును భాగ్యరెడ్డిగా మార్చాడు. చిన్నతనంలోనే ఇల్లు వదిలి వెళ్ళిపోయి కాథలిక్ చర్చ్ కుటుంబానికి సన్నిహితంగా ఉంటూ టెన్నిస్ బాల్ బాయ్‌గా చేరాడు. తర్వాత ఎలక్ట్రీషియన్ గా పనిచేశాడు. ఇతడు కొంత కాలం బ్రహ్మసమాజం, ఆర్య సమాజంలో చేరి పనిచేశాడు. 1931 లో ఆర్య సమాజీకుడైన బాజీ కృష్ణారావు అతని సేవలకు గుర్తుగా "వర్మ" అనే బిరుదును ఇచ్చాడు. ఇతడు ఆది హిందువులే ఈ దేశమూల పురుషులని, అగ్రవర్ణాలవారైన ఆర్యులు విదేశీయులని, మూల వాస్తులైన తమను అణచి వేస్తున్నారని ప్రచారం చేశాడు. ఇతడు దళితులను జాతీయ స్థాయిలో ఆది హిందువులని, రాష్ట్ర స్థాయిలో ఆది ఆంధ్రులని సంబోధించాలని ప్రచారం చేశాడు. ఇతడు 1906 లో "జగన్ మిత్ర మండలి"ని స్థాపించి దీని ద్వారా మాల – జంగాల చేత, హరిదాసుల చేత, హరికథలు సాంస్కృతిక ప్రదర్శనలు ఇప్పించి అస్పృశ్యత నిర్మూలనకు కృషి చేశాడు. ఇతడు కుల వ్యవస్థను వ్యతిరేకించి బుద్ధుని బోధనలను అనుసరించాడు. జగన్ మిత్రమండలి వారు వైశాఖ పౌర్ణమినాడు బుద్ధ జయంతిని జరిపేవారు. దీనితోపాటు "నందసార్, చోక్ మేళా" వంటి ఉత్సవాలు నిర్వహించి దళితుల్లో కుల వ్యవస్థ భావం పోగొట్టి చైతన్యాన్ని పెంపొందించడానికి కృషి చేశారు.

జగన్ మిత్రమండలి 1911 లో "మన్య సంఘం"గా మారింది. ఈ సంఘం ఆధ్వర్యంలో బాల్య వివాహాలు, దేవదాసి, జోగిని వంటి సాంఘిక దురాచారాలు, మధ్యపాన నిషేదం, జంతుబలి వంటి దురాచారాల నిర్మూలనకు కృషి చేశారు. 1922 మార్చి 29-31 తేదీలలో అఖిల భారత ఆది హిందూ సోషల్ కాన్ఫరెన్స్.. ఆదయ్య నాయకత్వంలో జరిగింది. ఈ సందర్భంలోనే మన్య సంఘం ఆదిహిందూ సోషల్ లీగ్ గా మారింది. అఖిల భారత ఆది హిందూ సోషల్ లీగ్"గా మారింది. 1927 మార్చిన హైదరాబాద్లో భాగ్యరెడ్డి వర్మ అధ్యక్షతన మాతంగిసభ జరిగింది. ఈ సభలో కల్లు, సారా తాగొద్దని తీర్మానించారు. 1931 లో లక్నోలో జరిగిన ఆది హిందూ ప్రత్యేక సదస్సుకు భాగ్యరెడ్డి వర్మ అధ్యక్షుడిగా ఎన్నికైనాడు. ఈ సమావేశంలో దళితులకు ప్రత్యేక నియోజక వర్గాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశాడు. ఈ సమావేశంలోనే డా.బి.ఆర్. అంబేద్కర్‌ను దళితుల ప్రతినిధిగా రౌండ్ టేబుల్ సమావేశాలకు ఎన్నుకొన్నారు. ఈ సదస్సులో "వర్మ" అనే పదం అగ్ర కులాలను, సూచిస్తుందని కొందరు అనగా తన పేరు నుంచి వర్మ పదాన్ని తొలగించాడు. ఇతడు 1936 లో "భాగ్యనగర్ అనే పత్రికను స్థాపించాడు. అది తరువాత "ఆది హిందూ" అని పేరు మార్చుకొని మాసపత్రికగా మారి దళిత జనోద్ధరణకు సంబంధించిన అంశాలను ప్రచురించింది. దళితుల కోసం ఈ సమావేశంలోనే డా బి.ఆర్. అంబేద్కర్‌ను దళితుల ప్రతినిధిగా రౌండ్ టేబుల్ సమావేశాలకు ఎన్నుకొన్నారు. విద్యా సంస్థలు ఏర్పాటు చేశాడు. ఆది హిందూ బాలికల పాఠశాలలను ఏర్పాటు చేశాడు. 1934 నాటికి 26 పాఠశాలలను స్థాపించారు. ఆధునిక విద్య చేత ప్రభావితుడైన భాగ్యరెడ్డి సంప్రదాయక సామాజిక వ్యవస్థను మార్చి అణగారిన వర్గాలలో చైతన్యాన్ని తెచ్చే క్రమంలో స్వచ్ఛంద సంఘాలను స్థాపించారు. ఇతని ఆధ్వర్యంలో ధర్మ ప్రచారిణి సభ అహింసా సమాజ్, "స్వస్తిక్ దళ్" ఆది హిందూ వైష్ణవ సమ్మేళనం, "ఆది హిందూ సోషల్ సర్వీస్ లీగ్" మొదలైన సంస్థలు అగ్రకులాల

ఆధిపత్యాన్ని నిరశించి దళిత, వెనుకబడిన వర్గాలలో చైతన్యాన్ని నింపాయి. ఇతడు దళితుల అభ్యున్నతికి అలుపెరుగని పోరాటం చేశాడు. దాదాపు 3,348 ఉపన్యాసాలు ఇచ్చాడు. జీవితమంతా దళితుల అభ్యున్నతికి కృషి చేసిన భాగ్యరెడ్డి 1939 ఫిబ్రవరి 18న మరణించాడు. ఇతడు చేసిన సేవలకు "శివ శ్రేష్టి, సంఘమాన్య" అనే బిరుదులు పొందాడు.

**3. నిజాం రాష్ట్ర ఆంధ్రజన సంఘం కార్యకలాపాలను వర్ణించండి.**

జ. 1921 లో నిజాం రాష్ట్ర ఆంధ్రజన సంఘం ఏర్పడింది. 1921 లో జరిగిన వివేకవర్ధిని సంఘటనవల్ల ఈ సభ ఆవిర్భవించింది. నవంబర్ 11, 1921 లో మహర్షి కార్వే అధ్యక్షతన "నిజాం స్టేట్ కాన్ఫరెన్స్" వివేకవర్ధిని హాలులో జరిగింది. ఈ సభలో వక్తలు అందరూ ఇంగ్లీష్, ఉర్దూ, మరాఠి, హిందీ భాషలలో ప్రసంగించారు. అల్లంపల్లి వెంకటరామారావు అనే న్యాయవాది తెలుగులో మాట్లాడుతున్నప్పుడు అందరూ ఈలలు, చప్పట్లతో అవహేళన చేశారు. అవమానంతో ఆయన మాట్లాడకుండానే వెనుదిరిగాడు. దీంతో వేదికపైన ఉన్న తెలుగువారంతా దిగి వెళ్ళిపోయారు. వీరిలో మాడపాటి హనుమంతరావు, బూర్గుల రామకృష్ణారావు, మందుముల నర్సింగరావు, ఆదిరాజు వీరభద్రరావు మొదలైనవారు అదే రోజు రాత్రి టేకుమాల రంగారావు గారింట్లో సమావేశమయ్యారు.

ఈ సమావేశ ఫలితంగా మొత్తం 12 మంది సభ్యులతో ఆంధ్రజన సంఘం ఆవిర్భవించింది. ఫిబ్రవరి 14, 1922 న కొండా వెంకట రంగారెడ్డి అధ్యక్షతన రెడ్డి హాస్టల్ లో మొదటి సమావేశం జరిగింది. ఇందులో ఈ సంఘం పేరు "నిజాం రాష్ట్ర ఆంధ్ర జనసంఘం"గా మార్చబడింది. దీనికి అనుబంధంగా "ఆంధ్ర పరిశోధక మండలి" స్థాపించబడింది. తాళపత్ర గ్రంథాలను, శాసనాలను సేకరించి చరిత్రను తిరిగి రాయడం దీని ముఖ్య ఉద్దేశం. కొమర్రాజు లక్ష్మణరావు మరణం తరవాత ఈ సంస్థ పేరు "లక్షణరాయ పరిశోధక మండలి"గా మార్చబడింది. ఈ సంస్థలన్నీ సమన్వయపరిచి "ఆంధ్రజనకేంద్ర సంఘం" స్థాపించబడింది. దీని మొదటి సమావేశం ఏప్రిల్ 1, 1924 లో హన్మకొండలో జరిగింది. తెలుగు గ్రంథాలను, తెలుగు భాషా చరిత్ర, సంస్కృతులను, గొప్ప వ్యక్తుల జీవిత చరిత్రలు, వ్యాసాలు, ఉపన్యాసాలు ప్రచురించటం, విద్యావ్యాప్తి మొదలగు కార్యక్రమాలు చేస్తూ ప్రజలను చైతన్యవంతులను చేయడం ఈ సంఘం ప్రధాన ఉద్దేశం.

## అతి స్వల్ప సమాధాన ప్రశ్నలు (2 మార్కులు)

**1. సువరం ప్రతాపరెడ్డి గురించి రాయండి.**

జ. "తెలంగాణలో అత్యంత ప్రజాదరణ పొందిన "గోల్కొండ" పత్రిక 1926 లో సురవరం ప్రతాప్ రెడ్డి సంపాదకత్వంలో ప్రారంభించబడింది. ఈ పత్రిక తెలంగాణ సాహితీవేత్తలకు ప్రోత్సాహాన్ని ఇచ్చింది. ముఖ్యంగా గ్రంథాలయోద్యమానికి విశేషకృషి చేసింది. ఆంధ్రమహాసభలలో జరిగే విషయాలను, ఉపన్యాసాలను ప్రచురించేది. నిజాం రాష్ట్రంలో వాక్ స్వాతంత్ర్యం, భావప్రకటన స్వేచ్ఛలేని కాలంలో తన అభిప్రాయాలను నిర్భయంగా ప్రచురించేది. ఫలితంగా తెలంగాణలో సామాజిక, సాంస్కృతిక రాజకీయ చైతన్యానికి ఎంతో కృషిచేసింది. ఎన్నో నిర్బంధాలను, నిషేధాలను ఎదుర్కొన్న ఈ పత్రిక 1966 లో ఆగిపోయింది.

**2. ఆంధ్ర మహిళా సభ గురించి రాయండి.**

జ. ఆంధ్ర మహాసభ మహిళా విభాగమే ఆంధ్ర మహిళ సభ. ఆంగ్లవిద్య నభ్యసించిన మధ్యతరగతి మహిళలు దీనికి నాయకత్వం వహించారు. ఆంధ్ర మహాసభ మొదటి సమావేశంలోనే ఆంధ్ర మహిళాసభ ఏర్పడింది. స్వాతంత్రోద్యమ

ప్రభావంతో మహిళాసభ సాంఘిక విషయాలకు, స్త్రీల సమస్యలకు, మహిళాభ్యున్నతికి అత్యంత ప్రాధాన్యం ఇచ్చింది. ఇది పరదా పద్ధతి, వరకట్నం, నిర్భందవైదవ్యం, బాల్యవివాహాలు, వితంతు పునర్వివాహం మొదలైన సమస్యలను చర్చించింది. బాలికల విద్యకోసం తెలుగు మీడియం పాఠశాలల స్థాపనకు ఆంధ్ర మహిళా సభ విశేషమైన కృషి చేసింది.

**3. చాంద రైల్వే పథకం గురించి రాయండి.**

జ. చాంద రైల్వే పథకంపై చెలరేగిన వివాదం హైదరాబాదు ప్రజలు మొదటిసారిగా ప్రజాభిప్రాయం వ్యక్తం చేసి నిరసన తెలపడం అనేది తెలంగాణ చరిత్రలో తొలి రాజకీయ ఉద్యమంగా చెప్పవచ్చు. హైదరాబాదు రాష్ట్రంలో మొదటి రైల్వే లైన్ వాడి నుంచి సికిందరాబాదు వరకు వేశారు. 1883 లో నిజాం ప్రభుత్వం, ఈ మార్గాన్ని చాంద (మహారాష్ట్ర) వరకు పొడిగించాలని నిర్ణయించింది.

**4. ఆంధ్ర యువతి మండలి గురించి రాయండి.**

జ. 1935 లో హైదరాబాద్‌లోని బర్కత్‌పురలో డా. లక్ష్మీనర్సమ్మ, ఎల్లాప్రగడ సీతాకుమారి, ఇల్లెందుల సరస్వతిదేవి, సంగెం లక్ష్మీభాయి వంటి ప్రసిద్ధ మహిళల ఆధ్వర్యంలో "ఆంధ్ర యువతి మండలి" స్థాపించబడింది. సంగెం లక్ష్మీభాయి "తెలంగాణ ఝాన్సీ లక్ష్మీభాయి"గా ప్రసిద్ధిగావించింది. ఆమె నిజాం వ్యతిరేక పోరాటంలో పాల్గొని జైలుకు వెళ్లింది. బూర్గుల అనంతలక్ష్మి నాయకత్వంలో ఆంధ్రయువతి మండలి అనేక మహిళా సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించింది. 1937 లో ప్రమీలాబాయి అధ్యక్షతన "నవజీవన మండలి" స్థాపించబడింది. ఇది తెలంగాణ ప్రాంతంలో మహిళల అభివృద్ధి కోసం పనిచేసింది.

**5. బి.యస్. వెంకట్రావు గురించి రాయండి.**

జ. బి.యస్. వెంకటరావు అసలు పేరు బత్తుల ఆశయ్య, ఇతడు 1898 లో హైదరాబాద్‌లో జన్మించాడు. తండ్రి ఒక ఆంగ్లేయ అధికారి ఇంట్లో పని చేస్తుండటం వల్ల ఇతనికి ఆంగ్ల విద్య చదివే అవకాశం వచ్చింది. తెలుగు, ఇంగ్లిష్, ఉర్దూ, పర్షియన్, మరాఠి భాషలలో ప్రావీణ్యం సంపాదించాడు. ఇతడు. నిజాం ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాలలో పనిచేశాడు. ఆ తరవాత నిజాం సాగర్ ప్రాజెక్టు ఆఫీసర్‌గా, నిజాం ప్రభుత్వంలో పబ్లిక్ వర్క్స్ డిపార్టుమెంట్ అధికారిగా చేరాడు. జ్యోతిబాపూలె సిద్ధాంతాలకు ప్రభావితుడై దళితుల అభ్యున్నతి కోసం "ఆది ద్రావిడ సంఘం"ను స్థాపించాడు.

**6. అరిగె రామస్వామి గురించి రాయండి.**

జ. అరిగె రామస్వామి కుల వివక్షత వ్యతిరేక పోరాటంలో ప్రముఖ పాత్ర పోషించాడు. రంగారెడ్డి జిల్లాలో జన్మించిన ఇతడు సికింద్రాబాద్లో విద్యనభ్యసించాడు. ఇతడు ఆఫీస్ బాయ్‌గా, వడ్రంగి పనివాడుగా, తరువాత నిజాం రైల్వేలో టికెట్ కలెక్టర్ గా పనిచేశాడు. బ్రహ్మ సమాజ్ సిద్ధాంతాలకు ప్రభావితుడై సికిందరాబాద్ లో "సునితా బాల సమాజం" స్థాపించి జంతుబలి, జోగిని వ్యవస్థ, బాల్య వివాహాలు, మద్యపానం, మూఢ విశ్వాసాలకు వ్యతిరేకంగా ఉద్యమించాడు. 1922 లో "ఆది హిందూ జాతి ఉన్నతి సభ"ను స్థాపించాడు.

అధ్యాయం **8**

# గిరిజన, రైతాంగ ఉద్యమాలు

## స్వల్ప సమాధాన ప్రశ్నలు (5 మార్కులు)

**1. సాయుధ రైతాంగ పోరాటం ఫలితాలను వివరించండి.**

జ. 1. రైతాంగ పోరాటం స్వాతంత్ర్యానంతరం దేశం భూసంస్కరణల ఆవశ్యకతను గుర్తించేటట్లు చేసింది.

2. నాలుగువేల గ్రామాలలో సమాంతర పోటీ ప్రభుత్వాలను కమ్యూనిసుల్టు ఏర్పాటు చేశారు. మూడు మిలియన్ల ఎకరాల భూమిని భూమిలేని రైతులకు పంచారు.

3. భూస్వామ్య దోపిడి అవశేషాలు కొన్ని మిగిలి ఉన్నప్పటికి చాలావరకు తొలగించబడినవి. భూస్వాములు గ్రామాల నుంచి పట్టణాలకు పారిపోయారు. వెట్టిచాకిరి అంతమైంది. అక్రమ వసూళ్ళు, ఇతర అణచివేతలు రద్దయినవి.

4. వ్యవసాయ కార్మికుల దినసరి వేతనాలు పెరిగాయి.

5. 1949 లో మిలిటరీ ప్రభుత్వం జాగీర్ధారీ విధానాన్ని రద్దుపరిచింది. తెలంగాణా కౌలుదారీ రక్షణ చట్టం–1950 రైతాంగ పోరాట ఫలితమే. కౌలుదార్లకు భూములపై హక్కులు లభించాయి.

6. నిజాం నిరంకుశ పాలన అంతమైంది. హైదరాబాద్ ఇండియన్ యూనియన్ లో విలీనమైంది.

**2. రాంజీగోండు తిరుగుబాటును గూర్చి రాయండి.**

జ. మొగల్ చక్రవర్తి ఔరంగజేబు దక్కన్ వైస్రాయ్‌కి ఐదు సుబాలతో పాటు బెరార్ ప్రాంత పాలనాధికారాన్ని అప్పగించాడు. 1769 లో హైదరాబాద్ దక్కన్ కు రాజధానిగా మారింది. ఇంతకు పూర్వం దక్కన్ కు ఔరంగబాద్ రాజధానిగా ఉండేది. దీనికి హైదరాబాద్ రాష్ట్రమని, దాని పాలకులకు నిజాంలని, అసఫ్ జాహీలని పేరు. ఆదిలాబాద్ జిల్లా బేరార్ రాష్ట్రంలో అంతర్భాగంగా ఉండేది. గోండులు మానిక్ గఢ్ ను ఆక్రమించారు. ఇది వారు సాధించిన మొదటి విజయం. గోండు రాజుల పూర్వ భూభాగమైన సిర్ పూర్ అసఫ్ జాహీల పాలనలోకి వచ్చింది. 1853 లో నిజాం ఈస్ట్ ఇండియా కంపెనీతో చేసుకొన్న సంధి మూలంగా బెరార్‌ను కంపెనీకి అప్పగించాడు. ఈ ఒప్పందాన్ని ప్రజలు వ్యతిరేకించారు. 1853–1860 మధ్య ఆదిలాబాద్ జిల్లాలో గోండులు, రోహిల్లాలు రాంజీ గోండు నాయకత్వంలో కంపెనీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేశారు.

ఉత్తర భారతదేశంలో 1857 సంవ్సతరంలో జరిగిన సంఘటనలు కూడా దీనికి తోడయ్యాయి. రోహిల్లాలు దక్కన్‌కు వలస వచ్చారు. రాంజీగోండు గిరిజనులను ముందుకు నడిపించిన అద్భుతమైన నాయకుడు. గోండు,

రోహిల్లా, తెలుగు, మరాట్వాడాలతో కూడిన బలమైన సైన్యాలను రూపొందించుకొన్నాడు. ఆదిలాబాద్ చుట్టగల నిర్మల్, ఉట్నూర్, అసిఫాబాద్ ప్రాంతాలను విముక్తి చేసి నిర్మల్‌ను రాజధానిగా చేసుకొని కొన్నిరోజులు స్వతంత్ర్యంగా పాలించాడు. కల్నల్ రాబర్ట్ నాయకత్వంలో బ్రిటిష్, నిజాం సైన్యం (47వ రెజిమెంట్) గోండులపై దాడి జరిపింది. రాంజీ గెరిల్లా యుద్ధపద్ధతిని అనుసరించి మొదట ఓడించాడు. కాని చివరకు బ్రిటిష్ వారు గోండుల తిరుగుబాటును అణచివేసి రాంజీతోపాటు వెయ్యిమంది అతని అనుచరులను నిర్మల్ లోని మర్రిచెట్టుకు సామూహికంగా ఉరితీశారు. ఈ చెట్టును 'వెయ్యి ఉరుల మర్రి' అంటారు. నిర్మల్ కోటలో రాంజీగోండు స్మారక చిహ్నం నిర్మించబడింది.

**3. హైదరాబాద్ రాష్ట్ర కమ్యూనిస్ట్ పార్టీ అవతరణను తెలపండి**

జ. హైదరాబాద్ రాష్ట్రంలో 1920 నుంచి ప్రజల్లో రాజకీయ చైతన్యం ప్రారంభమైంది. 1921 లో హైదరాబాద్ లోని పట్టణ మధ్యతరగతికి చెందిన మేధావులు ఆంధ్రజనసంఘం స్థాపించారు. ఆంధ్రజనసంఘమే 1930 లో ఆంధ్రమహాసభగా రూపాంతరం చెందింది. జోగిపేటలో జరిగిన మొదటి సమావేశానికి సురవరం ప్రతాపరెడ్డి అధ్యక్షత వహించాడు. ప్రజల సాంస్కృతిక, సాంఘిక, రాజకీయ ప్రయోజనాలు సాధించడానికి దీన్ని స్థాపించుకొన్నారు. హైదరాబాద్ రాష్ట్రంలో తెలుగుభాషా సంస్కృతుల వికాసం దీని ప్రధానలక్ష్యం. ఆంధ్రమహాసభ మొదట పాలనా సంస్కరణలు, విద్యాసంస్థల ఏర్పాటు, పౌర హక్కులు, రైతులపై శిస్తు తగ్గించడం, వెట్టిచాకిరి రద్దు, మొదలైన వాటికొరకు కృషి చేసింది.

1938 లో స్వామి రామనంద తీర్థ హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ ను స్థాపించాడు. కాని ప్రభుత్వం స్టేట్ కాంగ్రెస్‌ని చట్ట వ్యతిరేకమైన సంస్థగా ప్రకటించి నిషేదించింది. రామానంద తీర్థ పిలుపుపై రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, కాళోజీ నారాయణరావు మొదలైనవారు స్టేట్ కాంగ్రెస్‌పై నిషేదం తొలగించాలని సత్యాగ్రహం చేశారు. తరువాత కాలంలో వీరు సోషలిస్ట్ భావాలచేత ప్రభావితమయ్యారు. వీరు 1938లో వందేమాతరం ఉద్యమంలో పాల్గొని ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి బహిష్కరింపబడిన దేవులపల్లి వెంకటేశ్వర్‌రావు, సర్వదేవపట్ల రామనాధం, చిర్రావూరి లక్ష్మినర్సయ్య, ఆరుట్ల రాంచంద్రారెడ్డితో చేరారు.

**4. ఇండియన్ యూనియన్ యొక్క పోలీస్ చర్య (1948)ను వివరించండి.**

జ. భారత ప్రభుత్వం రెండు లక్ష్యాలతో హైదరాబాద్ సంస్థానంపై చర్యకు పూనుకొన్నది. మొదటిది, నిజాంను తొలగించి హైదరాబాద్ రాష్ట్రాన్ని ఇండియన్ యూనియన్‌లో విలీనం చేయడం, రెండవది కమ్యూనిస్ట నాయకత్వంలో జరుగుతున్న తెలంగాణా పోరాటాన్ని అణచివేయడం, సెప్టెంబర్ 13, 1948న భారత సైన్యాలు నాలుగు వైపుల నుంచి హైదరాబాద్ రాష్ట్రంపై దాడిచేశాయి. దీనినే "పోలీస్ చర్య" అంటారు. ఎటువంటి ప్రతిఘటన లేకుండానే ఐదు రోజుల్లోనే సెప్టెంబర్ 17న నిజాం లొంగిపోయాడు. హైదరాబాద్ సంస్థానం ఇండియన్ యూనియల్‌లో విలీనమైంది. నిజాం సేన్యాలు, రజాకార్లు తెరమరుగయ్యారు.

## అతి స్వల్ప సమాధాన ప్రశ్నలు (2 మార్కులు)

**1. సర్ఫ్-ఎ-ఖాస్ గురించి రాయండి.**

జ. ఇది నిజాం స్వంత జాగీరు. నిజాం రాజకుటుంబం ఖర్చుకోసం సుమారు 10వేల చ.మైళ్ళ విస్తీర్ణం గల సర్ఫేఖాస్ జాగీరు ఉండేది. హైదరాబాద్ రాష్ట్రంలోని 10 శాతం భూమి దీని కింద ఉండేది. 'సర్ఫ్-ఎ-ఖాస్' అనే అరబిక్

పదానికి 'వ్యక్తిగతమైనది, ప్రైవేట్ వ్యయం' అని అర్థం. రెండో నిజాం, నిజాం అలీఖాన్ పాలనలో దార్-ఉల్-షిఫా, సర్ఫ్-ఎ-ఖాస్ కు ప్రధాన కేంద్రంగా ఉండేది.

**2. వెట్టి గురించి రాయండి.**

జ. నిజాం రాష్ట్రంలో వెట్టి లేదా నిర్బంధ ఉచిత సేవ ఉండేది. గ్రామాలలో సామాన్య ప్రజలు భూస్వాములకు (దొరలు) పటేల్, పట్వారీలకు, ప్రభుత్వోద్యోగులకు రకరకాల వెట్టిచాకిరి చేయాల్సి వచ్చేది. ముఖ్యంగా చాకలి, మంగలి, కుమ్మరి, వడ్రంగి, కంసాలి మొదలైన గ్రామీణ వృత్తిపనివారు నిర్బంధంగా వంతులవారీగా ఉచిత సేవలు చేయవల్సివచ్చేది.

**3. పైగాలు గురించి రాయండి.**

జ. పైగా అనేది పర్షియన్ పదం. దీనికి 'కాల్బలం' లేదా 'అశ్విక దళం' అని అర్థం.. అశ్విక దళాన్ని పోషించి నిజాంకు సహాయపడే వారిని పైగాలన్నారు. వీరు నిజాం బంధువులు. జీతభత్యాలకు బదులుగా పెగా జాగీర్లు పొందారు. నిజాం రాష్ట్రంలో మూడు పైగా జాగీర్లుండేవి. అవి అస్మాజా, కుర్షిద్‌జా, వికార్-ఉల్-ఉమ్రా కుటుంబాలు పొందినవి. పైగాలపై దివానీ అనగా ప్రభుత్వ నియంత్రణ ఉండదు. తమ స్వంత అంతర్గత పాలనా వ్యవస్థను కలిగి ఉంటారు.

**4. దొడ్డి కొమరయ్య అమరత్వం గురించి రాయండి.**

జ.. జనగామా తాలూకా కడవెండి గ్రామంలో విసునూరి దేశ్‌ముఖ్‌కు వ్యతిరేకంగా సంఘం సభ్యులు ఊరేగింపుగా వెళ్ళుచున్న వారిపై దేశ్ ముఖ్ గడి నుంచి గుండాలు కాల్పులు జరిపారు. ఈ సంఘటనలో దొడ్డి కొమరయ్య ప్రాణాలు కోల్పోయాడు. మరికొంత మంది గాయపడ్డారు.

కడవెండి సంఘటన తెలంగాణా పోరాటాన్ని మలుపు తిప్పింది. ప్రజావెల్లువ బహిర్గతమైంది. అది ఉద్యమం నల్గొండ, వరంగల్, ఖమ్మం జిల్లాలలోని 300 నుంచి 400 గ్రామాలకు వ్యాపించింది. గ్రామగ్రామాన సంఘం శాఖలు ఏర్పడ్డాయి. సాంస్కృతిక బృందాలు ఉద్యమ ప్రచారాన్ని నిర్వహించాయి. ప్రజానాట్యమండలి. బుర్రకథల ద్వారా పార్టీ సిద్ధాంతాలను ప్రచారం చేసింది.

**5. లెవీ విధానం గురించి రాయండి.**

జ. 1910 నుంచి 1940 మధ్యలో రైతులు తమ భూములను తక్కువ ధరకు అమ్ముకొన్నారు. 1929-33 మధ్య ఏర్పడ్డ ఆర్థికమాంద్యం వల్ల రైతుల కొనుగోలు శక్తి తగ్గిపోయింది. పట్టణాల్లో నివసించే బ్రాహ్మణులు, మార్వాడీలు, షాహుకార్లు, మహ్మదీయులు వీటిని స్వాధీనం చేసుకొన్నారు.

**6. చిట్యాల ఐలమ్మ గురించి రాయండి.**

జ. దేశ్‌ముఖ్ విసునూర్ రాంచంద్రారెడ్డి ఐలమ్మ భూమిని, ఆమె పంటను స్వాధీనం చేసుకోవడానికి గుండాలను పంపాడు. ఐలమ్మ సంఘం మద్దతుతో గుండాలను తరిమికొట్టింది. ఈ సంఘటన ప్రజల్లో చైతన్యాన్ని కలిగించింది. సూర్యపేట తాలూకాలోని ఆకునూరు, మాచిరెడ్డిపల్లి, బాలెంల గ్రామాలలో రైతులు నిర్బంధ లెవీని వ్యతిరేకించి పోలీసులకు ఎదురు తిరిగారు. రెవెన్యూ అధికారులు, పోలీసు దళాలు గ్రామలపై పడి లూటీలు చేశారు. స్త్రీలను

మానభంగం చేశారు. ఈ సంఘటన మహాత్మాగాంధీని సైతం కదిలించింది. కుమారి పద్మజానాయుడిని ఈ సంఘటన వివరాలను పంపమని గాంధీజీ కోరాడు.

**7. గిరిజనుల భూముల అన్యాక్రాంతం గురించి రాయండి.**

జ. ఉట్నూర్‌లో 1918లో తహసీల్ కార్యాలయం ఏర్పాటు కావడంతో గిరిజనుల భూమి అన్యాక్రాంతమవడం ప్రారంభమైంది. గ్రామ పట్వారీల్లో చాలామంది మరాఠీ బ్రాహ్మణులుండేవారు. వారికి గోండుల పట్ల ఎటువంటి సానుభూతి లేదు. ఆదివాసేతరులు పట్వారీలకు లంచమిచ్చి చాలా తక్కువ కాలంలోనే ఆ భూములను స్వాధీనం చేసుకొన్నారు.

**8. భగేల గురించి రాయండి.**

జ. దిగువస్థాయి నిమ్నకులానికి చెందిన మాల, మాదిగలను బలవంతంగా బానిసకూలీలుగా మార్చారు. స్థానికంగా వారిని భగేలాలంటారు. తమ పొలాల్లో, ఇళ్ళల్లో వీరిచేత వెట్టి చేయించుకొనేవారు. తాము తీసుకొన్న అప్పుకింద పనిచేయడానికి ఒప్పుకొంటాడు. అతడికిచ్చే వేతనాన్ని అప్పుకింద మినహాయించుకొనేవారు.

అధ్యాయం **9**

# హైదరాబాద్ రాష్ట్రంలో స్వాతంత్ర్యోద్యమం (1857-1947)

## స్వల్ప సమాధాన ప్రశ్నలు (5 మార్కులు)

**1. హైదరాబాదులో స్వదేశీ ఉద్యమం గురించి రాయండి.**

జ. ఈ ఉద్యమం మహారాష్ట్రలో తిలక్ ప్రారంభించారు. దీని ప్రభావం హైదరాబాద్‌పై కూడా పడింది. కేశవరావ్ కొరాట్కర్ మహారాష్ట్ర నాయకులతో సన్నిహిత సంబంధాలు కలిగి ఉండి, స్వదేశీ ఉద్యమ వ్యాప్తికై హైదరాబాద్ లో ఎన్నో సమావేశాలు నిర్వహించాడు. విదేశీ వస్తు బహిష్కరణను ప్రచారం చేశాడు. దామోదర సత్యలేకర్ హైదరాబాద్ లో పర్యటించినందుకే బ్రిటిష్ రెసిడెంట్ అతని పేరును బ్లాక్ లిస్ట్ లో చేర్చాడు. వ్యాయామశాలలు కూడా అతివాదులైన యువకులకు శిక్షణ ఇచ్చాయి. రహస్యంగా ఆయుధాలు కూడా సమీకరించారు. బెంగాలీ అతివాదులు కూడా హైదరాబాద్ లో పర్యటించారు. స్వదేశీ ఉద్యమం, గణపతి ఉత్సవాల నిర్వహణ పట్ల నిజాం దీన్ని అణగదొక్కే ప్రయత్నం ప్రారంభించారు. కానీ హైదరాబాద్ ప్రజలు సంతోషంగా స్వదేశీ ఉద్యమాన్ని ఆహ్వానించారు.

ప్రజలు వందేమాతరం మార్క్ ఉన్న వస్తువులనే కొనాలని స్వదేశీ ఉద్యమం ప్రచారం చేసింది. గొప్ప నాయకుల జీవిత చరిత్రలు, వారి త్యాగాల గురించి గ్రామగ్రామాన, వాడవాడలలో చదవటం జరిగింది. కానీ నిజాం ప్రభుత్వం హైదరాబాద్ సందర్శించే వారిపై నిఘా ఉంచింది. బెంగాలీ అతివాదులు హైదరాబాద్ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల యువకులతో సంబంధాలు నెరిపారు.

భజన మండలాలు ద్వారా హిందూ సమాజాన్నంతటిని స్వాతంత్ర్యోద్యమం పట్ల ప్రేరేపించారు. మహబూబ్ నగర్ భజనమండలిని నిజాం ప్రభుత్వం బలవంతంగా మూయించింది. నవంబర్ 20, 1910 న ప్రభుత్వం అధికార్లకు కూడా ఈ అంశం గురించి కచ్చితమైన ఆదేశాలను ఇచ్చింది. ఎంత పీడన, ఒత్తిడి ఉన్నప్పటికీ ఉద్యమ భావజాలం వ్యాపిస్తూనే ఉంది. 'ఫక్ రూల్స్' అనే ఒక పట్టిక రూపొందించబడింది. ఇది స్వదేశీ ఆహారాన్నే స్వీకరించాలని ప్రజలను కోరింది. గ్రంథాలయాలు స్వదేశీ ఉద్యమాన్ని వ్యాప్తి చేసే కేంద్రాలుగా మారాయి.

**2. హైదరాబాదులో ఖిలాఫత్ ఉద్యమం గురించి రాయండి.**

జ. మొదటి ప్రపంచ యుద్ధం తరవాత ప్రపంచవ్యాప్తంగా ఉన్న ముస్లింలందరూ ఖిలాఫత్ ఉద్యమం ప్రారభించారు. భారతదేశంలో అలీ సోదరులు దీన్ని నడిపారు. హైదరాబాద్ లో కూడా ఖిలాఫత్ ఉద్యమ ప్రభావం వల్ల కొన్ని కార్యకలాపాలు జరిగాయి.

వరుసగా సభలు, సమావేశాలు వివేకవర్ధినీ పాఠశాలలో నిర్వహించారు. తమ మతాలను పక్కన పెట్టి హిందువులు, ముస్లింలు ఇరువురూ ఈ సభలలో పాల్గొన్నారు. హైదరాబాద్ కు చెందిన ముల్లా అబ్దుల్ బాసిద్ రైడ్ క్రెసెంట్ సొసైటి'లో కీలకపాత్ర పోషించారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ స్థాపించిన 'అల్ హిలాల్' పత్రిక హైదరాబాద్ లో తన ప్రభావాన్ని చూపింది. రెడ్ క్రెసెంట్ సొసైటీ టర్కీ ప్రధానికి విరాళం పంపటం కోసం నిజాం రాజ్యంలో 'లక్ష రూపాయలు' వసూలు చేసింది. మొదటి ప్రపంచ యుద్ధ ప్రారంభంలో జర్మన్ చేతిలో బ్రిటిష్ వారి పరాజయం నిజాం రాజ్య ప్రజలను సంతోషపెట్టింది. హైదరాబాద్, ముస్లింలు నిజాం రాజును కూడా బ్రిటిష్ వారిపై ఒత్తిడి తీసుకురావాలని ఆశించినా అది జరగలేదు. వైశ్రాయ్ లార్డ్ చమ్స్ ఫర్డ్ ఉద్యమానికి సహకరించవద్దని నిజాం నవాబుకు ఉత్తరం రాశాడు. ఖిలాఫత్ ఉద్యమాన్ని మతదృష్టితో చూసినా రాజకీయ ఎత్తుగడతో వ్యవహరించాలని సూచించారు. ఇది ఉత్తరంగా కాక ఒక హెచ్చరికలాగే ఉంది. నవాబు ఉస్మాన్ అలీఖాన్ తన ప్రధాని అలీ ఇమామ్ చర్చలు జరిపి చివరగా బ్రిటిష్ వారితో సహకరించాలని తీర్మానం చేశారు. తన ప్రజలు ఇచ్చిన 'మత రక్షకుడు' 'ఇస్లాం ప్రపంచ రక్షకుడు' లాంటి బిరుదులు అంత ముఖ్యం కావని, బ్రిటిష్ వారితో సంబంధాలే ముఖ్యమని నిజాం నవాబు భావించాడు.

**3. హైదరాబాద్లో జాతీయ భావల ఆవిర్భావం గురించి రాయండి.**

జ. భారత స్వాతంత్రోద్యమ ప్రభావం హైదరాబాద్ పై కూడా పడింది. స్థానిక పత్రికలు, జర్నల్‌లు ఈ రంగంలో కీలకపాత్ర పోషించాయి. 'హైదరాబాద్ రికార్డ్', 'దక్కన్ టైమ్స్', 'ఇమ్రోజ్' వంటి పత్రికలు ప్రజా జాగృతికి – ఇతోధికంగా తోడ్పడ్డాయి. శ్రీనివాసరావు స్థాపించిన 'హితబోధిని', పి.ఎన్.శర్మ స్థాపించిన 'సుజాత', నరసింహాచార్యులు స్థాపించిన 'దేశబంధు' జాతీయ భావజాలం, స్వాతంత్ర్యోద్యమం గురించి చాలా వ్యాసాలు ప్రచురించాయి. శబ్నవీసు వెంకటరామా నరసింహారావు 'నీలగిరి' అనే వారపత్రిక ప్రారంభించారు. సురవరం ప్రతాపరెడ్డి 'గోల్కొండ', ముందుముల నరసింగరావు 'రయ్యత్' అనే పత్రికలు స్థాపించారు. ఈ పత్రికను నడపడంలో షోయబుల్లా ఖాన్ గొప్ప సహకారం అందించారు. వారి వ్యాసాల ద్వారా జాతీయ భావాలను ప్రేరేపించారు. స్వాతంత్ర్యోద్యమకారులు కాటం లక్ష్మీనారాయణ 'జనతా' అనే పత్రిక నడిపారు. ఈ పత్రికలన్నీ జాతీయ భావాలను వ్యాప్తి చేస్తూనే నిజాం నియంతృత్వ పాలనను బహిర్గతం చేశాయి.

నిజాం ప్రభుత్వం 1891లో 'గస్తీ నిషాన్ 53' అనే శాసనం విధించింది. దీనివల్ల భావ ప్రకటన స్వేచ్ఛ, పత్రికా స్వేచ్ఛ రద్దు చేయబడ్డాయి. ప్రాథమిక హక్కులు అన్ని స్థాయిల్లో రద్దయినాయి. పత్రికలను నడపడం గొప్ప ప్రవాసనంగా, కష్టసాధ్యంగా మారింది. బ్రిటిష్ ఇండియా నుంచి వచ్చే పత్రికలపై కూడా కఠిన నిబంధనలు విధించబడ్డాయి. పత్రికల ప్రచురణపై నిజాం ప్రభుత్వం ఎల్లవేళలా నిఘా ఉంచింది.

**4. ఆజాద్ హిందూఫౌజ్‌లో హైదరాబాద్ నాయకులు గురించి రాయండి.**

జ. నేతాజీ సుభాష్ చంద్రబోస్ సాయుధ పోరాటం ద్వారా భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించాలని భావించాడు. హైదరాబాద్ కు చెందిన నరేష్ చంద్ర నేతాజీతో సన్నిహిత సంబంధాలు నెరపుతూనే ఆజాద్ హింద్ ఫౌజ్ రేడియోకు వ్యాఖ్యాతగా వ్యవహరించారు. వారి కుటుంబం కూడా సామాజిక సేవ చేసింది. అబిద్ హుస్సేన్ సఫ్రానీ కూడా నేతాజీతో ఉత్తర, ప్రత్యుత్తరాలు, నడిపేవారు. చార్మినార్ సిగరెట్ కంపెనీ యజమాని అలీ సుల్తాన్ కూడా నేతాజీతో కలిసి పనిచేశారు. రేడియో వార్తాంశాలు కేవలం ఇంగ్లీష్, జర్మనీలో గాక తెలుగులో కూడా ప్రసారం అయ్యేవి. మరొక నాయకులు రమేష్ చంద్ర నేతాజీకి సెక్రటరీగా వ్యవహరించారు. అబిద్ హుస్సేన్

సఫ్రానీ గాంధీ సేవాగ్రాంలో కూడా పనిచేశారు. స్వాతంత్ర్యానంతరం నెహ్రు ప్రభుత్వం వారిని ఇస్లాం దేశాల్లో రాయబారిగా నియమించింది.

**5. తెలంగాణా స్వాతంత్ర్యోద్యమంలో మహిళామణులు గురించి రాయండి.**

జ. హైదరాబాద్ స్వాతంత్రోద్యమంలో చాలామంది మహిళలు కీలకపాత్ర పోషించారు. తమ కుటుంబ, వ్యక్తిగత జీవితాలను తృణప్రాయంగా భావించి పోరాటం చేశారు. సత్యం, అహింస ఆయుధాలుగా సమైక్యంగా వీరు పోరాడారు. బ్రిటిష్, నిజాం దమననీతి వల్ల మహిళల్లో కూడా సామాజిక, రాజకీయ చైతన్యం పెరిగింది. కొంతమంది సంఘ సంస్కరణోద్యమ కారులు కూడా మహిళా అభ్యున్నతికోసం కృషి చేశారు. మహిళలు కూడా ఉన్నత విద్యను అభ్యసించటంతో వారి శ్రేయస్సుకోసం ఎన్నో తీర్మానాలు చేయబడ్డాయి. ఉదా: సతీసహగమన నిషేధచట్టం, వితంతు పునర్వివాహ చట్టం మొదలైనవి. గాంధీజీ ప్రభావం కూడా తెలంగాణా మహిళలపై ఎక్కువగా ఉంది. మాడపాటి హనుమంతరావు గారు హైదరాబాద్లో మొదటి బాలికోన్నత పాఠశాలను ప్రారంభించారు. తెలుగు మాధ్యమంలో ఈ పాఠశాల నడపటం వల్ల నిజాం ప్రభుత్వం దీనికి గుర్తింపు ఇవ్వలేదు. అందువల్ల ఈ పాఠశాల నాగపూర్‌లోని కార్వే యూనివర్సిటీ నుంచి గుర్తింపు పొందింది. గొప్ప గొప్ప మహిళా ఉద్యమకారులంతా ఈ పాఠశాలలోనే విద్యనభ్యసించారు.

**6. హైదరాబాదులో ప్రాంతం క్విట్ ఇండియా ఉద్యమం గురించి రాయండి.**

జ. ఉద్యమం తన ప్రభావాన్ని హైదరాబాద్ పై కూడా చూపింది. తెలంగాణాలో కూడా ప్రభుత్వ ఆస్తుల ధ్వంసం, రైల్ రోకో వంటి కార్యక్రమాలు జరిగాయి. బొంబాయి కాంగ్రెస్ సమావేశానికి ఒక రోజు ముందే రామానంద తీర్థ, గాంధీ కలిసి హైదరాబాద్ లో కూడా ఉద్యమ నిర్వహణకు అనుమతి ఇవ్వాలని అభ్యర్థించారు.

క్విట్ ఇండియా ఉద్యమం కేవలం హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ మాత్రమే కాదు వివిధ ప్రజా మండలులు కూడా చేయాలని తీర్మానించారు. స్వామి రామానంద తీర్థ తాను హైదరాబాద్ వస్తే నిర్బంధానికి గురౌతానని ఊహించి, డా. మేల్కొటేకు ఉత్తరం రాశారు. హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ డిమాండ్లను నిజాం ముందు ప్రవేశపెట్టాలని కోరాడు. తాను అనుకున్నట్టుగానే నాంపల్లి స్టేషన్లో దిగగానే రామానంద తీర్థ అరెస్ట్ చేయబడ్డారు. డా. జి.ఎస్. మేల్కొటే మాత్రం హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ పై నిషేధం ఎత్తివేయాలని, రాజకీయ ఖైదీలను విడుదల చేయాలనే విజ్ఞాపనను నిజాంకు సమర్పించారు. 'క్విట్ ఇండియా' నినాదంతో పాటు కొందరు 'ఆజాద్ హైదరాబాద్' నినాదం కూడా చేశారు.

ఈ ఉద్యమ సమయంలో పండిత నరేంద్రజీ, హరీష్ చంద్ర హెడా, జ్ఞానకుమారి, విమలాభాయ్ మేల్కొటే, డా. జి.ఎస్.మేల్కొటే, పద్మజా నాయుడు, శ్రీ రామస్వామి, గంగాధర్ మొదలయిన నాయకులు నిర్బంధానికి గురయ్యారు.

## అతి స్వల్ప సమాధాన ప్రశ్నలు (2 మార్కులు)

**1. తుర్రేబాజ్ ఖాన్ గురించి రాయండి.**

జ. జమేదార్ తుర్రేబాజ్ ఖాన్ 600 సైన్యంతో హైదరాబాద్ రెసిడెన్సీ వైపు వస్తున్నాడనే సమాచారం సాలార్‌జంగ్ కల్నల్ డేవిడ్‌సన్‌కు అందించాడు. అరబ్ సైన్యం ఈ దళంపై కాల్పులు జరపగా సిపాయి రోహిల్లాలు సైన్యం చెల్లాచెదురై చేసేదేమిలేక చీకట్లో పారిపోయారు. తుర్రేబాజ్ ఖాన్, మౌల్వీ అల్లా ఉద్దీన్లను దోషులుగా, 5000

నజరానాను ప్రభుత్వం ప్రకటించింది. తుర్రేబాజ్ ఖాన్ తప్పించుకొని మహబూబ్ నగర్ వైపు పారిపోయాడు. మరలా తూప్రాన్ దగ్గర పట్టుకొనే క్రమంలో సైన్యంతో జరిగిన పెనుగులాటలో అతను మరణించాడు.

**2. గస్తీ నిషాన్ 53 గురించి రాయండి.**

జ. నిజాం ప్రభుత్వం 1891లో 'గస్తీ నిషాన్ 53' అనే శాసనం విధించింది. దీనివల్ల భావ ప్రకటన స్వేచ్ఛ, పత్రికా స్వేచ్ఛ రద్దు చేయబడ్డాయి. ప్రాథమిక హక్కులు అన్ని స్థాయిల్లో రద్దయినాయి. పత్రికలను నడపడం గొప్ప ప్రవాసనంగా, కష్టసాధ్యంగా మారింది. బ్రిటిష్ ఇండియా నుంచి వచ్చే పత్రికలపై కూడా కఠిన నిబంధనలు విధించబడ్డాయి. పత్రికల ప్రచురణపై నిజాం ప్రభుత్వం ఎల్లవేళలా నిఘా ఉంచింది.

**3. పద్మజా నాయుడు గురించి రాయండి.**

జ. పద్మజానాయుడు తిలక్ స్వరాజ్యనిధికోసం విరాళాలు సేకరించారు. భారత జాతీయ కాంగ్రెస్ శాఖను ప్రారంభించారు. క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నందుకు జైలుపాలయ్యారు. ఆమె నిజాం, రజాకార్ల దురాగతాలు, అమానవీయ చర్యలపై నివేదిక తయారు చేసి మహాత్మాగాంధీకి సమర్పించారు.

**4. అఘోరనాథ ఛటోపాధ్యాయ గురించి రాయండి.**

జ. సరోజినీ నాయుడు గారి తండ్రి అయిన అఘోరనాథ ఛటోపాధ్యాయ గొప్ప మేధావి, నాయకుడు. సాలార్‌జంగ్ వారిని ఇంగ్లాండ్‌లో కలిసినప్పుడు హైదరాబాదు ఆహ్వానించాడు. దీనివల్ల హైదరాబాద్‌లో సాంఘిక సంస్కరణోద్యమం ప్రారంభించే వీలు చిక్కింది. హైదరాబాద్ లోని ఇతర సాంఘిక సంస్థలతో కూడా సంబంధాలు నెరిపారు. 1907 లో నిజాం కాలేజీ ప్రిన్సిపాల్‌గా పదవీ విరమణ పొందారు.

**5. కేశవరావ్ కొరాట్కర్ గురించి రాయండి.**

జ. హిందూ, ముస్లింలు సమైక్యంగా 8 ఆగస్టున ఖిలాఫత్ దినాన్ని నిర్వహించారు. కరీంనగర్ లో బంద్ నిర్వహించారు. నాయకులు వామన నాయక్, కేశవరావు కొరాట్కర్, రాఘవేంద్రశర్మ ఈ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొన్నారు. 23 ఏప్రిల్, 1920.

**6. ఆపరేషన్ పోలో గురించి రాయండి.**

జ. భారతదేశం ఆగస్ట్ 15, 1947 న స్వాతంత్ర్యం పొందినట్లుగా హైదరాబాద్ పొందలేదు. నెహ్రూ ప్రభుత్వం – సెప్టెంబర్ 1, 1948 న భారతమాత కడుపులో అల్సర్ వంటి నిజాం ప్రభుత్వాన్ని తొలగించాలనే నిర్ణయానికొచ్చింది. అప్పటి హోంశాఖామంత్రి సర్దార్ పటేల్ 13 సెప్టెంబర్, 1948 న పోలీస్ చర్యకు ఆదేశించాడు. దీనికి 'ఆపరేషన్ పోలో'గా పేరు పెట్టారు. సైనిక కమాండర్ జనరల్ చౌదరీ లెఫ్టినెంట్ జనరల్ రాజేంద్రసింగ్ 13 సెప్టెంబర్ ఉదయమే సైన్యంతో హైదరాబాద్ లో ప్రవేశించాడు. మొదటి రెండు రోజులు రజకార్లు, నిజాం సైన్యం కొంత వ్యతిరేకత చూపినా ఎట్టకేలకు రాజీకి సిద్ధపడ్డారు. సెప్టెంబర్ 17, 1948 న నిజాం సైన్యం, అధికారి ఎల్. ఎండ్రూస్ భారత ప్రభుత్వానికి లొంగిపోవటంతో హైదరాబాద్ ఇండియన్ యూనియన్‌లో విలీనమైంది.

అధ్యాయం **10**

# తెలంగాణ ప్రత్యేక రాష్ట్రోద్యమం (తొలిదశ 1952-1970)

## స్వల్ప సమాధాన ప్రశ్నలు (5 మార్కులు)

**1. బూర్గుల రామకృష్ణారావు గురించి రాయండి.**

జ. ఈ కమిటీ అప్పటి ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు, ఐజిపి మోహనప్ప, పోలీస్ కమీషనర్ శివకుమార్‌లాల్, డిసిపి సుందర్ పిల్లై, బ్రిగేడియర్ సుబ్బయ్య, సిటీ కాలేజ్ ప్రిన్సిపాల్ రాంలాల్, హైదరాబాద్ కలెక్టర్, ఇతర అధికారులను కూడా విచారించింది. ఈ విచారణ పూర్తయిన తరవాత 28 డిసెంబర్ 1952 న పూర్తి నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. ఇందులో పత్తర ఘట్, సిటీ కాలేజ్, అఫ్జల్‌గంజ్ ప్రాంతాలలో కాల్పులు జరిగిన సమయంలో పోలీసులకు, రాజకీయ నాయకులకు, ప్రతినిధులకు మధ్య సమన్వయం లోపించింది. పోలీసులు కాల్పులు చేపట్టినప్పటికి పరిస్థితిని అదుపు చేయలేకపోయారని కమిటీ పేర్కొంది. అదేవిధంగా నలభై వేలకు పైగా ఉద్యమకారులు పెద్ద ర్యాలీ తీయాలనే బలమైన సంకల్పంతో ఉండటం వల్ల పరిస్థితి అదుపులోకి రాలేదన్నారు. ఉద్యమకారులు వైర్ లెస్ వ్యాను ధ్వంసం చేయడంతో పాటు పోలీసులపైకి రాళ్ళు రువ్వుతూ పోలీసు స్టేషన్‌పై దాడికి ప్రయత్నించారు. ఈ పరిస్థితులలో పోలీసులు కాల్పులు జరిపారు.

**2. తెలంగాణ ప్రజా సమితి గురించి రాయండి.**

జ. తెలంగాణ ప్రజా సమితి (టిపిఎస్) లేక తెలంగాణ పీపుల్స్ కన్వెన్షన్ భారతదేశంలో ఉన్న ఒక రాజకీయ పార్టీ. ఇది 1969 లో స్థాపించబడింది. దీని వ్యవస్థాపక అధ్యక్షులు అనంతుల మదన్మో హన్. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సాధించడం కోసం టిపిఎస్ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అనేక ప్రదర్శనలు, ర్యాలీలు నిర్వహించింది. జూన్, 1969 న హైదరాబాద్ లో నిర్వహించిన సాధారణ సమ్మె హింసాత్మకమై టిపిఎస్ మద్దతుదారులకు, పోలీసులకు, సమైక్య రాష్ట్ర మద్దతుదారులకు మధ్య తీవ్ర ఘర్షణకు దారితీసింది. ఈ తొలి దశ ఉద్యమంలో మహిళలు కూడా ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉద్యమం తీవ్రమవడంతో ప్రభుత్వ కార్యక్రమాలన్నీ స్తంభించిపోయాయి. ఇందులో విద్యార్థులు, మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. అన్ని వయస్సులకు చెందిన మహిళలు ఈ ఉద్యమంలో పాల్గొన్నారు. ఈశ్వరీబాయి, సి.కె. కనకరత్నమ్మ, శాంతాబాయి, మేయర్ కుముద్ నాయక్, సులోచన సర్వోత్తమరెడ్డి, శర్మిష్ఠా రెడ్డి, అమృతా రెడ్డి, శ్రీమతి వెంకటేశ్వర యాదవ్, ఆరుట్ల కమలాదేవి ఇంకా ఇతరులు ఈ ఉద్యమంలో పాల్గొని నాయకత్వం వహించారు. మే 1, 1969 న హన్మకొండలో మహిళా సమావేశం నిర్వహించారు. 23 మే, 1969 న మదన్మోహన్ స్థానంలో మర్రి చెన్నారెడ్డిని తెలంగాణ ప్రజాసమితికి అధ్యక్షునిగా ఏకగ్రీవంగా

ఎన్నుకున్నారు. ఈ ఉద్యమంలో రాజకీయనాయకుల ప్రవేశాన్ని తీవ్రంగా వ్యతిరేకించిన విద్యార్థుల కారణంగా ఇది రెండుగా చీలిపోయింది. విద్యార్థుల నాయకత్వంలో పోటీ తెలంగాణ ప్రజా సమితి ఏర్పడింది.

**3. రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ సంఘం - 1953 గురించి రాయండి.**

జ. ఈ పరిస్థితులలో కేంద్ర ప్రభుత్వం ఒకే భాష, ఒకే రాష్ట్రం భావనతో భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు ప్రయత్నాలు ప్రారంభించింది. అయితే తెలంగాణ ప్రజలు ఈ ఆలోచనను తిరస్కరించారు. ఈ సమస్యను అధిగమించడానికి కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకుని రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు బూర్గుల రామకృష్ణారావు, బెజవాడ గోపాల్ రెడ్డిలతో చర్చించి పెద్దమనుషుల ఒప్పందంపై సంతకాలు చేయించింది. ఈ ఒప్పందం ద్వారా ఇచ్చిన హామీలతో నవంబర్ 1, 1956 న మొదటి భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ అవతరించింది. అయితే ఈ ఒప్పంద హామీలను ఆంధ్ర నాయకులు ఆదినుంచి అమలు పర్చడంలో నిర్లక్ష్యం వహించారు.

## అతి స్వల్ప సమాధాన ప్రశ్నలు (2 మార్కులు)

**1. జస్టిస్ జగన్ మోహన్ రెడ్డి కమిటీ గురించి రాయండి.**

జ. 1952 సెప్టెంబర్ 3, 4 తేదీలలో హైదరాబాద్ లో ముల్కీ ఉద్యమకారుల పై జరిపిన పోలీసు కాల్పుల ఘటనను విచారించడానికి జస్టిస్ పింగళి జగన్ మోహన్ రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర ప్రభుత్వం ఒక కమిటీని నియమించింది. ఈ కమిటీ హైకోర్టు, పథర్‌ఘట్, అఫ్జల్ గంజ్ ప్రాంతాలలో పర్యటించి ప్రజలను విచారించింది. వందకు పైగా ప్రత్యక్ష సాక్షులను అడిగి కమిటీ సంఘటన వివరాలు తెలుసుకుంది.

**2. మర్రి చెన్నారెడ్డి గురించి రాయండి.**

జ. ప్రత్యేక తెలంగాణ ఉద్యమానికి సంఘీభావం ప్రకటించి కాంగ్రెస్ నాయకుడు మర్రి చెన్నారెడ్డి ఈ ఉద్యమంలో ప్రవేశించారు. ఏప్రిల్ చివరి వరకు కూడా ఈ ఉద్యమం రాజకీయ నాయకుల ప్రవేశం లేకుండా విద్యార్థులు, యువత నాయకత్వంలో కొనసాగింది.

**3. 1952 ముల్కీ ఉద్యమం గురించి రాయండి.**

జ. వరంగల్‌లో ప్రారంభమైన ముల్కీ ఉద్యమం రాష్ట్రమంతా వ్యాపించడంతో పాటు హైదరాబాద్‌పై గొప్ప ప్రభావం చూపింది. ఆగస్టు 30 జరిగిన పోలీసుల లాఠీఛార్జీ సంఘటనల పర్యవసానంగా హైదరాబాద్లో విద్యార్థులు సమ్మె నిర్వహించి ఆగస్టు 31, 1952 న సైఫాబాద్ కాలేజ్ నుంచి ఆబిడ్స్ వరకు, పెద్ద ర్యాలీ నిర్వహించారు. సెప్టెంబర్ 2, 1952 న హైదరాబాద్ సిటీ పోలీస్ కమీషనర్ తల్లిదండ్రులు తమ పిల్లలు అసాంఘిక కార్యకలాపాలలో, హింస సంఘటనలలో పాల్గొనకుండా జాగ్రత వహించాలని, ఒకవేళ అటువంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఉత్తర్వులు జారీ చేశారు.

**4. కాళోజి నారాయణరావు గురించి రాయండి.**

జ. కాళోజీగా ప్రఖ్యాతిగాంచిన కాళోజీ నారాయణరావు 1914 సెప్టెంబర్ 09న బీజాపూర్ జిల్లాలోని రెట్టహళ్ళిలో జన్మించారు. 1939లో లా విద్యను పూర్తి చేశారు. ఇతడు తెలుగు, కన్నడ, మరాఠి, ఉర్దూ, ఇంగ్లీష్‌లలో పాండిత్యం కలవారు ఇతని రచన 'నా గొడవ'.

అధ్యాయం **11**

# తెలంగాణ రాష్ట్రోద్యమం (1971-2014)

## దీర్ఘ సమాధాన ప్రశ్నలు (10 మార్కులు)

**1. తెలంగాణ మలిదశ ఉద్యమంలో ప్రధాన నిరసన రూపాలను చర్చించండి.**

జ. 1969-70 లలో వచ్చిన ప్రత్యేక తెలంగాణ ఉద్యమాన్ని కొన్ని చట్టపర, రాజకీయ చర్యల ద్వారా నిరోధించగలిగినప్పటికి తమకు జరుగుతున్న అన్యాయాలపై తెలంగాణలోని వివిధ వర్గాల ప్రజలలో అసంతృప్తి రగులుతూనే ఉంది. అయితే ఈ మలిదశ ఉద్యమం కూడా దానికి కొనసాగింపు అయినప్పటికీ దీనికి అదనంగా కొన్ని ప్రత్యేక కారణాలు కూడా ఉన్నాయి. తెలంగాణలో అనేక సంస్థలు, వేదికలు, వ్యక్తులు తెలంగాణ వెనుకబాటు, అభివృద్ధిపై చర్చలు పెడుతూనే ఉన్నారు. 1985 లో తెలంగాణ సమస్యలపై అధ్యయనం చేసేందుకు కరీంనగర్ లో విద్యావంతుల సదస్సు ఏర్పాటైంది. 1986 లో తెలంగాణ ఇన్ఫర్మేషన్ ట్రస్టు ఏర్పడింది. తరవాత కొంతకాలం 'మా తెలంగాణ' అనే మాసపత్రికను ప్రారంభించి ఏడు నెలలు నడిపారు. ఆర్థిక ఇబ్బందులవల్ల దీన్ని కొనసాగించలేకపోయారు. 1988 లో తెలంగాణ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయాలపై రాష్ట్ర అసెంబ్లీలో పెద్దస్థాయిలో చర్చ జరిగింది. 1989 లో తెలంగాణ అభివృద్ధి ఫోరం వివిధ కార్యక్రమాలు చేపట్టింది. 1991 లో తెలంగాణ స్టూడెంట్స్ ఫ్రంట్, తెలంగాణ లిబరేషన్ ఫ్రంట్ ఆధ్వర్యంలో ఉస్మానియా విశ్వవిద్యాలయంలో అనేక ఆందోళనలు జరిగాయి. తెలంగాణ స్టూడెంట్స్ ఫ్రంట్ కాకతీయ విశ్వవిద్యాలయ శాఖ 1992 లో ఏర్పడింది. 1992 లో కె.వి. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో తెలంగాణ ఇంజనీర్ల సంఘం తెలంగాణ సమస్యలపై అప్పటి ప్రధాని పి.వి. నరసింహారావు ప్రభుత్వానికి నివేదికలు సమర్పించింది.

1996 లో తెలంగాణ ప్రజాసమితి ఆధ్వర్యంలోని వరంగల్ సదస్సులో తెలంగాణ మహాసభ, తెలంగాణ ప్రజాపార్టీ ఆవిర్భవించాయి. అఖిల భారత ప్రజా ప్రతిఘటన వేదిక ఆధ్వర్యంలో ప్రముఖ స్వతంత్ర్యయోధుడు, కవి కాళోజీ నారాయణరావు నేతృత్వంలో ప్రజాస్వామిక తెలంగాణ సదస్సు 1997 డిసెంబర్ లో జరిగింది. ఆతర్వాత తెలంగాణ జనసభ రూపుదిద్దుకుంది. 1998 లో డాక్టర్ జయశంకర్ ఆధ్వర్యంలో తెలంగాణ సంస్థల విలీనంతో తెలంగాణ ఐక్యవేదిక ఏర్పడింది. అదేవిధంగా మాజీమంత్రి ఇంద్రారెడ్డి అధ్యక్షతన తెలంగాణ ఉద్యమ కమిటీ ఆవిర్భవించింది. ఉద్యమం కేవలం హైదరాబాద్ కే పరిమితం కాకుండా దేశవిదేశాల్లోని తెలంగాణ ప్రజల్లోకి విస్తరించింది. 1999 లో అమెరికాలోని న్యూయార్క్ లో తెలంగాణ డెవలప్మెంట్ ఫోరమ్ ఏర్పడింది.

**2. 610 జీఓ పై వ్యాసం రాయండి.**

జ. ఆంధ్రప్రదేశ్ అవతరించిన నాటి నుంచి తలెత్తుతున్న వేర్పాటువాదాన్ని ప్రభుత్వాలు అనేక రకాల పథకాలు, ఒప్పందాలు, జీవోలతో చల్లార్చే ప్రయత్నం చేస్తూనే ఉన్నారు. 1983 లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి అయిన ఎన్.టి. రామారావు తెలంగాణ ప్రాంత ఉద్యోగాలను ఈ ప్రాంత నిరుద్యోగులకే ఇవ్వాలనే తెలంగాణ ప్రజల డిమాండ్ పై సానుకూలంగా స్పందించారు. తెలంగాణ ప్రాంతంలోని 60 వేల ఉద్యోగాలలో ఆంధ్ర ప్రాంత ప్రజలు ఉన్నారని వారిని వెంటనే ఖాళీ చేయించి తెలంగాణ వారిని నియమించాలని ఇచ్చిన కమిటీల సిఫారసు అమలు చేయడం కోసం ఈ జీవోను విడుదల చేశారు. అక్రమంగా తెలంగాణ ప్రాంతంలో ఉద్యోగాల్లో చేరిన వారిని సూపర్ న్యూమరీ పోస్టుల ద్వారా ఆంధ్రప్రాంతానికి పంపిస్తామని కూడా వాగ్దానం చేశారు. ఈ జీఓలో ప్రధానంగా రాష్ట్రపతి ఉత్తర్వులు అమలులోకి వచ్చినప్పటి నుంచి ఈ జీవో జారీ అయ్యేవరకు తెలంగాణ ప్రాంతంలోని జిల్లాల్లో, జోన్లలో నిబంధనలకు విరుద్ధంగా నియమించిన స్థానికేతరులను వారి ప్రాంతాలకు మార్చి 31, 1986 వరకు పంపించాలి. వారిని బదిలీ చేయడానికి వీలుగా ఆయా ప్రాంతాలలో అవసరమైతే అదనపు ఉద్యోగాలను సూపర్ న్యూమరీ కోటా కింద కల్పించాలి. ఇంకా అక్రమ నియామకాలు, పదోన్నతులకు సంబంధించిన వివాదాలపై తెలంగాణ ఉద్యోగుల విజ్ఞప్తులను మార్చి 31, 1986 లోగా పరిష్కరించాలి. బదిలీలను అవసరమైతే తప్పు చేయరాదు. ఇంకా రాష్ట్రపతి ఉత్తర్వులు అమలులోకి వచ్చినప్పటి నుంచి జరిగిన నియామకాలు, పదోన్నతులను పునఃపరిశీలించాలి. దీన్ని సచివాలయ విభాగాలు జూన్ 30, 1986లోగా పూర్తి చేయాలి. జూరాల, శ్రీశైలం ఎడమకాలువ, శ్రీరాంసాగర్ ప్రాజెక్టుల కోసం నాన్ గెజిటెడ్ కేడర్లలో నియమించిన స్థానికేతరులను వారికి సంబంధించిన జోన్లకు బదిలీ చేయాలి. బోగస్ సర్టిఫికెట్ల ద్వారా ఉద్యోగాలలో నియమితులైన స్థానికేతరులపై చర్యలు తీసుకోవాలనే అంశాలపై అనేక ఉల్లంఘనలు జరిగాయి. నాయకత్వంలో చిత్తశుద్ధి లేకపోవడం వల్ల నిబంధనలలోని లొసుగులను ఆసరాగా చేసుకుని ఈ 610 జీవో అమలు కాకుండా అన్ని రకాల ప్రయత్నాలు చేసిన ఉద్యోగులపై చర్య తీసుకోలేకపోయారు. 1989 వరకు అధికారంలో ఉన్న రామారావు ప్రభుత్వం ఈ జీవోను అమలుపర్చలేదు. తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, రామారావు, చంద్రబాబు ప్రభుత్వాలు కూడా దీన్ని పట్టించుకోలేదు. అయితే తెలంగాణ ఉద్యమం ఉధృతితో 610 జీఓ అమలు కోసం డిమాండ్ తీవ్రం కావడంతో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ జీవో అమలు సాధ్యాసాధ్యాలను పరిశీలించడానికి 'గిర్‌గ్లాని' ఏకసభ్య కమిటీని నియమించింది. దీని తరువాత ప్రకాశ్ రెడ్డి నాయకత్వంలో మరొక కమిటీని కూడా నియమించడం జరిగింది. అయితే ఈ కమిటీ తన మధ్యంతర నివేదికలో తెలంగాణలో ఆంధ్ర ఉద్యోగులు స్వల్ప సంఖ్యలోనే స్థిరపడ్డారని పేర్కొంది. దీంతో తెలంగాణ ప్రజలు ఆగ్రహావేశాలకు లోనై ఉద్యమాన్ని ఉధృతం చేశారు.

**3. తెలంగాణ రాష్ట్ర సమితి ఆవిర్భావం గురించి చర్చించండి.**

జ. ఈ సమయంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాలలో అనూహ్య పరిణామాలు చోటు చేసుకున్నాయి. తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేసి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఏప్రిల్ 27, 2001 న తెలంగాణ రాష్ట్ర సమితి (టిఆర్ఎస్) పార్టీని స్థాపించారు. టిఆర్ఎస్ పార్టీ ఏర్పాటు తెలంగాణ ఉద్యమంలో కీలక మలుపుగా భావించవచ్చు. తెలంగాణ సాధనకోసం ఆవిర్భవించిన పార్టీ కావడంతో టిఆర్ఎస్ ను ప్రజలు ఆదరించారు. ఆ పార్టీ ఎదుర్కొన్న తొలి ఎన్నికల్లోనే ఊహించని విజయాన్ని అందించారు. ఈ పార్టీని ఆరంభించే సమయంలోనే అధినేత కెసిఆర్ ఇది పూర్తిగా ఉద్యమ పార్టీ అని, చేపట్టే అన్ని కార్యక్రమాలు, వ్యూహాలు ప్రత్యేక రాష్ట్ర సాధన కోసమేనని ప్రకటించారు.

లక్ష్య సాధనకోసం ఎన్నికల వ్యూహాన్ని, వివిధ రూపాలలో చేపట్టబోయే నిరసనలలో ప్రజాసమూహాన్ని భాగస్వామ్యం చేయడం వంటివి చేస్తామన్నారు. తెలంగాణ రాష్ట్ర సమితి మొదట తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆవశ్యకతపై భావజాల వ్యాప్తిని ఉధృతం చేసింది.

2004 సాధారణ ఎన్నికలలో టిఆర్ఎస్ బలమైన రాజకీయ పార్టీగా అవతరించి గమనించదగ్గ సీట్లలో గెలిచింది. అంతకు ముందు తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర డిమాండను పరిగణలోకి తీసుకోవాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీతో కలిసి టిఆర్ఎస్ కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్‌డిఎకు తీర్మానం చేసి పంపింది. అప్పటి రాజకీయ పరిస్థితులలో ఈ డిమాండ్ ను కేంద్రప్రభుత్వం పరిగణలోకి తీసుకోలేదు. దీంతో ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం తీవ్రతరమైంది. తెలంగాణ డిమాండ్‌ను జాతీయస్థాయికి తీసుకెళ్లిన టిఆర్ఎస్ చిన్న రాష్ట్రాల డిమాండ్ కు మద్దతుగా ఉన్న ఇతర రాజకీయ పార్టీలను కలుపుకుని 'చిన్న రాష్ట్రాల సమాఖ్య'ను ఏర్పాటు చేసింది. మరోవైపు అక్టోబర్, 2008 న కాకినాడలో జరిగిన సమావేశంలో బిజెపి కూడా తెలంగాణకు మద్దతు తెలిపింది. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర డిమాండ్ కు తెలుగుదేశం పార్టీ కూడా మద్దతు తెలిపింది. సిపిఐ, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ కూడా తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర డిమాండ్ కు మద్దతు తెలుపుతూ తీర్మానం చేశాయి. మావోయిస్టు పార్టీ కూడా తెలంగాణ ప్రత్యేక రాష్ట్రమనేది ప్రజల చిరకాల వాంఛ అని దీన్ని తమ పార్టీ సమర్థిస్తుందని ప్రకటించింది. 2004 ఎన్నికలలో విజయం సాధించి కేంద్ర రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ఎన్నికల పొత్తుకు కొనసాగింపుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలలో టిఆర్ఎస్ భాగమైంది. అయితే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుపై ఇచ్చిన వాగ్దానాలను నిలుపుకోకపోవడంతో తిరిగి టిఆర్ఎస్ సంకీర్ణ ప్రభుత్వంలో తమ పదవులకు రాజీనామా చేసి ఉద్యమాన్ని ఉధృతం చేసింది.

తరవాత 2009 ఎన్నికలలో టిఆర్ఎస్, టిడిపి, వామపక్షాలతో కలిసి ఐక్యకూటమిగా ఏర్పడింది. అయితే కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా బలమైన పోటీ ఇచ్చినప్పటికి ఎన్నికలలో ఈ కూటమి విజయం సాధించలేకపోయింది. కేంద్రరాష్ట్రాలలో తిరిగి కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలోని యుపిఎ ప్రభుత్వాలను ఏర్పాటు చేసింది.

## స్వల్ప సమాధాన ప్రశ్నలు (5 మార్కులు)

**1. శ్రీకృష్ణ కమిటీ గురించి రాయండి.**

జ. ఫిబ్రవరి 3, 2010 న ప్రత్యేక తెలంగాణ అంశం పరిశీలించడానికి కేంద్రప్రభుత్వం జస్టీస్ శ్రీకృష్ణ ఆధ్వర్యంలో ఐదుగురు సభ్యుల కమిటీని నియమించింది. ఈ కమిటీ రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లోను విస్తృతంగా పర్యటించి, ప్రత్యేక రాష్ట్రంపై అన్ని వర్గాల అభిప్రాయాలను సేకరించి దాదాపు మొత్తం లక్ష దరఖాస్తులను స్వీకరించింది. 2011 జనవరి 6న కేంద్రం మంత్రిత్వశాఖ శ్రీకృష్ణ కమిటీ 505 పేజీల నివేదికను విడుదల చేసింది. తెలంగాణ కమిటీకి ఆరు పరిష్కారాలను సూచించింది.

1. రాష్ట్రాన్ని యథాతథంగా ఉంచడం.
2. రాష్ట్రాన్ని విభజించి హైదరాబాద్‌ను కేంద్రపాలిత ప్రాంతం చేయడం, రెండు రాష్ట్రాలకు రెండు కొత్త రాజధానుల ఏర్పాటు.
3. రాయలసీమ, తెలంగాణను కలిపి రాయల తెలంగాణగా ఏర్పాటు చేయడం, కోస్తాంధ్రను ఒక రాష్ట్రంగా చేయడం, హైదరాబాదు రాయల తెలంగాణలో భాగంగా చేయడం.

4. రాష్ట్రాన్ని సీమాంధ్ర, తెలంగాణాలుగా విభజించి, గ్రేటర్ హైదరాబాద్ పరిధిని పెంచి దాన్ని కేంద్రపాలిత ప్రాంతంగా చేయడం.
5. రాష్ట్రాన్ని సీమాంధ్ర, తెలంగాణాలుగా విభజించి హైదరాబాద్ ను తెలంగాణ రాజధానిగా చేయడం, సీమాంధ్రకు కొత్త రాజధాని ఏర్పాటు.
6. రాష్ట్రాన్ని సమైక్యంగా ఉంచి తెలంగాణ ప్రాంత అభివృద్ధికి, రాజకీయ సాధికారతకు చట్టపరమైన చర్యలు తీసుకోవడం, చట్టబద్ధ అధికారాలతో తెలంగాణ ప్రాంతీయ అభివృద్ధి మండలిని ఏర్పాటు చేయడం.

అయితే ఈ కమిటీ నివేదికపై ప్రజల్లో భిన్న స్పందనలు వ్యక్తమయ్యాయి. తెలంగాణ ప్రజలు ఇది మరో మోసంగా భావించారు. ప్రత్యేక తెలంగాణ ఇవ్వరాదని నచ్చజెప్పడానికి శ్రీకృష్ణ కమిటీ తమ పరిధులు దాటి వ్యవహరించిందని రహస్యంగా ఉంచిన ఎనిమిదవ అధ్యాయం పై దాఖలైన దానిపై హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. ఇది కూడా ప్రజల ఆకాంక్షలను నెరవేర్చలేకపోయింది.

**2. ఆరుసూత్రాల పథకం గురించి రాయండి.**

జ. 1973 సెప్టెంబర్ 21 న ఆరుసూత్రాల పథకాన్ని కేంద్రప్రభుత్వం ప్రకటించింది. ఇందులోని ప్రధానాంశాలు ఈ విధంగా ఉన్నాయి.

1. రాష్ట్రంలో వెనుకబడ్డ ప్రాంతాల అభివృద్ధి కోసం అదేవిధంగా రాష్ట్ర రాజధాని ప్రగతి కోసం నిధులను కేటాయించాలి. దీనికోసం ప్రణాళికలను తయారు చేయాలి. ఇందుకోసం వెనుకబడిన ప్రాంతాలకు ప్రాతినిధ్యం వహించే శాసనసభ్యులతో పాటు ఇతర నిపుణులకు భాగస్వామ్యం కల్పిస్తూ రాష్ట్రస్థాయి ప్రణాళికా బోర్డును, వెనుకబడ్డ ప్రాంతాలకు సంబంధించిన ఉపసంఘాలను నియమించాలి.
2. విద్యాసంస్థలలో స్థానిక అభ్యర్థులకు ప్రాధాన్యత నిచ్చే విషయంలో రాష్ట్రానికంతా ఒక విధానాన్ని పాటించాలి. రాజధాని ప్రాంతంలో ఉన్నత విద్యావసతులను పెంచడానికి కేంద్రీయ విశ్వవిద్యాలయాన్ని స్థాపించాలి.
3. ఒక నిర్ణీత స్థాయి వరకు ప్రభుత్వ ఉద్యోగ నియామకాలలో స్థానికులకే ప్రాధాన్యత ఇవ్వాలి. ప్రమోషన్ల విషయంలో కూడా ఒక నిర్ణీత స్థాయి వరకు ఈ నిబంధనలు పాటించాలి.
4. ఉద్యోగ నియామకాలు, సీనియారిటీ, ప్రమోషన్ వంటి విషయాలలో వచ్చే ఫిర్యాదులను పరిశీలించడానికి ఉన్నతాధికారులు గల ఒక అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్‌ను నియమించాలి. ఈ ట్రిబ్యునల్ ఇచ్చే తీర్పులను రాష్ట్ర ప్రభుత్వం విధిగా అమలు చేయాలి.
5. పై సూత్రాలను పాటించడంలో ఎదురయ్యే న్యాయపరమైన చిక్కులను, అనిశ్చిత పరిస్థితులను నివారించడానికి భారత రాజ్యాంగాన్ని సవరించే అధికారాన్ని రాష్ట్రపతికి కలిగించాలి.
6. పైన సూచించిన వాటిని పాటిస్తే ముల్కీ నిబంధనలు, తెలంగాణ ప్రాంతీయ కమిటీ కొనసాగింపు అనవసరమవుతాయి.

**3. భువనగిరి డిక్లరేషన్ గురించి రాయండి.**

జ. 1997 మార్చి 7, 8 తేదీలలో ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం భువనగిరిలో సదస్సు జరిగింది. తెలంగాణ ప్రాంతానికి రావల్సిన న్యాయమైన వాటా, హక్కుల సాధనకోసం ఈ సభ తీర్మానిస్తూ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి నిర్మాణాత్మక

కృషి ప్రారంభించింది. ఈ సదస్సు చేసిన ఇతర తీర్మానాలు ఈ విధంగా ఉన్నాయి. తెలంగాణలో కరెంటు కోతను పూర్తిగా ఎత్తివేయాలి. మిగులు, బంజరు, మాన్యం, శిఖం భూములను పేదలకు పంపిణీ చేయాలి. 1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి. ఇప్పటికే స్వాధీనం చేసుకన్న అటవీ భూములను ఆదివాసులకు తిరిగి ఇవ్వాలి. తెలంగాణ ప్రజలపై అణిచివేతను ఆపాలి. సభలు, సమావేశాలు నిర్వహించుకునే స్వేచ్ఛాపూరిత వాతావరణం ఉండాలి. ప్రసార సాధనాల్లో తెలంగాణ భాషను, యాసను అవమానించే ధోరణులను తీవ్రంగా వ్యతిరేకించాలి. అదేవిధంగా తెలంగాణ ఉద్యమానికి గతంలో వెన్నుపోటు పొడిచిన నాయకుల తీరును సదస్సు ఖండించింది.

తరవాత సూర్యాపేటలో జరిగిన సదస్సులో కూడా ఈ అంశాలపై విస్తృతంగా చర్చించారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ఐక్య ఉద్యమాలను నిర్మించాలని తెలంగాణకు జరుగుతున్న వివక్షపై వివిధ రూపాలలో ప్రచార కార్యక్రమాలను నిర్వహించి ప్రజలను చైతన్యవంతులను చేయాలని తీర్మానించారు. దీని తరువాత తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం క్రమంలో మరో మైలురాయి వరంగల్ డిక్లరేషన్.

**4. వరంగల్ డిక్లరేషన్ గురించి రాయండి.**

జ. 1997లో వరంగల్ లో జరిగిన సదస్సు తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆవశ్యకతతో పాటు ఇతర అంశాలను కూడా చర్చించింది. కేంద్రరాష్ట్ర సంబంధాలలో కూడా మార్పు రావాలని, అధికారాల్లో, నిధుల పంపిణీలో అత్యధిక భాగం రాష్ట్రాలకు చెందాలని కోరింది. కేంద్ర రాష్ట్ర సంబంధాలను ఇప్పుడున్నట్లు కాకుండా రాష్ట్రాల ప్రయోజనాలకు అనుకూలంగా మార్చాలని సర్కారియా కమీషన్ చేసిన సూచనలను అమలుచేయాలని డిమాండ్ చేసింది. ప్రపంచ బ్యాంకు విధానాలకు దాసోహం కాకుండా స్థానిక వనరులతో స్వావలంబన విధానాలతో కిందిస్థాయి నుంచి అభివృద్ధి జరగాలని డిమాండ్ చేసింది. తెలంగాణలోని అన్ని జిల్లాల్లోని ప్రజల సమస్యలకు నిర్దిష్టమైన పరిష్కార మార్గాలను చూపించే అభివృద్ధి విధానం ఉండాలని కోరింది. అన్ని ప్రజాసముదాయాలకు అభివృద్ధి ఫలాలు అందాలి. ప్రజలు జీవించే హక్కు మీద జరుగుతున్న దాడులను పూర్తిగా నిలువరించే, ప్రజలకు నిజమైన ప్రాతినిధ్యాన్ని కల్పించే రాజకీయ వ్యవస్థ కలిగిన తెలంగాణ రాష్ట్రం కావాలని డిమాండ్ చేసింది. ఈ ప్రజాస్వామ్య తెలంగాణ రాష్ట్రాన్ని లక్ష్యంగా పెట్టుకుని ప్రభుత్వంతో, పాలకవర్గాలతో, అధికార రాజకీయ వ్యవస్థలతో పోరాటం చేయాలని ఈ సదస్సు పిలుపునిచ్చింది. ప్రజాస్వామ్య తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనవల్లనే ఈ డిమాండ్లు సాకారమవుతాయని అందుకోసం ప్రజలను సమాయత్తం చేయాలని వరంగల్ డిక్లరేషన్ పిలుపునిచ్చింది. ప్రొ. జయశంకర్, ప్రొ. జనార్ధనరావు వంటి మేధావులు అమెరికాలో ఉన్న తెలంగాణ వారితో నిరంతరం సదస్సులు, సమావేశాలు నిర్వహిస్తూ, సంబంధాలు కొనసాగిస్తూ తెలంగాణకు జరుగుతున్న అన్యాయాలను ఎత్తిచూపారు. దీనివల్ల ప్రత్యక్షంగా, పరోక్షంగా ఇతర దేశాలలో నివసిస్తున్న వారు కూడా తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారు.

## అతి స్వల్ప సమాధాన ప్రశ్నలు (2 మార్కులు)

**1. టిజెఎసి గురించి రాయండి.**

జ. తెలంగాణ కోసం ఉద్యమిస్తున్న అన్ని వర్గాలు, సంఘాలు ఒకే వేదిక కింద ఉద్యమాన్ని కొనసాగించాలన్న ఉద్దేశంతో తెలంగాణ ఐక్య కార్యాచరణ కమిటీ (తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ–టిజేఏసీ) ఏర్పడింది. దానికి ప్రొఫెసర్ కోదండరాంను చైర్మన్ గా ఎన్నుకున్నారు. తెలంగాణాలోని మెజారిటీ రాజకీయ పార్టీలు ఈ

జెఏసీలో భాగమయ్యాయి. దీంతో పాటు అన్ని విశ్వవిద్యాలయాల్లో విద్యార్థి జేఏసీలు ఏర్పడ్డాయి. అన్ని జిల్లాల్లో ఈ జేఏసీ శాఖలు ఏర్పడ్డాయి. కులాల వారీగా, వృత్తుల వారీగా చివరకు సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు ఆయాస్థాయిల్లో జేఏసీలను ఏర్పాటు చేసుకుని ఉద్యమ బాట పట్టారు.

**2. తెలంగాణ ఉద్యమంలో ప్రసార మాధ్యమాల పాత్ర గురించి రాయండి.**

జ. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రోద్యమంలో కుల, సంఘాలు, ఉద్యోగులు, విద్యార్థులు, మేధావులు, న్యాయవాదులు, పాత్రికేయులు, మహిళలు, అన్ని వర్గాల ప్రజలు పాల్గొన్నప్పటికి, ఉద్యమ సమయంలో దినపత్రికలలో ఆ వార్తలకు సరియైన చోటు లభించలేదు. దీనికి ప్రధాన కారణం తెలంగాణ ప్రాంతం నుంచి వెలువడుతున్న ప్రధాన దినపత్రికలు చాలావరకు ఆంధ్ర వ్యక్తుల యాజమాన్యంలో ఉండడం, అందులో ఆంధ్రప్రాంత విలేకరులు, సంపాదకులు కీలక స్థాయిలో ఉండడం. అందువల్ల తమ ప్రత్యేక రాష్ట్రోద్యమాన్ని అందుకు గల కారణాలను విశ్లేషించడంలో పత్రికలు నిస్పాక్షికంగా ఉండడం లేదని తెలంగాణ ప్రజలు భావించారు. తమ యాస, భాష, సంస్కృతిని కించపరుస్తూ పరోక్షంగా తమపై ఆధిపత్య భావజాలాన్ని రుద్దుతున్నారనే అభిప్రాయం బలపడింది.

**3. తెలంగాణ ఉద్యమంలో విద్యార్థుల పాత్ర గురించి రాయండి.**

జ. తెలంగాణ మలిదశ ఉద్యమం సజీవంగా ఉంచడంలో విద్యార్థుల పాత్ర చరిత్రలో చిరస్థాయిగా ఉంటుంది. ఉద్యమాల పురిగడ్డ ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కాలేజీ తెలంగాణ ఉద్యమానికి కీలక కేంద్రంగా పనిచేసింది. విశ్వవిద్యాలయంలోని అన్ని విద్యార్థి సంఘాలు కలిసి విద్యార్థి ఐక్యకార్యాచరణ సమితిగా ఏర్పడి, మిలిటెంట్ ఉద్యమాలను రూపొందించుకుని, తెలంగాణను ప్రత్యేక రాష్ట్రంగా ప్రకటించక తప్పని పరిస్థితులు కల్పించాయి. ఉస్మానియా విశ్వవిద్యాలయంతో పాటు తెలంగాణలోని కాకతీయ, శాతవాహన, తెలంగాణ, నల్లగొండ, పాలమూరు, విశ్వవిద్యాలయ విద్యార్థినీ, విద్యార్థులు కెసిఆర్ ఆమరణ నిరాహారదీక్ష సమయంలో, తర్వాత దశలో వివిధ రూపాలలో తమ నిరసన వ్యక్తం చేశారు.

**4. మిలియన్ మార్చ్ గురించి రాయండి.**

జ. సెప్టెంబర్ 30, 2013 తేదీలోగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ప్రకటించాలని కేంద్రప్రభుత్వానికి టిజెఏసీ గడువు విధించింది. ఈ తేదీ లోపు తెలంగాణ ప్రకటన రాకపోవడంతో అదేరోజు సెప్టెంబర్ 30, 2013 న గాంధీజీ దండయాత్ర తరహాలో తెలంగాణ మార్చ్ ని నిర్వహించాలని టిజెఏసీ నిర్ణయించింది. దీనికి పోలీసులు శాంతిభద్రతలకు భంగం వాటిల్లుతుందనే నెపంతో అనుమతి నిరాకరించారు. అయితే జెఏసి నాయకులు శాంతియుతంగా మార్చ్ జరుపుతామని ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం తరువాత అనుమతినిచ్చింది. అయినప్పటికీ అన్ని ఎక్స్ ప్రెస్ రైళ్ళను, ప్యాసింజర్ రైళ్లను, లోకల్ రైళ్ళను రద్దు చేశారు. పోలీసులు ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి విద్యార్థులు ఈ మార్చ్‌లో పాల్గొనకుండా కట్టుదిట్టమైన చర్యలను చేపట్టారు.

అధ్యాయం **12**

# జాతరలు, పండుగలు

## స్వల్ప సమాధాన ప్రశ్నలు (5 మార్కులు)

**1. సమ్మక్క-సారలక్క జాతర గురించి రాయండి.**

జ. తెలంగాణలోని మరో పెద్ద గిరిజన పండుగ సమ్మక్క-సారలక్క జాతర లేదా మేడారం జాతర. సాంప్రదాయం ప్రకారం సమ్మక్క-సారలక్క తల్లి కూతుళ్ళు. వీరు కాకతీయ రెండో ప్రతాపరుద్రునికి సమకాలీకులు. రాజుగారి రెవెన్యూ అధికారులు గిరిజనులను నానారకాలుగా పన్ను భారంతో వేధించేవారు. దీనికి వ్యతిరేఖంగా సమ్మక-సారలక్క తిరుగుబాటు లేవదీసారు. యుద్ధభూమిలో ప్రాణాలు కోల్పోయారు. మేడారం జాతరగా ప్రసిద్ధి పొందిన ఈ గిరిజన జాతర నేడు ప్రపంచంలోని అతి పెద్ద, ప్రసిద్ధిగాంచిన జాతరగా పేరుపొందింది. ఈ జాతరకు సమ్మక్క-సారలక్క గద్దెల వద్ద బంగారం (బెల్లం) ముద్దలు మొక్కుగా భక్తులు చెల్లించుకుంటారు. కర్ణాటక, ఛత్తీస్‌ఘర్, ఒరిస్సా, ఝార్ఖండ్, మహారాష్ట్ర మొదలైన ప్రాంతాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు ఈ జాతరకు హాజరవుతున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ జాతరకు అన్ని రకాల ఏర్పాట్లు చేయడం మరో విశేషం. ఇటీవల కాలంలో హెలీకాప్టర్ రవాణా సౌకర్యాన్ని కల్పించింది. అమ్మవార్ల గద్దెలవరకు దర్శనానికి వెళ్లడానికి ముందు భక్తులు జంపన్న వాగులో స్నానాలు చేస్తారు. సమ్మక్క-సారలక్క విగ్రహాలను, వెదురు చెక్కలతో చేసి, అలంకరించి, పసుపు రుద్ది, ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గద్దెల పై (ఒక పెద్ద చెట్టు నీడలో) తెగపూజారులు ప్రతిష్టిస్తారు. ఆ తరవాత తిరిగి వాటిని అడవిలోకి తీసుకెళ్ళి భద్రపరుస్తారు.

**2. బోనాలు పండుగ గురించి రాయండి.**

జ. ప్రాచీన కాలం నుంచే గ్రామదేవతల ఆరాధన భారతీయుల జీవనంలో ఒక ప్రధాన అంశంగా మారింది. ప్రతి - గ్రామం లోపల లేదా గ్రామ పొలిమేర వద్ద ఎల్లమ్మ, పోచమ్మ, అమ్మతల్లి మొదలైన దేవతలను ఆరాధించేవారు. తెలంగాణలో కూడా గ్రామదేవతల ఆరాధన ప్రాచీన, మధ్యయుగాల్లో కొనసాగింది. ఆసఫ్‌జాహీ నిజాం పాలకుల కాలం నుంచి ఆషాడ మాసంలో జరిపే బోనాల పండుగ ప్రత్యేకతను సంతరించుకుంది. బోనాల పండుగ ఏ కాలం నుంచి ప్రారంభమైందో తెలిపే ఆధారాలు లేవు. మధ్యయుగం నాటి తెలుగు లేదా సంస్కృత సాహిత్యంలో బోనాల ప్రస్తావనలు లేవని మేధావుల అభిప్రాయం. కొందరు పండితులు ముఖ్యంగా రెవరెండ్ హెన్రీ, వైట్ హుడ్, నరేంద్రలూథర్, యం. అండమ్మ, యాదగిరిశర్మ ఇటీవల కాలంలో బి, నర్సింగరావు గారి రచనలు బోనాల చరిత్రను తెలుసుకోవడానికి కొంతమేరకు ఉపకరిస్తున్నాయి.

'బోనం' అనగా భోజనం లేదా అన్నం. తెలంగాణలోని గ్రామాల్లో ఈ పండుగను గ్రామదేవతల పండుగగా జరుపుకునేవారు. సికింద్రాబాద్ (లష్కర్) మహంకాళీ బోనాల గురించి కొన్ని వివరాలు లభించాయి. క్రీ.శ. 1851 లో లష్కర్‌కు చెందిన శ్రీ సురిటి అప్పయ్య నిజాం సైన్యంలో డోలీ మోసే ఉద్యోగం చేసేవాడు. తన ఉద్యోగం విధినిర్వహణలో భాగంగా ఆ ఏడాది అప్పయ్య మధ్యప్రదేశ్ లోని ఉజ్జయినికి వెళ్ళడం జరిగింది. అక్కడ అతడు ఉజ్జయిని మహాంకాళీ దర్శనం చేసుకున్నాడు. అదే సమయంలో లష్కర్ లో భయంకరమైన అంటు వ్యాధి ప్రబలింది.. అమ్మవారికి అప్పయ్య తన ప్రజలను కాపాడమనీ అమ్మవారిని ప్రార్థించాడు. క్రమంగా ఆ వ్యాధి లష్కర్ లో నయమవుతుంది. ఉజ్జయిని అమ్మవారికి తను చేసిన మొక్కు తీర్చడానికి అప్పయ్య సిద్ధమవుతాడు. తాను సికింద్రాబాద్ తిరిగి రాగానే నేటి రెజిమెంటల్ బజార్ వీథిలో చెక్కతో ఒక గుడి కట్టించి, అందులో అమ్మవారి బొమ్మను ప్రతిష్టించాడు. క్రీ.శ. 1864 లో ఈ చెక్క/ కొయ్య గుడి స్తానంలో కొత్త గుడి, చెక్క ప్రతిమస్థానంలో అమ్మవారి రాతి విగ్రహాన్ని ప్రతిష్టించారు.

బోనం అలంకరణ ఒక గొప్ప కళ, ఆకర్షణ. పండుగ రోజు ఉదయం 'ముత్తైదువ స్త్రీ స్నానం చేసి కొత్త నల్లని కుండను శుభ్రం చేసి లేదా ఇత్తడి బిందెను సున్నం, కుంకుమ, పసుపు రుద్ది అలంకరిస్తారు. బోనం లోపల పసుపు, బెల్లం వేసి వండిన అన్నమును ఉంచుతారు. దీనిలోనే ఆకుకూరను ఉడికించి ఉంచుతారు. బోనంపై భాగంలో దీపంతలో నూనెబోసి జ్యోతి వెలిగిస్తారు. బోనంకు వేప ఆకుల హారాన్ని కడుతారు. బోనంతోపాటు వండిన వంటకాలు, 'కల్లు' సాకపెట్టడానికి బెల్లం, పెరుగు కలిపిన నీళ్లు, కొబ్బరికాయలు, పూలు, పండ్లు, కోడిపుంజులు, పొట్టేలు, మేకలు, తొట్టెలు, ఊదు, మైసాచీ మొదలైనవి అమ్మవారి గుడికి తీసుకు వెళతారు. పోతరాజులు ముందు చిందులువేస్తూ, నృత్యాలు చేస్తుండగా బోనాలు ఎత్తుకొని మహిళలు గుంపులు, గుంపులుగా గుడికి బయలుదేరుతారు. లష్కర్ బోనాల ప్రధాన ఆకర్షణ, యువ పోతరాజులు చేసే నృత్యాలు, వారి విచిత్ర అలంకరణ, రెండోరోజు 'రంగం' కార్యక్రమం నిర్వహిస్తారు. దీనికి వేల సంఖ్యలో భక్తులు హాజరై 'మాతంగి' చెప్పే భవిష్యవాణి విని ఆనందిస్తారు. ఈ 'రంగం' కార్యక్రమంలో పాల్గొనే మాతంగి ప్రత్యేకంగా అలంకరించుకుని, పచ్చికుండపై నిల్చొని, నెత్తిపై బోనం పెట్టుకొని, చేతిలో వేప కొమ్మలు పట్టుకొని పూనకం వచ్చినట్లు ఊగుతూ, భవిష్యవాణి వినిపిస్తుంది. సికింద్రాబాద్ మహంకాళీ ఆయలం వద్ద జరిపే రీతిలోనే పాతనగరం (ఓల్డ్ సిటి) లోని 'లాల్ దర్వాజ సింహవాహినీ' అమ్మవారి బోనాల ఉత్సవాలు జరుపుతారు. ఇక్కడ కూడా రెండో రోజు 'రంగం' కార్యక్రమం నిర్వహించడం విశేషం. తెలంగాణ రాష్ట్ర అవతరణ తర్వాత ప్రభుత్వం బోనాల పండుగను రాష్ట్ర పండుగగా గుర్తించింది. ప్రతి ఏటా వీటి నిర్వహణకు కొంత మొత్తాన్ని ఖర్చు చేస్తుంది. బోనాల పండుగ మూడో రోజు 'ఘటాల' ఊరేగింపు, నిమజ్జనం కార్యక్రమం నిర్వహిస్తారు. హైదరాబాద్ నగరంలో చాలా కాలంగా స్థిరపడిన గుజరాతీలు, మర్వాడీలు, అగర్వాల్లు, కాయస్థులు, బెంగాలీలు, మరాఠీలు, కన్నడిగులు కూడా బోనాల పండుగను తమ పండుగగా భావించి జరుపుకుంటారు. పాతనగరంలోని కొందరు ముస్లిం సోదరులు కూడా, తమ కుటుంబ మిత్రులు జరుపుకునే బోనాల ఉత్సవాల్లో పాల్గొని సోదరభావాన్ని ప్రదర్శిస్తున్నారు. తెలంగాణలోని కొన్ని ప్రాంతాల్లో ఆషాడమాసంలో బోనాలు నిర్వహిస్తే, మరికొన్ని ప్రాంతాల్లో శ్రావణమాసంలో నిర్వహించడం విశేషం.

**3. బతుకమ్మ పండుగ గురించి రాయండి.**

జ. తెలంగాణలో బతుకమ్మ అత్యంత ప్రజాదరణ పొందిన పండుగ. ఈ పండుగ ఎప్పుడు ప్రారంభమైందో తెలిపే చారిత్రక ఆధారాలు లేవు. క్రీ.శ. 1948 తరవాత బతుకమ్మ ప్రముఖ పండుగగా గుర్తింపు పొందింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరవాత, బతుకమ్మ పండుగను ప్రభుత్వం రాష్ట్ర పండుగగా ప్రకటించింది. ఈ పండుగ ఆశ్వయుజమాసంలో, దసరా పండుగకు, తొమ్మిది రోజుల ముందు ప్రారంభమవుతుంది.

బతుకమ్మ ముఖ్యంగా స్త్రీలు, యువతులు జరుపుకొనే పువ్వుల పండుగ. బతుకమ్మకు ముందుగా బొడ్డెమ్మను చేస్తారు. బొడ్డెమ్మను ఏడు రోజులు నిర్వహిస్తారు. గౌరీదేవినే బొడ్డెమ్మ, బతుకమ్మ అంటారు.

బతుకమ్మ వివిధ రకాల పూలతో పేర్చిన ఒక ప్రతిమ. దీన్ని పేర్చడంలో గునుగుపువ్వు, తంగేడుపువ్వు, గుమ్మడి, బంతి, చామంతి, కట్లపూలు మొదలైన పూలను వాడతారు. 'శంఖం' ఆకారంలో తొమ్మిది వరసల్లో బతుకమ్మను పేర్చుతారు. బతుకమ్మను ముత్తైదువ స్త్రీలు, యువతులు గ్రామంలో గుడివద్ద లేదా చెరువుగట్టు వద్ద ఉంచి చుట్టు తిరుగుతూ, గౌరీదేవిని ఉద్దేశించి పాటలు పాడుతూ, వరుసలుగా ఏర్పడి చేతులు లయబద్ధంగా కలుపుతూ బతుకమ్మ చుట్టూ తిరుగుతూ ఆడతారు. ఎంగిలి పూల బతుకమ్మతో ప్రారంభమై తొమ్మిది రోజులు కొనసాగి సద్దుల బతుకమ్మతో ముగుస్తుంది. దీన్నే పెద్ద బతుకమ్మ అని కూడా అంటారు. సద్దుల బతుకమ్మ రోజు ఆట, పాటలు పూర్తి అయిన తరవాత గ్రామ చెరువులో లేదా నదిలో నిమజ్జనం చేస్తారు. స్త్రీలు సంబరంతో నగలూ, పట్టుచీరలూ పెద్దబతుకమ్మ రోజున ధరిస్తారు. 2008 వ సంవత్సరంలో 'తెలంగాణ జాగృతి' అనే సాంస్కృతిక సంస్థను కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారి కుమార్తె కల్వకుంట్ల కవిత స్థాపించింది. తెలంగాణ సంస్కృతి పరిరక్షణే ఈ సంస్థ లక్ష్యం. ఈ సంస్థ కృషివల్ల బతుకమ్మ పండుగ తెలంగాణ ప్రజల అభిమానం పొందింది. ఈ సంస్థ కృషి ఫలితంగా అమెరికా, ఇంగ్లాండ్, మలేషియా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, దుబాయ్, జపాన్‌లోని తెలుగు ప్రవాసభారతీయులు ఈ పండుగను జరుపుకోవడం ఆరంభించారు.

**4. నాగోబా జాతర ప్రత్యేకతను వివరించండి.**

జ. ఆదిలాబాద్ జిల్లా, ఇంద్రవెల్లి మండలం, కేస్లాపూర్ గ్రామంలో, ఇక్కడి మేసారం తెగగోండ్లు జరుపుకునే ప్రధాన పండుగనే నాగోబా జాతర. ఇది పది రోజులపాటు జరుపుకుంటారు. ఈ పండుగకు తెలంగాణ, ఆంధ్ర, మహారాష్ట్ర, ఒరిస్సా, ఛత్తీస్ ఘర్, మధ్యప్రదేశ్ ప్రాంతాల ప్రజలు హాజరవుతారు. ప్రతి ఏడాది పుష్యమాసంలో ఈ పండుగ జరుపుకుంటారు. నాగోబా విగ్రహానికి గోదావరి నుంచి తెచ్చిన నీటితో అభిషేకం నిర్వహిస్తారు. తెగ పెద్దలు, నాగోబా గుడిని, దాని పరిసరాలను శుభ్రం చేస్తారు. హస్తిన మడుగు నుంచి తెచ్చిన నీటితో అభిషేకం జరుపుతారు. నాగోబా జాతర సందర్భంగానే ఆదిలాబాద్ రాచగోండులు 'బెతింగ్' అనే ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. కొత్తగా వివాహమైన కోడలు పిల్లను తెగలోకి కలుపుకునే కార్యక్రమాన్నే బెతింగ్ అంటారు. స్త్రీలు తెల్లని చీరలు ధరిస్తారు. వారి తెగదేవత జంగుబాయికి వీరిని పరిచయం చేస్తారు. నాగోబా జాతరలో మరో ప్రత్యేక ఆకర్షణ ఇక్కడి తెగవారు జరిపే గుసాడి నృత్యం. జాతర చివరి రోజు రాత్రి, గోండులు నాగోబాకు వీరు 'మహాపూజ' నిర్వహిస్తారు. దీన్నే 'పెర్సా-పెన్' అంటారు. నృత్యాలు, సంగీతం ఎంతో ఆకర్షిస్తాయి. వెదురుబుట్టల్లో మహానైవేద్యాన్ని 'నాగోబాకు' సమర్పిస్తారు. నైవేద్యానికి కొత్తగా దంచిన బియ్యాన్ని వండి సమర్పిస్తారు. ఇటీవల కాలంలో నాగోబా జాతర పట్టణాల వారిని కూడా ఆకర్షిస్తుంది.

**5. కొండగట్టు జాతర ప్రత్యేకతను వివరించండి.**

జ. కరీంనగర్ జిల్లా కేంద్రానికి 40 కిలోమీటర్ల దూరంలో, జగిత్యాలకు 16 కిలోమీటర్ల దూరంలో కొండగట్టు హనుమాన్ ని (అంజన్న) దేవాలయం ఉంది. స్థానిక చరిత్ర, విశ్వాసం ప్రకారం ఈ కొండగట్టు అంజన్న ఆలయం ఐదు శతాబ్దాల క్రితమే నిర్మించబడింది. కొండగట్టు ఆంజనేయస్వామిని ఇక్కడి ప్రజలు, వచ్చే భక్తులు 'సంజీవుని'గా నమ్ముతారు. అనారోగ్యంతో బాధపడేవారు, మానసిక స్థితి సరిగ్గాలేనివారు, సంతానం లేనివారు అంజన్నను ప్రత్యేకశక్తి సంపన్నునిగా భావించి ఆరాధిస్తారు. స్థానికుల కథనం ప్రకారం, కొడిమ్యాల గ్రామానికి చెందిన సింగం బాలయ్య, ఆశమ్మ దంపతులు ఈ గుడిని నిర్మించారు. నేడు కొండగట్టు అంజన్న దీక్షలు తీసుకునే వారి సంఖ్య ప్రతిఏటా పెరుగుతుంది. 41 రోజుల దీక్ష తరవాత వీరు కొండగట్టు చేరుకొని మొక్కులు చెల్లించి దీక్ష విరమిస్తారు. ఏప్రిల్ నెలలో జరిగే కొండగట్టు జాతర వేలసంఖ్యలో భక్తులను ఆకర్షిస్తుంది. తెలంగాణ రాష్ట్ర పర్యాటకశాఖవారు కొండగట్టును ప్రముఖ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడానికి అనేక ప్రణాళికలు రూపొందిచడం విశేషం.

**6. పెద్దగట్టు జాతర ప్రత్యేకతను వివరించండి.**

జ. తెలంగాణలోని అత్యంత ప్రసిద్ధిగాంచిన జాతరల్లో నేటి సూర్యాపేట జిల్లా, దూరాజ్ పల్లి సరిహద్దులోని పెద్దగట్టు వద్ద జరిగే లేదా లింగమతుల స్వామి జాతర ప్రత్యేక ఆకర్షణగా మారింది. ఈ జాతర ఫిబ్రవరి నెలలో జరుపుతారు. స్థానిక సాంప్రదాయం ప్రకారం సుమారు రెండు శతాబ్దాల క్రితమే పెద్దగట్టు జాతరను స్థానికులు నిర్వహించేవారు. ఇది యాదవ కులస్థుల ముఖ్యపండుగ, లింగమతులస్వామి యాదవుల కులదైవం. ఇతర కులస్థులు కూడా ఈ జాతరలో ఉత్సాహంగా పాల్గొంటారు. ప్రతి రెండేళ్ళకొకసారి జరిగే ఈ జాతర ఐదురోజుల పాటు కొనసాగుతుంది. నల్గొండ, సూర్యాపేట జిల్లాలవారే కాకుండా, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలకు చెందిన భక్తులు పెద్దగట్టు జాతరకు హాజరై మొక్కలు చెల్లించుకుంటారు. కొందరు స్త్రీలు బోనాలు సమర్పిస్తారు. మరికొందరు స్త్రీలు గంపలో పసుపు, కుంకుమ, పువ్వులు, చెక్కబొమ్మలు ఇతర పూజాసామాగ్రితో తలపై గంపను మోసుకుని వెళ్ళి స్వామివారికి సమర్పించి మొక్కు చెల్లించుకుంటారు. ఇక్కడికి వచ్చే మగభక్తులు ఎరుపురంగు నిక్కర్లు ధరించడం ప్రత్యేకత. భక్తులు లింగమతులస్వామి వారికి శాఖాహార నైవేద్యాన్ని సమర్పిస్తారు. మరికొందరు భక్తులు పొట్టేలును 'బలి' ఇచ్చి మొక్కు చెల్లించుకుంటారు.

## అతి స్వల్ప సమాధాన ప్రశ్నలు (2 మార్కులు)

**1. ఉర్సు ఉత్సవాలు గురించి రాయండి.**

జ. ఆంధ్రదేశంలోని అనేక ప్రాంతాల్లో స్థిరపడిన సూఫీలు స్థానిక ప్రజలతో చక్కని సంబంధాలు పెంచుకున్నారు. మానవతా విలువలు ప్రబోధించారు. వీరి శిష్యులు ప్రధాన గురువు చనిపోయిన తర్వాత అక్కడ అతని సమాధి నిర్మించారు. ఇవే దర్గాలుగా రూపుదిద్దుకున్నాయి. ఈ దర్గాల వద్ద ప్రతి ఏడాది, ఉర్సు ఉత్సవాలు నిర్వహించడం ప్రారంభించారు. అన్ని కులాలు, మతాల వారు పాల్గొనేవారు. అబ్దుల్-జబ్బార్ ఖాన్-మల్కపురి ఉర్దుభాషలో చేసిన రచన మహబూబ్-ఇ-దిల్-మనమ్ తరా-జేలియా-ఇ-దక్కన్‌లో పేర్కొన్న వివరాల ప్రకారం హైదరాబాద్ పాతనగరం సరిహద్దులో ఉన్న బార్కస్ గుట్టపై క్రీ.శ. 1287 లో అక్కడికి వలస వచ్చి స్థిరపడి ప్రజల అభిమానాన్ని పొందిన బాబాషరీఫుద్దీన్ మరణానంతరం అతని శిష్యులు దర్గా కట్టించారు. ఇదే తెలంగాణలో మొదటి దర్గా.

ఇక్కడ ప్రతి ఏటా ఏప్రిల్ నెలలో మూడు రోజుల పాటు ఉర్సు ఉత్సవాలు ఘనంగా జరుపుతారు. ఈ ఉత్సవాల్లో హైదరాబాదు నగరం నుంచి ఆంధ్ర, కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాల నుంచి అభిమానులు పాల్గొంటారు.

**2. కొమురవెల్లి జాతర గురించి రాయండి.**

జ. తెలంగాణ ప్రజలు అనేక రకాల జాతరలను దేవీ, దేవతలను ఆరాధిస్తూ జరుపుకొనేవారని ఆధారాలు పేర్కొంటున్నాయి. వరంగల్ జిల్లా కొమరవెల్లి మల్లన్న జాతర కాకతీయుల కాలంలో వారి అధికారుల్లో ఒకడైన అయన్నదేవుడు కొమురవెల్లిలో నిర్మించిన 108 స్తంభాల శివాలయం వద్ద ప్రతిఏటా ఘనంగా జరుపుకొనేవాడు. జనవరి నెలలో ఈ జాతర జరుపుతారు. ఈ మల్లన్న జాతరను ముఖ్యంగా 'యాదవులు' ప్రత్యేకభక్తి, శ్రద్ధలతో జరుపుకుంటారు. జనవరినెల భోగి పండుగనాడు ప్రారంభమయ్యే ఈ జాతర, ఉగాది పండుగ రోజు ముగుస్తుంది. ఈ జాతర రోజుల్లో భక్తులు బోనాలు సమర్పిస్తారు.

**3. ఏడుపాయల జాతర గురించి రాయండి.**

జ. ఏడుపాయల జలదుర్గమ్మ గుడి మెదక్ జిల్లా, పాపన్నపేట మండలం, నాగసానిపల్లె గ్రామ సరిహద్దుల్లో ఉంది. ఇక్కడ ప్రతిఏటా శివరాత్రి పండుగ సందర్భంగా, జాతర కొనసాగుతుంది. ఈ ఆలయంలోని ప్రధాన దేవత "వనదుర్గ భవాని" మంజీరానది ఏడుపాయలుగా చీలే దట్టమైన అడవి పర్వత శ్రేణుల్లో ఈ గుడి కేంద్రీకృతమై ఉంది. అన్ని కులాలకు చెందిన భక్తులు, ఈ జాతరకు వచ్చి తమ మొక్కులు చెల్లించుకుంటారు.

**4. తీజ్ పండుగ గురించి రాయండి.**

జ. తెలంగాణలోని మరో ప్రధాన పండుగ తీజ్. ఇది ముఖ్యంగా పెళ్ళికాని యువతులు, వివాహమైన స్త్రీలు జరుపకునే మాన్సూన్ (వర్షాకాలపు) పండుగ. ప్రధానంగా ఈ పండుగ ఆరంభం రాజస్థాన్, హర్యానా ప్రాంత ప్రజలు చేస్తారని తెలుస్తుంది. శ్రావణ, భాద్రపద నెలల్లో దేశంలోని అనేక ప్రాంతాల ప్రజలు ఈ తీజ్ పండుగను జరుపుకుంటున్నారు. రాజస్థాన్‌లోని జైపూర్ నగరం తీజ్ ఉత్సవాలకు ముఖ్య కేంద్రం. అధిక సంఖ్యలో పర్యాటకులను ఆకర్షించే పండుగ తీజ్. ఈ పండుగ రోజు స్త్రీలు, ఉపవాస వ్రతం పాటిస్తారు. కొత్త వస్త్రాలు ధరిస్తారు. వివిధ రకాల పాటలు, ఆటలు ఆడి పాడుతారు. చెట్ల కొమ్మలకు ఉయ్యాలలు కట్టి ఊగి ఆనందిస్తారు. ప్రత్యేక వంటకాలు, మిఠాయిలు తయారు చేస్తారు.